ఈనాడు
శ్రీకాకుళం

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు

నాటి అక్రమానికి సక్రమ ముసుగు...

- పట్టుకున్న చౌక బియ్యం... అధికారిక జమ
- వేలంలో క్వింటాలు రూ.836లే
- కథ నడిపిన తెరవెనుక వ్యూహాలు

ఈనాడు – శ్రీకాకుళం



సెప్టెంబరు 9, 2017

పొందూరులో ఒక రైసుమిల్లుపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడి చేశారు. ఎక్కడెక్కడి నుంచో బియ్యం తెచ్చిన మూడు వాహనాలను పట్టుకున్నారు. ఆ వెంటనే మిల్లులోకి వెళ్లారు

వారి వెనకనే పౌర సరఫరాల శాఖ, సంస్థల అధికారులూ పరుగులు పెట్టారు. రెవెన్యూ యంత్రాంగం కూడా వచ్చింది.

ఏం తేల్చారు.. 'జిల్లాలో నిత్యావసర దుకాణాలకు పంపిణీ చేసిన బియ్యాన్ని ఈ మిల్లు కొనుగోలు చేస్తున్నట్లు ఫిర్యాదు వచ్చింది. మూడు వాహనాలను సీజ్ చేస్తున్నాం. ఈ మిల్లుకు ఐకేపీ నుంచి 4151టన్నుల ధాన్యం వచ్చింది. ఆ ధాన్యాన్ని మర పట్టి దానికి సరిపడా 2749.40 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చింది. ఇంకా 55 టన్నుల వరకూ అందించాల్సి ఉంది. దీనికి సంబంధించి ఇక్కడ 82 టన్నుల ధాన్యం ఉండాలి. ఒక్క గింజ ధాన్యం కూడా లేదు. ప్రస్తుతం మిల్లులో 45 టన్నుల బియ్యం అక్రమ నిల్వలను గుర్తించి సీజ్ చేస్తున్నాం' **- ఇదీ అప్పటి అధికారులు చెప్పిన సారాంశం**

- 'అయ్యయ్యో.. నిరుపేదలకు ఇచ్చిన బియ్యం ఇలా మిల్లులకు తెచ్చి అమ్మేస్తున్నారా' **అంటూ పౌర సరఫరాల శాఖ గుండెలు బాదుకుంది.**
- 'మర పట్టి బియ్యం ఇవ్వాల్సిందిగా మేము ఇచ్చిన ధాన్యంతో వ్యాపారం చేసుకుని.. మా శాఖ ఇచ్చిన బియ్యానికే పదును పెట్టి మాకే అంటగడుతున్నారా' **అంటూ పౌర సరఫరాల సంస్థ మండిపడింది.**
- 'ఇదేమి ఘోరం' **అంటూ రెవెన్యూ యంత్రాంగం ఆందోళన చెందింది.**
- 'వాస్తవాలన్నింటినీ జిల్లా రెవెన్యూ అధికారుల చేతుల్లో పెడతాం. ఏం శిక్ష విధిస్తారో వారిష్టం' **అంటూ విజిలెన్స్ తాను సీజ్ చేసిన సరకును రెవెన్యూ అధికారులకు అప్పగించేసి చేతులు దులిపేసుకుంది.**

వారు తప్పేమీ చేయలేదన్నట్లు చెప్తారు
అయినా...వారికి జరిమానా విధిస్తారు
పట్టుకున్న బియ్యం నెలలకే పాడైపోయాయంటారు
అది నిజమేనా...అనే ప్రశ్నలకు జవాబులు సరిగా రావు
క్వింటా రూ. 3 వేల వరకూ ఖర్చయితే
వేలంలో మాత్రం రూ. 800లకే అప్పగించేస్తారు
మిల్లుపై దాడి చేసి బియ్యం పట్టుకొన్నా...
మళ్లీ వారికి ధాన్యం సరఫరా చేసేందుకే మార్గం సుగమం చేస్తారు
- పొందూరులో చోటుచేసుకున్న ఘటన అనంతరం జరిగిన ఈ వరుస పరిణామాలు
బస్తాల కొద్దీ అనుమానాలకు తావిస్తున్నాయి!
ఇంతకీ ఏం జరిగిందో ఇక్కడ చదవండి మరి!

నాటి ఆరోపణలు ఏమిటి..?

అప్పటికే జిల్లాలో పలు మిల్లుల నుంచి ఆరు వేల మెట్రిక్ టన్నుల బియ్యం బకాయిలు ఉన్నాయి. బకాయిలున్న వాటిలో సగానికిపైగా మిల్లుల్లో ఆ వేళకు ధాన్యం గింజ లేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి కొన్న ధాన్యంతో వారు వ్యాపారం చేసి సొమ్ములు చేసుకున్నారు. ఈ ధాన్యంతో మర ఆడిన బియ్యాన్ని మార్కెట్టులో లాభాలకు అమ్మేసుకున్నారు. జిల్లాలో దాదాపు (మిగతా 13వ పేజీలో)

పసివాళ్ల ఆరోగ్యమే పరమావధి

- 'శతశాతం వ్యాధి నిరోధక టీకాల'కు కసరత్తు పూర్తి
- ఈ నెల 8న ప్రారంభం... మార్చి వరకు కొనసాగింపు
- 0-16 ఏళ్ల బాలబాలికలకు
- ప్రాణాంతక వ్యాధుల బారి నుంచి కాపాడేందుకు

న్యూస్‌టుడే–గుజరాతీపేట(శ్రీకాకుళం): జిల్లాలోని 0-16 ఏళ్ల లోపు చిన్నారులు, బాలబాలికలందరికీ శతశాతం వ్యాధి నిరోధక టీకాలు వేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కసరత్తు పూర్తి చేశారు. ఈ నెల ఎనిమిది నుంచి మూడు నెలల పాటు విడతల వారీగా చేపట్టనున్న టీకాల కార్యక్రమం నిర్వహణకు తేదీలు ఖరారు చేశారు. వాస్తవానికి అప్పుడే పుట్టిన శిశువు నుంచి 16 ఏళ్ల వయస్సు వారి వరకు వ్యాధి నిరోధక టీకాలను ప్రభుత్వ ఆసుపత్రులు, సబ్‌సెంటర్లు, ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వేస్తున్నారు. ప్రభుత్వ (మిగతా 13వ పేజీలో)



ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వర్క్‌షాప్... వివరాల 7 లో

8,9 లో చలి దుప్పట్లో.. **ఎన్ని ఇక్కట్లో...**

15 లో అదును చూశారు.. **చదును చేశారు**



తనువు నిలిచే 'మనసు' గెలిచే

శ్రీకాకుళంలో జరుగుతున్న 'రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్' పోటీల్లో క్రీడాకారుల ఉత్సాహం ఔరా అనిపిస్తోంది. 75 ఏళ్ల వయసు పైబడిన వారూ... హుషారుగా పరుగులు తీస్తూ...హైజంప్ చేస్తూ చూపిన క్రీడాస్ఫూర్తి ఆకట్టుకుంది.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం క్రీడలు 16 లో

'సొమ్ము'సిల్లే పరిస్థితే

- బ్యాంకుల్లో నగదు కొరత తీవ్రం
- రోజుల తరబడి మూతపడి ఉన్న అత్యధిక ఏటీఎంలు
- పండగ రోజుల్లో ప్రజలకు అష్టకష్టాలు
- సోమవారం మధ్యాహ్నానికి అందుబాటులోకి రానున్న రూ.100 కోట్లు 15 లో



నరసన్నపేటలో ఏటీఎం వద్ద



గోడపత్రికను విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహా పాదయాత్రలో భాగస్వాములు కండి

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: పోలవరం కోసం కాంగ్రెస్ పార్టీ ఈ నెల ఏడు, ఎనిమిది, తొమ్మిది తేదీల్లో చేపడుతున్న మహా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోల జగన్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా పాదయాత్ర ఈ నెల 7న తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద ప్రారంభమవుతుందని, పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం వద్ద ఈ నెల 9న ముగుస్తుందని తెలిపారు. 10న పోలవరంలో సామూహిక సత్యాగ్రహాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేనాటికి పోలవరం ప్రాజెక్టు పనులన్నీ పూర్తిచేయాలని, రాష్ట్రానికి ఆర్థిక భారం లేకుండా కేంద్రమే ప్రాజెక్టును పూర్తిచేయాలని, నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలనే డిమాండ్లతో ఈ మహా పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ చేపడుతుందని అన్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి సతీష్, సనపల అన్నాజీరావు, కొంక్యాణ మురళీధర్, బాన్న రాము, మామిడి రాంబాబు, దేశిల్ల గోవింద మల్లిబాబు, ఎం.ఎ.బేగ్, రెల్ల సురేష్, దంత త్రినాథారావు తదితరులు పాల్గొన్నారు.

ఇన్ని అసౌకర్యాలతో నిర్వహణ ఎలా?

● ఆర్‌జీయూకేటీ కులపతి అసంతృప్తి ● జిల్లాకు ట్రిపుల్ ఐటీ తరగతుల తరలింపు ప్రశ్నార్థకమే..?

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: విద్యా సంవత్సరం ప్రారంభానికే జిల్లాలో తరగతులు ప్రారంభిస్తామని, మరికొద్ది రోజులు పోయాక.. నెట్, టెండర్లు పేరిట పండగ తరవాత విద్యార్థులను తరలిస్తామంటూ ఆరు నెలలుగా చెప్పుకొచ్చిన శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ అధికారులు కులపతి డా. డి.రాజ్‌రెడ్డి శనివారం ట్రిపుల్ ఐటీ భవనాలను, ప్రాంగణాన్ని సందర్శించే నాటికి కూడా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించలేకపోయారు. రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం కులపతి డా. డి.రాజ్‌రెడ్డి ఎచ్చెర్ల మండలం షేర్‌మహ్మద్‌పురం పంచాయతీ పరిధిలోని ట్రిపుల్ ఐటీ భవనాలను, కేటాయించిన స్థలాన్ని, లీజుకు తీసుకొన్న మిత్ర ఇంజినీరింగ్ కళాశాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాంగణంతో పాటు వసతి గృహాలు, భోజశాల, మరుగుదొడ్లు, తరగతి గదులు, నెట్ సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో కొంత కాలం కిందట ఏర్పాటు చేసిన సక్రమంగా లేని బెడ్‌లు, వాటిపై పిల్లోలు, బెడ్ షీట్‌లు లేకపోవడాన్ని ఆయన గుర్తించి అధికారులను ప్రశ్నించారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు సక్రమంగా శుభ్రం చేయకపోవడం, తరగతి గదుల్లో నెట్ సౌకర్యం కల్పించేందుకు తీసుకొన్న చర్యలపై అధికారులు ఇచ్చిన వివరాలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. జియో నెట్‌కు సంబంధించిన టవర్ సమీపంలో లేకపోయినా ఉన్నట్లు, బెడ్‌షీట్‌లు కొనుగోలు చేయకపోయినా కొన్నట్లు, ల్యాప్‌ట్యాప్‌లు విద్యార్థులకు అందజేయకపోయినా అందించినట్లు కులపతికి అధికారులు సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. కొత్తగా నిర్మిస్తున్న భవనాల పనులను పరిశీలించి జూన్ నెలాఖరు నాటికి కనీసం ఒక్క భవనం అయినా పూర్తిస్థాయిలో నిర్మించి అందించాలని, మళ్లీ జులైలో ప్రాంగణం చూసేందుకు వస్తానని కులపతి చెప్పారు. మొత్తంగా ట్రిపుల్ ఐటీ భవనాలను పరిశీలించిన ఆయన సంతృప్తి చెందలేదు. ఈ పరిస్థితుల్లో పండగ తరవాత తరగతులను జిల్లాకు తరలిస్తారా అనేది ప్రశ్నార్థకంగానే ఉంది. కులపతి వెంట ఆర్‌జీయూకేటీ ఉప కులపతి డా. వి.రామచంద్రరాజు, పాలక మండలి సభ్యులు డి.వెంకటేశ్వరరావు, వి.వెంకటయ్య, సంచాలకులు ఎస్.హరశ్రీరాములు, మాజీ సంచాలకులు అప్పలనాయుడు, ఇంజినీరింగ్ అధికారులు అప్పలనాయుడు, తేజ్‌కిరణ్, పీఆర్వో సతీష్, ఆచార్యులు, విద్యార్థులు ఉన్నారు.



గురుకుల భవనాలను పరిశీలిస్తున్న కులపతి డి.రాజ్‌రెడ్డి



ట్రిపుల్ ఐటీ తరగతులను తరలించేందుకు స్థానికంగా ఉన్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకొంటున్న కులపతి డి.రాజ్‌రెడ్డి

అ'పూర్వ' కలయిక

మూడు దశాబ్దాల తరవాత కలిసిన నాటి విద్యార్థులు



నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

రాజాం, న్యూస్‌టుడే: వారంతా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986లో పదో తరగతి పూర్తి చేశారు. తరవాత ఉన్నత చదువుల నిమిత్తం ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. ఎవరి ఉద్యోగాలు, వ్యాపారాల్లో వారు స్థిరపడ్డారు. మళ్లీ అప్పటి మిత్రులందరినీ కలవాలని నిశ్చయించుకొన్నారు. అనుకున్నట్టుగానే అంతా ఒక్కచోట చేరారు. ఈ అద్భుత ఘట్టాన్ని రాజాం మండలం కంచరాం గ్రామం సమీపంలో వేడుకగా నిర్వహించారు. మూడు దశాబ్దాల తరవాత శనివారం కలుసుకున్న వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. కుటుంబసభ్యులకు ఆటపాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. నాటి తీపి గుర్తులను నెమర వేసుకున్నారు. నాడు వారికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు ఆకిరి రామారావు, పెంటయ్య, మోహనరావు, రత్నం, రామచంద్రునాయుడు తదితరులను ఘనంగా సన్మానించారు. సాయంత్రం బరువెక్కిన హృదయాలతో విడలేక వీడ్కోలు పలికి ఎవరి బాట వారు పట్టారు.

వెంకటేశ్వరస్వామికి నవనీత సేవ

చీడిపూడి(సారవకోట), న్యూస్‌టుడే: ధనుర్మాసం శనివారం సందర్భంగా సారవకోట మండలం చీడిపూడిలోని వెంకటేశ్వరస్వామికి శనివారం నవనీత సేవ చేపట్టారు. శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవెంకటేశ్వరస్వామి విగ్రహాలకు 25 కిలోల వెన్నను పూసి చెర్రీస్, కిస్‌మిస్ తదితర పండ్లు, వివిధ రకాల పూలతో అలంకరించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామానుజాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ ధర్మకర్త వంశీయులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అలంకరణలో శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వరస్వామి



నిబంధనలపై ప్రై'వేటు'

ప్రైవేటు బస్సుల ఆగడాలను నియంత్రించేవారు కరవయ్యారు. ఇటీవల శ్రీకాకుళం నగరంలో పర్లాఖెముండి బస్సుపై ఓ వ్యక్తి వేలాడుతూ ప్రయాణించాడు. తాజాగా శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వెళ్తున్న ఓ బస్సు భారీగా సరకు లోడుతో ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా వెళ్లిపోయింది. వాహనాల తనిఖీల తీరుకు ఈ బస్సు నిదర్శనంగా నిలిచింది.

-ఈనాడు, శ్రీకాకుళం

గిరిజన దర్బార్ రద్దు

సీతంపేట, న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతున్నందున సోమవారం జరగాల్సి ఉన్న గిరిజన దర్బార్(గ్రీవెన్సు) రద్దు చేసినట్లు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని గిరిజనులు, ఇతరులు, అధికారులు గమనించాలన్నారు. ప్రజలు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలపై వినతులు అందజేసుకోవాలని సూచించారు.

మార్చి నెలాఖరు వరకే ఆర్థిక సాయం

దీర్ఘాశి(పోలాకి): న్యూస్‌టుడే: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వ ఆర్థిక సాయం ఈ ఏడాది మార్చి నెలాఖరుతో ముగుస్తుందని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి అన్నారు. పోలాకి మండలం దీర్ఘాశిలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అందుతున్న రూ.15 వేల ఆర్థికసాయం ఏప్రిల్ నుంచి వచ్చే అవకాశం లేదని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఇంతవరకు 42 శాతం మాత్రమే మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యం పూర్తయిందని, రానున్న రెండు నెలల్లో నూరు శాతం పూర్తి చేయాల్సి ఉందన్నారు.

సహ, సహాయ ఆచార్య ఉద్యోగాలకు ప్రకటన విడుదల

అంబేడ్కర్ విశ్వవిద్యాలయం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: స్థానిక అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో సహ, సహాయ ఆచార్య ఉద్యోగాల నియామకానికి ప్రకటన విడుదల చేసినట్లు ఉప కులపతి ఆచార్య డా. కూన రామ్‌జీ అన్నారు. స్థానిక వర్సిటీలోని తన ఛాంబర్‌లో శనివారం సాయంత్రం ఆచార్య ఉద్యోగ నియామక ప్రకటన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల రిజర్వేషన్లు, కోర్సులు, దరఖాస్తు గడువుకు సంబంధించిన పూర్తి వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు. ఇప్పటికే అయిదు ఆచార్య, రెండు సహ, ఒక సహాయ ఆచార్య ఉద్యోగాలకు సంబంధించి ప్రకటన ఇచ్చినట్లు తెలిపారు. రెండో దశలో 32 సహాయ, ఎనిమిది సహ ఆచార్య ఉద్యోగాలకు ప్రకటన ఇస్తున్నట్లు చెప్పారు. అర్హత కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రూప్-1లో కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్, న్యాయశాస్త్రం, సోషల్ సైన్స్‌లకు సంబంధించిన, గ్రూప్-2లో కంప్యూటర్ సైన్స్, గణితం, ఆర్గానిక్ కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లకు సంబంధించిన ఆచార్య ఉద్యోగాలు ఉంటాయన్నారు. సహాయ ఆచార్య ఉద్యోగాలకు సంబంధించి కామర్స్‌లో నాలుగు, అర్థశాస్త్రంలో రెండు, విద్యా విభాగంలో మూడు, ఆంగ్లంలో మూడు, న్యాయశాస్త్రంలో నాలుగు, లైబ్రరీ అండ్ ఇన్‌ఫర్మేషన్ సైన్స్‌లో రెండు, గ్రామీణాభివృద్ధిలో రెండు, సోషల్ వర్క్‌లో ఒకటి, కంప్యూటర్ సైన్స్‌లో మూడు, గణితంలో మూడు, ఆర్గానిక్ కెమిస్ట్రీలో అయిదు ఉద్యోగాల భర్తీకి ప్రకటన ఇచ్చామన్నారు. సహ ఆచార్య ఉద్యోగాలకు సంబంధించి కామర్స్‌లో ఒకటి, అర్థశాస్త్రంలో ఒకటి, న్యాయశాస్త్రంలో రెండు, సోషల్‌వర్క్‌లో ఒకటి, గణితంలో రెండు, ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఒకటి ఉద్యోగాలకు ప్రకటన ఇచ్చినట్లు చెప్పారు. ఈ నెల 8వ తేదీ నుంచి అయిదు రోజుల పాటు వర్సిటీలోని బోధనేతర సిబ్బందికి కంప్యూటర్ పరిజ్ఞాన నైపుణ్యాలు పెంపొందించేందుకు ఎం.ఎస్.ఆఫీస్‌లో పవర్ పాయింట్, ఎక్సెల్, వర్డ్ వంటి వాటిపై శిక్షణ ఇస్తామన్నారు. వర్సిటీలో రూ. 33.14 కోట్లతో నిర్మించనున్న భవనాల పనులను సీపీడబ్ల్యూడీకి అప్పగించేందుకు ప్రభుత్వంతో మాట్లాడుతున్నామన్నారు.



మాట్లాడుతున్న ఉప కులపతి ఆచార్య డా. కూన రామ్‌జీ

కొత్తూరు మండలంలో అగ్నికి ఆహుతవుతున్న ఇళ్లు



చలి వేళ... రేగే అగ్ని జ్వాల

- అప్రమత్తత లేకుంటే అంతే..
- జిల్లాలో పలుచోట్ల అగ్నిప్రమాదాలు
- గూడుకోల్పోయి రోడ్డున పడుతున్న పేదలు..

కొత్తూరు, పాలకొండ, అరసవల్లి, న్యూస్‌టుడే

జిల్లాలో శీతాకాలంలో అగ్ని ప్రమాదాల సంఖ్య పెరిగింది. ప్రధానంగా పూరిళ్లలో ఉన్నవారు భారీ మూల్యం చెల్లిస్తున్నారు. అగ్ని వెలిగించి వదిలేయడం, సిగరెట్లు తాగి ఆర్పకపోవడం, చలినుంచి రక్షించుకునేందుకు మంచాల కింద పెట్టుకొన్న కుప్పట్లు నుంచి అగ్ని తీవ్రత పెరిగి, మంట వ్యాపించడం వంటి సంఘటనలు ఇటీవల చోటు చేసుకున్నాయి. దీనికి పూరిళ్లలో ఉన్న పేదలు బతుకులు బుగ్గి అవుతున్నాయి. బాధితులు కట్టుబట్టలతో చలిలో, పరాయి పంచన కాలం వెళ్లదీస్తున్నారు. కారణం ఏదైనా ప్రజలు భారీ మూల్యం చెల్లిస్తున్నారు. అప్రమత్తత లేకపోవడం, నిర్లక్ష్యం వ్యవహరించడమే వీటి కి కారణం. కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే ఇటు ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా కాపాడుకోవచ్చు. ఇటీవల కడపజిల్లా బద్వేలు భారీ ఎత్తున గుడిసెలు కాలిపోయిన నేపథ్యంలో జిల్లాలో అగ్నిప్రమాదాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

ఇటీవల జరిగిన ప్రమాదాలు

● గత నవంబర్ నెలలో కొత్తూరు మండలంలో నివగాం గ్రామంలో మూడు పూరిళ్లు దగ్ధమయ్యాయి. పొయ్యి సక్రమంగా ఆపకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ● డిసెంబర్ నెలలో కొత్తూరు మండలంలోని పొన్నుటూరు గ్రామంలో చలినుంచి రక్షించుకునేందుకు మంచం కింద పెట్టుకున్న కుంపటి పూర్తిగా ఆర్పకపోవడంతో వేకువజామున మంటలు వ్యాపించి, నాలుగు ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఇదే నెలలో కొత్తూరు మండలంలోని ఉప్పరపేట గ్రామంలో గ్యాసు పొయ్యి వెలిగించి సక్రమంగా ఆర్పకపోవడంతో మంటలు చెలరేగి సుమారు 10 ఇళ్లు దగ్ధమయ్యాయి. బాధితులంతా కట్టుబట్టలతో నిరాశ్రయులై, పరాయి పంచన చలిలో కాలం వెళ్లదీస్తున్నారు. కొత్తూరు మండలంలోని ఇదే గ్రామంలో మరో సారి అగ్గిరవ్వలు రాజుకొని పెద్ద ప్రమాదం జరిగిన రెండో రోజు మరో ఆరు పూరిళ్లు దగ్ధమయ్యాయి. దీనికి అగ్గిని పూర్తిగా అర్పకుండా వదిలేయడమే కారణం. ● ఐదు రోజుల క్రితం కొత్తూరు మండలం బమ్మిడి గ్రామంలో రెండు పూరిళ్లు కాలిపోయాయి. ఇంట్లో పొయ్యిని సక్రమంగా ఆర్పకపోవడంతో మంటలు ఇళ్లకు వ్యాపించి జరగాల్సిన నష్టం జరిగింది. ● ఎల్ఎన్‌పేట మండలంలోని పూశాం గ్రామంలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగాఅగ్ని ప్రమాదం జరిగింది.



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పూరి గుడిసెలు

జిల్లాలో అగ్నిమాపక కేంద్రాలు, ఫోన్‌నెంబర్లు

- శ్రీకాకుళం : 08942222099
- ఆముదాలవలస : 08942286401
- నరసన్నపేట : 08942276777
- రణస్థలం : 08942234499
- రాజాం : 08941251099
- పాలకొండ : 08941260111
- కోటబొమ్మాళి : 08942238659
- టెక్కలి : 08945244277
- కొత్తూరు : 08946258444
- పలాస : 08945241101
- సోంపేట : 08947222099
- ఇచ్ఛాపురం : 08947231101
- పొందూరు : 08941242101
- మందస : 08947237101
- పర్లాఖెముండి (ఒడిశా) : 09437567803,

వ్యక్తిగత తప్పిదాలతో నష్టం..



అగ్ని ప్రమాదాలు ఎక్కువగా వ్యక్తిగత తప్పిదాలు, అశ్రద్ధ వల్లనే జరుగుతున్నాయి. సిగరెట్ తాగి ఆర్పకుండా వదిలేయడం, గ్యాసు లీకేజీ, విద్యుదాఘాతం, పూర్తిగా పొయ్యిలను ఆర్పకుండా వదిలేయడం తదితర కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై అప్రమత్తతగా ఉండాలి. ఇటువంటి కారణాలతో 75 శాతం కేసులు నమోదవుతున్నాయి. అప్రమత్తంగా ఉంటే ప్రమాదాల నుంచి రక్షించుకోవచ్చు. మా పరిధిలోని కొత్తూరు, సీతంపేట, భామిని, హిరమండలం, ఎల్ఎల్‌పేట మండలాల్లో డిసెంబర్ నుంచి ఏప్రిల్ వరకూ ప్రమాదాలు అధికంగా నమోదవుతాయి.

- హేమసుందరరావు, అగ్నిమాపక అధికారి, కొత్తూరు.

ఇదీ పరిస్థితి

జిల్లా వ్యాప్తంగా 1001 పంచాయతీల్లో 4600 గ్రామాలకు 14 అగ్నిమాపక కేంద్రాలు ద్వారా సేవలందుతున్నాయి. కాగ్ నివేదిక ప్రకారం 50వేల జనాభా కలిగిన ప్రాంతానికి ఒక అగ్నిమాపకశకటం ఉండాలి. ఈ లెక్కన జిల్లాలోని 27. 5లక్షల మందికి 54 వాహనాలు అందుబాటులో ఉండాలి. కానీ కేవలం 15 మాత్రమే ఉన్నాయి. జిల్లాలో 12 అగ్నిమాపకకేంద్రాలు, రెండు అవుట్‌పోస్టులున్నాయి. ఇవి పొందూరు, మందసలో ఉన్నాయి. అగ్నిమాపకభటుల పోస్టులు 63 వరకు ఖాళీలుండగా, డ్రైవర్లు 5 ఖాళీలున్నాయి. అందులో 45మంది హోంగార్డులను వినియోగిస్తూ విధులు నిర్వర్తిస్తున్నారు. శ్రీకాకుళంలో ఒక మిష్టు వాహనంతో పాటు, ఇరుకు సందులలో వెళ్లేందుకు రెండు బుల్లెట్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ఏడాది ఇప్పటివరకు 450 కాల్స్ వచ్చాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● వంట గదిలో పూర్తిగా పొయ్యి అరినట్లు నిర్ధారించుకోవాలి. డీజిల్, పెట్రోల్, కిరోసిన్, అదనపు గ్యాసు సిలెండర్ ఉంచకూడదు. మండుతున్న స్టవ్‌లో కిరోసిన్ పోయకూడదు. గ్యాసుతో వంట పూర్తి చేసిన తర్వాత రెగ్యులేటర్ కట్టేయాలి. గ్యాసు లీకైనట్లు గుర్తిస్తే విద్యుత్తు దీపాలు వేయకూడదు. గ్యాసు సిలెండర్ లీకైనట్లు గుర్తిస్తే ప్రధానంగా రెగ్యులేటర్ నిలిపివేసి దానిని బయటకు తీసుకురావాలి. ప్రమాదంలో చిక్కుకున్న సిలెండర్ని బయటకు తీసిన వెంటనే, తడిసిన గోన సంచితో సిలెండర్ కట్టాలి.

● పలు చోట్ల నేరుగా ప్రధాన విద్యుత్తు తీగలకు తీగలు తగిలించి దీపాలు ఏర్పాటు చేస్తుంటారు. ఇటువంటి సమయాల్లో విద్యుదాఘాతం జరిగే ప్రమాదం ఉంది. వీటి విషయంలో నిర్లక్ష్యం వద్దు. విద్యుత్తు ప్రమాదమని గుర్తిస్తే ప్రధానంగా మెయిన్ నుంచి ఇంటికి విద్యుత్తు సరఫరాని నిలిపివేయాలి.

● మంచాలపై కూర్చుని పొగతాగడం, ఆర్పకుండా సిగరెట్లు పడేడయే కూడదు. చలి నుంచి రక్షించుకునేందుకు మంచాల కింద కుప్పట్లు పెడుతున్నారు. ఇది చేయకూడదు.

● దీపపు బుడ్డీలు వినియోగించడంలో జాగ్రత్తగా ఉండాలి

● గ్రామాల్లో పెద్ద గడ్డివాములకు బదులుగా చిన్నవి వేసుకోవడం మేలు. దూరం దూరంగా వేసుకోవడం మంచిది.

● శీతాకాలం చలిమంటలు ఎక్కడికక్కడ వేస్తుంటారు. అనంతరం వీటిని ఆర్పకుండా అలాగే విడిచిపెడతారు. ఏ మాత్రం గాలివీచినా అగ్నిప్రమాదాలకు ఆస్కారం ఉంది. చలిమంటలను వేసుకున్నా జాగ్రత్తగా ఆరివేయాలి.

101 ను ఉపయోగించండి

అత్యవసర పరిస్థితుల్లో స్థానికులు టోల్ ఫ్రీ నెంబరు 101 ను ఉపయోగించాలి. ఎక్కడైనా ప్రమాదం జరిగితే వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందించండి. గడ్డివాములు, ఇళ్ళు కాలిపోయేటప్పుడు నీటితో ఆర్పి కాస్త గడ్డిను తీసేస్తే మరి అగ్గి రాజుకోకుండా ఉంటుంది.

- కృపావరం, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, శ్రీకాకుళం

శిక్షణతో నాణ్యమైన సేవలకు ఉపయోగం



మాట్లాడుతున్న జిల్లాజడ్జి వి.బి.నిర్మలగీతాంబ

శ్రీకాకుళ లీగల్, న్యూస్‌టుడే: ప్యానల్ లాయర్లు శిక్షణ పొందటం వల్ల ప్రజలకు నాణ్యమైన సేవలందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లాజడ్జి వి.బి. నిర్మలగీతాంబ పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్టు భవనంలో రెండురోజుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం మారుతున్న చట్టాలు, చట్టాల్లో వస్తున్న మార్పులను తెలుసుకునేందుకు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పేదవారికి న్యాయసహాయం అందించేందుకు ముందుకు వచ్చిన ప్యానల్ న్యాయవాదులను అభినందించారు. వృత్తినిర్వహణలో మెలకువలు తెలుసుకొని నిరంతరం శ్రమించటం వల్ల మంచి గుర్తింపు వస్తుందన్నారు. నాలుగో అదనపు జిల్లా జడ్జి వి.గోపాలకృష్ణారావు మాట్లాడుతూ న్యాయవాదులకు శిక్షణ ద్వారా తమ నైపుణ్యం మరింత మెరుగవుతుందన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు రెండురోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపు సత్యనారాయణ మాట్లాడుతూ చట్టాల్లో వస్తున్న మార్పులు సులువుగా తెలుసుకునేందుకు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. మాస్టర్ ట్రైనీలు ఆర్.శ్రీనివాసరావు, టి.సుబ్బారావు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాల ద్వారా అందిస్తున్న న్యాయపరమైన సమాచారాన్ని శ్రద్ధగా నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జీలు బి.గౌతంప్రసాద్, కె.సుధామణి, శాశ్వత లోక్‌అదాలత్ ఛైర్మన్ సి.బి.సత్యనారాయణ, సీనియర్ సివిల్ జడ్జీలు పి.వి.ప్రసాదరావు, సి.హెచ్.వివేకానందశ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జీలు ఆర్.శాంతశ్రీ, ఎల్.దేవిరత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీ మృతదేహానికి శ్రీకాకుళంలో పోస్టుమార్టం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలో ఆస్తి తగాదాలో కుమారుడిని హత్యచేసి రిమాండ్ ఖైదీగా ఉంటూ స్థానిక ఉపకారాగారంలో మృతిచెందిన సీతంనాయుడు మృతదేహానికి శనివారం శ్రీకాకుళం రిమ్స్‌లో పోస్టుమార్టం నిర్వహించినట్లు స్థానిక ఉప కారాగార అధికారులు తెలిపారు. స్థానిక ప్రాంతీయాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించేందుకు ప్రత్యేక వైద్యనిపుణులు శనివారం అందుబాటులో లేకపోవడంతో అధికారులు మృతదేహాన్ని శ్రీకాకుళం తరలించారు. విచారణ అధికారులు ఆదేశాల మేరకు మృతుడు భార్య సరోజని, కుటుంబసభ్యులకు సమాచారం అందించి రిమ్స్‌లో పోస్టుమార్టం నిర్వహించినట్లు స్థానిక అధికారులు తెలిపారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 100; డ్రెస్డ్: 155; స్కిన్‌లెస్: 175, వెన్‌కాబ్: లైవ్: 109; డ్రెస్డ్: 158; స్కిన్‌లెస్: 180, సుగుణ: లైవ్ 108; డ్రెస్డ్: 157; స్కిన్‌లెస్: 184.

ఇచ్ఛాపురం

నేడు 5కె పరుగు పోటీ

సోంపేట, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం సోంపేటలో 5కె పరుగుల పోటీ నిర్వహిస్తున్నట్లు ఉపతహసీల్దార్ ఆర్. శ్రీనివాసరావు, సోంపేట ఈవో జి.జ్యోతీశ్వరరెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటలకు మేజర్ పంచాయతీ కార్యాలయం నుంచి పరుగుల పోటీ ఉంటుందని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొనాలన్నారు.

తాగునీటి కల్పనకు కృషి

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : పంచాయాతీ గ్రామల్లో పూర్తిస్థాయిలో తాగునీరు కల్పనకు కృషి చేస్తున్నట్లు సర్పంచి పి.శేఖర్ అన్నారు. పెద్దమెళియాపుట్టుగలో పైప్‌లైన్ విస్తరణలో భాగంగా వీధులకు కొళాయిలు ఏర్పాటు తాగునీరు సౌకర్యం కల్పించారు. శనివారం ఎంపీటీసీ సభ్యుడు ఎం.వెంకటరమణ, గ్రామ పెద్దలు దీనబంధు, ఈశ్వర్ తదితరులతో నీటి పథకం ప్రారంభించారు.

పాఠశాలకు వితరణ

బారువ (సోంపేట), న్యూస్‌టుడే: బారువ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు హ్యాండ్ మైక్‌సెట్ అందజేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో 1992 బ్యాచ్‌కు చెందిన బి.శివాజీ, వి.సింహాచలం, జి.తారకేశ్వరరావు, డి.కృష్ణారావులు రూ.7వేలు విలువైన మెగాఫోన్, మైక్‌సెట్ ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్‌కు అందజేశారు. బడిరుణం తీర్చుకుందాంలో భాగంగా తమవంతు సహకారం అందజేశామని, భవిష్యత్తులో విద్యాభివృద్ధికి అవసరమైన సాయం ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని వారన్నారు.

శ్రమదానంతో మెరుగుపడిన పరిసరాలు

బారువ (సోంపేట), న్యూస్‌టుడే: బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్.విద్యార్థులు శ్రమదానంతో రోడ్లు, పరిసరాలు మెరుగుపర్చారు. బారువ కుమ్మరిపేటలో ఎన్.ఎస్.ఎస్. పీవో పి.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. రోడ్లు, వీధులు, ఇతర ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తాచెదారాలు తొలగించారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో ఉపాధ్యాయ ప్రతినిధి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రతతోనే రోగాలకు దూరంగా ఉండొచ్చన్నారు. కుమ్మరిపేటలో 25 కుటుంబాలకు మరుగుదొడ్లు లేని అంశాన్ని గుర్తించి వెంటనే నిర్మించుకోవాలని, ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తున్న అంశాన్ని వివరించారు.

పాత వ్యవసాయ విధానాలతోనే మేలు

సోంపేట, న్యూస్‌టుడే: ఆధునిక సాగుపేరిట జరుగుతున్న విపరీత పరిణామాల వల్లే ప్రాణాంతక వ్యాధులు విజృంభిస్తున్నాయని, భోజనం పేరిట విషం తినే పరిస్థితి నుంచి మానవాళిని కాపాడాలంటే పాత వ్యవసాయపద్ధతులే శరణ్యమని పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై.కృష్ణమూర్తి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ సంఘం, మత్స్యకార ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు సంబంధించి శనివారం సోంపేటలో గోడపత్రిక, కరపత్రాలను ప్రతినిధులు ఢిల్లీరావు, మడ్డు రాజారావు, తమ్మినేని రామారావు, బి.సుందరరావు, మాదిన రాఘవయ్య, తెలుకుల తిరుపతి, గంగాధర్‌పట్నాయక్, ఉత్తరాల వెంకన్న, వైశ్యరాజు నాగు విడుదల చేశారు. ఊరూరా ప్రచారం నిర్వహిస్తూ సదస్సులో రైతులతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, యువత పాల్గొనాలని కోరారు.

రుణ ఉపశమన పత్రాలు అందజేత

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారు అని ఎంపీపీ డిల్లీరావు అన్నారు. శనివారం ఇచ్ఛాపురం మండలంలోని పాయతారి గ్రామంలో అర్హతపొందిన రైతులందరికీ అందరికీ రుణ మాఫీ పత్రాలను పంపిణీ చేసారు. మండలంలో పాయతారి, కీర్తిపురం గ్రామాలకు 270 మంది రైతులకు 81లక్షలు 5 విడతలుగా కేటాయించగా, మొదటివిడత 39 లక్షలు కాగా మూడోవిడత 159 మందికి వడ్డీతో సహా 11 లక్షలు విడుదల చేశారని ఏఓ నరసింహమూర్తి చెప్పారు. గత నాలుగేళ్లలో 73 మంది రైతులకు రాయితీపై పరికరాలకు 5 లక్షలు అందజేయగా 75 ఏకరాలకు సూక్ష్మపోషకాలు ఎరువులు జింకుసల్ఫేటు రుణ ఉపశమన పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హనుమంతు సత్యం, ఎల్.పద్మనాభం, ఎల్ దీనబందు తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా క్రికెట్ పోటీలు

బూరగాం(కంచిలి), న్యూస్‌టుడే : బూరగాం యువభారత్ క్రికెట్ పోటీల్లో భాగంగా వేర్వేరు జట్ల మధ్య పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. శనివారం జరిగిన పోటీల్లో కవిటి మండలం డి.గొనపపుట్టుగ జట్టుపై సోంపేట మండలం కొర్లాం జట్టు రెండు పరుగుల తేడాతో విజయం సాధించింది. కంచిలి మండలానికి చెందిన చొట్రాయిపురం, తుట్టాసాయి జట్లు మధ్య జరిగిన పోటీల్లో తుట్టాసాయి జట్టు రెండు పరుగుల తేడాతో గెలుపొందింది. చివరిగా జరిగిన సోంపేట మండలం రాణిగాం, కంచిలి మండలం నారాయణపురం జట్లు మధ్య జరిగిన పోటీల్లో రాణిగాం జట్టు మూడు పరుగులు తేడాతో విజయం సాధించింది.

పండుగ వేళ... డబ్బులు లేకపోతే ఎలా?



ఇచ్ఛాపురంలో ఒకేచోట ఉన్న రెండు ఏటీఎం యంత్రాలు ఖాళీగా..

(న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం)

పండగ రోజులు.. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఇంట్లో సొమ్ములు లేక.. బ్యాంకు ఖాతాలో సొమ్ములు ఉన్నా, సమయానికి సర్దుబాటు కాని పరిస్థితి. లెక్కకు ఎన్నో ఏటీఎంలు ఉన్నా, ఎక్కడా సొమ్ములు వెంటనే అందడం లేదు. వాటిలో సొమ్ము వేసిన గంటలోనే అవి కాస్తా ఖాతాదారులకు చేరిపోతున్నాయి. మరోసారి సొమ్ము వేయడానికి రెండో పూటనే బ్యాంకు సిబ్బంది వస్తున్నారు. ఈలోగా సొమ్ము అవసరమైనవారి వేదన వర్ణనాతీతం. ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతాలలో అక్కడివారు ఇక్కడికి, ఇక్కడివారు అక్కడకు పరుగులు తీసి, ఏటీఎంలను దర్శించుకుంటూ, ఖాళీ చేతులతో తిరిగివస్తున్నారు.

డబ్బుల కోసం అష్టకష్టాలు



నేను నా స్నేహితులతో కలిసి శనివారం తిరుపతి బయలుదేరా. మధ్యాహ్నం 3 గంటలకు ఇచ్ఛాపురంలో రైలు ఎక్కేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. మధ్యాహ్నం 1 గంటకు కవిటి ఏటీఎంలో డబ్బులు తీసుకుందామని వెళితే నగదు అందుబాటులో లేదు. దీంతో తెలిసిన స్నేహితుల దగ్గర డబ్బులు తీసుకుని ఇబ్బందికరంగా వెళ్లారు.

పాతిన చంద్రశేఖరం, ముత్యాలపేట

ఒడిశాలోని పేటూరు మాది



మాది ఒడిశా పేటూరు (సవరదేవి పేట). పండగకు ఇంటికి బంధుమిత్రులు వస్తారు. వారి కోసం దుస్తులు, వగైరా సరకులు తీసుకోవాలి. గ్రామాలకు వెళ్లాలంటే చేతిలో సొమ్ము ఉండాలి. బ్యాంకులో భద్రంగా ఉంటుంది కదాని ఉంచేశా. ఇప్పుడు ఇంట్లో సొమ్ము లేక ఏటీఎంల చుట్టూ తిరుగుతున్నా. ఇచ్ఛాపురంలో సొమ్ము దొరకలేదు. సోంపేట వెళ్లి ప్రయత్నిస్తా.

–ఇసురు దాసు, సవరదేవి పేట (పేటూరు) ఒడిశా

ఇంట్లో ఖర్చులకు సైతం ఇబ్బందిగా..



ఏటీయంలను నమ్ముకొని ఇంటిలో డబ్బులు ఉంచుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. గత రెండ్రోజులుగా ఏటీయం కేంద్రాలన్నీ తిరగడం తప్ప రూ. వంద కూడా తీసుకోలేని పరిస్థితి. బ్యాంకుల పరంగా లావాదేవీలు నిర్వహించాలంటే ఇబ్బందులు పడాల్సివస్తుంది. ఆదివారం విశాఖపట్నం వెళ్దామని బయలుదేరి డబ్బులు చేతిలో లేకపోవడంతో విరమించుకుంటున్నాం.

–ఎన్.శ్రీనివాసరావు, సోంపేట

విజయవాడ వెళ్లాలి.. ఎలాగో అర్థమవడం లేదు



పని మీద ఇచ్ఛాపురం వచ్చాను. రెండు రోజులుగా ఇక్కడే ఉన్నాను. మాది విజయవాడ. తిరిగి అక్కడికి వెళ్లడానికి సొమ్ములేదు. బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉన్నాయి. ఖాతా పుస్తకం అక్కడే ఉంది. చేతిలో ఏటీఎం కార్డు ఉంది కదాని ధైర్యంగా ఉన్నాను. ఇక్కడ పరిస్థితి చూస్తే, ఏ ఏటీయం కేంద్రం నుంచి సొమ్ము రావడంలేదు. నాలుగుచోట్ల తిరిగాను. ఇక చేసేది లేక ఒకే ఏటీఎం వద్ద కాపలా ఉంటున్నా. బ్యాంకు వారు వచ్చి సొమ్ములు వేసిన వెంటనే తీసుకుని విజయవాడ వెళ్తాను.

–హరిబాబు, విజయవాడ

మత్స్యకారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

ఉప్పలాం, గొల్లవూరు (సోంపేట), న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ప్రాథమిక, మౌలిక వసతుల కల్పనతో పాటు ఉపాధి పనుల కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జడ్పీటీసీ చంద్రమోహన్ పేర్కొన్నారు. శనివారం ఉప్పలాం, గొల్లవూరు పంచాయతీలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఉపతహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం.కరుణాకరరావు, వ్యవసాయాధికారిణి ప్రియాశ్రీదేవి, విద్యుత్తు ఏఈ ఎ.లక్ష్మణరావు, ఎంపీటీసీలు వి.రామారావు, నాగభూషణం, సర్పంచులు చంద్రమ్మ, డి.తిరుపతిరావు, వివిధ శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. చంద్రన్న కానుక, పింఛన్‌లు, రేషన్‌కార్డులు పంపిణీచేశారు. సాధికారమిత్రలకు నియామకపత్రాలందించారు.

యువకుల శ్రమదానం.. కాలువలు శుభ్రం

మాణిక్యపురం (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : వీధిలో నెలకొన్న అపారిశుద్ధ్యంపై యువకులు స్పందించారు. మాణిక్యపురం కార్జివీధిలో కాలువలో మురుగు నిండుకొని దుర్వాసనతో పాటు, దోమల తాకిడితో చిన్నారులతో పాటు, వీధివాసులకు ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోడంతో యువకులు తామే రంగంలోకి దిగారు. ఢిల్లీ, జోగులు, ధీనబంధు, భగవాన్ రోజంతా శ్రమించి కాలువలోని మురుగు తొలగించారు. సిమ్మెంటు దిమ్మలు, కాలువలో మురుగును తొలగించి శుభ్రం చేశారు.

సుబ్బమ్మ సేవలకు ప్రభుత్వ గుర్తింపు

అంపురం(కంచిలి), న్యూస్‌టుడే : పురుషోత్తపురం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు బి.సుబ్బమ్మ సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆమెకు ఉత్తమ మహిళా ఉపాధ్యాయినిగా గుర్తింపునిచ్చిందని మండల విద్యాశాఖాధికారి ఎస్.శివరాంప్రసాద్ తెలియజేశారు. శనివారం పద్మతుల ప్రాథమికోన్నత ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెల్ల కామరాజు ఆధ్వర్యంలో కంచిలి మండల ఏపీటీఎఫ్ -257శాఖ సుబ్బమ్మను ఘనంగా సన్మానించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బేసిరామచంద్రపురం, పొత్రఖండ (సోంపేట), న్యూస్‌టుడే: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జన్మభూమి-మాఊరు ప్రగతిలో అందరూ పాలుపంచుకోవాలని ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఎంపీడీవో సి. హెచ్.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో బేసి రామచంద్రపురం, పొత్రఖండ పంచాయతీలలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో భాగంగా చంద్రన్న కానుక, రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా పత్రాలు పంపిణీ చేశారు.

మౌలిక సౌకర్యాలు పెంపొందించుకోవాలి

బెలగాం (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగంచేసుకొని మౌలిక సౌకర్యాలు పెంపొందించుకోవాలని మండల ప్రత్యేకాధికారి, హౌసింగ్ పీడీ పీఆర్.నర్సింగరావు అన్నారు. బెలగాంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో వ్యక్తిగత, గ్రామాభివృద్ధిలో ప్రభుత్వ సంక్షేమపథకాలు వివరించారు. అధికారులు, నాయకులు సూచనలు చేస్తూ ఎలాంటి వివక్ష కనబరచకుండా పారదర్శకత పాటించాలని కోరారు. మాజీ ఎంపీపీ బి.ప్రకాష్, ఎంపీడీవో రామకృష్ణారావు, సర్పంచి బి.జోగమ్మ, నాయకులు పి.కృష్ణా రావు, బాసుదేవ్‌రౌళో, మణి పాల్గొన్నారు.

వచ్చే వార్షికోత్సవం కొత్త భవనంలోనే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.అశోక్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఈ ఏడాదికి ఇలా ఇబ్బందిపడినా, వచ్చే ఏడాది నిర్వహించే వార్షికోత్సవ వేడుకలు కళాశాల కొత్త భవనాలలో నిర్వహించుకుందామని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్ అన్నారు. శనివారం ఇచ్ఛాపురం బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను ప్రిన్సిపల్ వెంకటమోహన్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత మాట్లాడిన వక్తలు కళాశాల వసతి సమస్యను ప్రస్తావించగా, దానిపై ఎమ్మెల్యే స్పందించారు. ఇప్పటికే స్థల సేకరణ పూర్తయ్యిందని, నిధుల సమీకరణతో పాటు, పనులు కూడా జరిపిస్తామని చెప్పారు. పురాధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు లింగరాజురెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, కౌన్సిలర్లు శ్రీనివాస సాహు, నాగరాజుపాత్రో, ఆశి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ అనంతరం విద్యార్థినులు తమ నృత్యాలతో అందరినీ అలరించారు.

బాలికా విద్యతో సామాజిక ప్రయోజనం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: బాలికావిద్య ద్వారా సామాజిక ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని, బాగా చదువుకుంటే, ఉన్నతంగా ఎదిగేందుకు మహిళలకు మంచి అవకాశాలు ఉన్నాయని ఇచ్ఛాపురం జూనియర్ సివిల్‌జడ్జి న్యాయమూర్తి ఎస్.మణి అన్నారు. శనివారం ఇచ్ఛాపురం కస్తూర్బా బాలికా విద్యాలయ ఆవరణలో బాలికలకు చట్టాలపై అవగాహన కల్గించారు. బాలల రక్షణకు, నిర్బంధ ఉచిత విద్య కోసం పలు చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. 14ఏళ్ల లోపు వారికి ఉచిత విద్యను అందించేలా చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. బాలికల రక్షణకు ఉన్న చట్టాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గిన్ని సీతయ్యరెడ్డి అధ్యక్షత వహించగా, న్యాయవాదులు, బాలికా విద్యాలయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి మణి

సీపీఎస్ రద్దుకు వినతి

ఆర్ బెలగాం (కవిటి) న్యూస్‌టుడే : ఉద్యోగుల ప్రయోజనాలను దెబ్బతీసే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేలా సహకరించాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. ఆర్.బెలగాంలో ఈమేరకు ఎంపీడీవో పి.రామకృష్ణారావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జి.సురేష్, సి.హెచ్.సింహచలం, మనోరమ, రాము, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం



హామీలివ్వడమే కాదు.. నెరవేర్చేందుకు కృషి చేస్తున్నాం


దివ్యాంగుడికి మూడు చక్రాల సైకిల్ అందిస్తున్న ఎమ్మెల్యే డా.అశోక్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్ఛాపురంపై మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్ అన్నారు. శనివారం ఇచ్ఛాపురం వచ్చిన ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఇక్కడ జరిగిన గ్రామసభ నుంచి ఎంతో సంతృప్తితో తిరిగి వెళ్లిన ముఖ్యమంత్రి అమరావతికి చేరకుండానే, తన హామీలను ప్రభుత్వ ఉత్తర్వులు(జీవోలు)ద్వారా నెరవేర్చారన్నారు. ముఖ్యంగా మూడు మండలాల ప్రజలు ఉపయోగించే ఈదుపురం-కవిటి-సోంపేట(ఎస్‌కేఈ)రోడ్డు అభివృద్ధికి రూ.31.81కోట్లు కేటాయిస్తూ జీవో 13ను విడుదల చేశారు. సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని బూర్జపాడు-డొంకూరు మధ్య ఉప్పుటేరుపై ఉన్న కాజ్‌వేను రూ.7కోట్లతో అభివృద్ధి చేసేందుకు జీవో 135ను విడుదల చేశారు. వంశధార నదిని బాహుదాతో అనుసంధానం చేసేందుకు అధ్యయనం చేయాలని ఆదేశించారు. దీనికోసం డీపీఆర్ నివేదికను రూపొందించాలని రూ.2.50కోట్లు కేటాయించడం శుభపరిణామమన్నారు. ఇచ్ఛాపురం పురపాలకసంఘంలో రోడ్లు, మంచినీరు, కాలువల అభివృద్ధికి రూ.40కోట్లు మంజూరుచేశారని ఎమ్మెల్యే వివరించారు. ఇచ్ఛాపురం ప్రజలు తెలుగుదేశం పార్టీని అపూర్వంగా ఆదరిస్తున్నారని, అదే ఆదరణ కొనసాగుతుందని, ఇచ్ఛాపురాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, ఎంపీ నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు, మహిళాసంఘాలకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో పార్టీనాయకులు పాల్గొన్నారు.

పురుషోత్తపురం, ఎస్.ఆర్.సి.పురం(కంచిలి) : స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించుకునేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులతో కూడిన వేదికగా జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఉపయోగపడుతుందని పురుషోత్తపురం సర్పంచి పైల పుణ్యవతీపురుషోత్తంరెడ్డి తెలియజేశారు. శనివారం పురుషోత్తపురం, సామంత రామచంద్రపురం(ఎస్.ఆర్.సీ.పురం) పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల ప్రత్యేకాధికారి సత్యారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ ఇప్పిలి లోలాక్షీ కృష్ణారావు, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ మండలపార్టీ అధ్యక్షుడు బంగారు కురయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు జామి జయ, ఉప ఎంపీపీ శేషమ్మ, ఎంపీటీసీ మురళీమోహన్ పట్నాయక్, జన్మభూమి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బూరగాం, మఠం సరియాల్లి(కంచిలి), న్యూస్‌టుడే : బూరగాంలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభ రసాభాసగా సాగింది. తహసీల్దార్ రామ్మోహనరావు, సర్పంచులు బి.భాస్కరరావు, ఎం.రాములమ్మ ఆధ్వర్యంలో ఉదయం మఠం సరియాపల్లిలోనూ, సాయంత్రం బూరగాం పంచాయతీలలో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. పంట నష్ట పరిహారం విషయంలో రైతులకు అన్యాయం జరుగుతోందని అధికారులను నిలదీసేందుకు ఒక్కసారిగా అంతా ముందుకువెళ్లడంతో గ్రామసభ గందరగోళంగా మారింది. దీంతో కంచిలి పోలీసులు, జన్మభూమి కమిటీ ప్రతినిధులు కల్పించుకొని గ్రామస్థులను సర్దిచెప్పడంతో సమస్య కొంతమేరకు సద్దుమణిగేలా చేశారు. అనంతరం సభను కొనసాగించి ఎంపీపీ లోలాక్షీ కృష్ణారావు, జన్మభూమి కమిటీ ప్రతినిధులు బి.కామేష్‌రెడ్డి, రామారావు, చినబాబు, శ్రీరాములు, నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రజలకు ఏర్పాటుచేసిందని, దీనిద్వారా సమస్యలు పరిష్కారమౌతాయని, ఆ సమయంలో లోటుపాట్లు సవరించుకొనే అవకాశం లభిస్తోందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్ పేర్కొన్నారు. శనివారం 10, 11 వార్డులలో జరిగిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలు అభివృద్ధి విషయాలను వెల్లడించారు. అంతకుముందు మాట్లాడిన పురాధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి మాటలను ఆయన ఖండించారు. తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని గత మూడున్నరేళ్లలో చూపించామని, అర్థంలేని విమర్శలు సరికావన్నారు. ఇచ్ఛాపురం పురపాలక సంఘం అభివృద్ధికి ఇప్పటికే ఎన్నో పథకాల ద్వారా నిధులు సమకూర్చడం జరిగిందని, తాజాగా రూ.40కోట్లు వచ్చాయని చెప్పారు. వచ్చిన నిధులను సకాలంలో సద్వినియోగపరిస్తే, పట్టణం అభివృద్ధి చెందుతుందని ఆ దిశగా పురాధ్యక్షురాలు దృష్టిపెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. కార్జీవీధిలో దివ్యాంగునికి మూడుచక్రాల సైకిలు అందించారు. వార్డు కౌన్సిలర్లు ఆశి మీనాకుమారి, రెయ్యి త్రివేణి, పట్టణ తెలుగు మహిళాధ్యక్షురాలు ఆశి లీలారాణి, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కాళ్ల ధర్మారావు, నందిక జాని, ఎండి జిలానీ, చాట్ల లోహిదాసు, నాగరాజు పాత్రో, బుద్ధాల నిర్మలారెడ్డి, నందిగాం కోటేశ్వరరావు, ఎస్ఎన్‌పండా, ఆశి బాలయ్య పాల్గొన్నారు.


బూరగాం గ్రామసభలో సమస్యలపై నిలదీస్తున్న స్థానికులు

'మార్పు' సేవలు చిరస్మరణీయం

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : ఉపాధ్యాయరంగ సమస్యలు, విద్యారంగం పటిష్టతకు దివంగత మార్పు.బాలకృష్ణమ్మ అందించిన సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. ఏపీటీఎఫ్ మాజీ అధ్యక్షుడు మార్పు.బాలకృష్ణమ్మ వర్ధంతి కార్యక్రమం శనివారం కవిటిలో నిర్వహించారు. ఏపీటీఎఫ్ నాయకులు గోపి, రంగ, లక్ష్మణరావు, రఘు, జ్యోతి, ఢిల్లేశ్వరరావు బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల సమస్యలపై శాసనమండలిలో ప్రస్తావనతీరును గుర్తుచేసుకున్నారు.

చంద్రన్న బీమాతో బాధిత కుటుంబాలకు భరోసా

జాడుపూడి, పెద్దశ్రీరాంపురం(కంచిలి), న్యూస్‌టుడే : ప్రభుత్వం అందజేస్తున్న చంద్రన్న బీమా పరిహారంతో బాధిత కుటుంబాలకు భరోసా ఏర్పడుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు జామి జయ, పెద్దశ్రీరాంపురం సర్పంచి మాదిన రామారావు తెలియజేశారు. శనివారం జాడుపూడిలో బొయిరిశెట్టి దుర్యోధన ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా నామినీ అయిన ఆయన కుటుంబసభ్యుడు సంతోష్‌కు, శ్రీరాంపురానికి చెందిన ఎం.మధు మృతిచెందగా నామినీ కల్పనకు స్థానిక సర్పంచులు ఎం.రామారావు, పి.దేవీచినబాబు, బీమామిత్ర శ్రీదేవి బీమా పరిహారం తక్షణసాయం కింద రూ.5వేలు అందజేశారు.

తల్లి మృతితో పిల్లలు అనాథలు కావడం బాధాకరం

రత్తకన్న (ఇచ్ఛాపురం): ఇదివరకే తండ్రిని, ఇటీవల తల్లిని రోడ్డు ప్రమాదంలో పోగొట్టుకొని, అనాథలుగా మిగిలిన ఆ చిన్నారులను చూస్తే మనసు చలిస్తోందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్ పేర్కొన్నారు. శనివారం రత్తకన్న గ్రామానికి వెళ్లి, ఈదు చంద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల ట్రాక్టరు ప్రమాదంలో చంద్రమ్మ మృతిచెందగా చంద్రన్న బీమా తక్షణసాయంగా రూ.5వేలు అదేరోజు అందించారు. మిగిలిన రూ.4.95 లక్షలు చంద్రమ్మ కుమార్తె జయమ్మ బ్యాంకు ఖాతాలో వేసి, ఆ పత్రాలను ఎమ్మెల్యే అందించారు.


పుస్తకసామగ్రి అందజేస్తున్న ట్రస్టు ప్రతినిధులు, ఉపాధ్యాయులు

పదో తరగతిలో అధిక మార్కులు సాధించాలి

కంచిలి, న్యూస్‌టుడే : పదోతరగతి చదువుతున్న విద్యార్థులు తమ విద్యా ప్రమాణాలను మెరుగుపర్చుకొని ఉత్తమ ఫలితాలు సాధించుకోవాలని విశాఖపట్నానికి చెందిన జుత్తు జగ్గన్న మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు మేనేజర్ సింహాచలం తెలిపారు. శనివారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.30 వేలు విలువచేసే 100 ఆల్ ఇన్‌వన్ పుస్తకాలను కంచిలి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో పంపిణీచేశారు. యన్.శరత్‌బాబు, టి.రవి, టి.జానకిరావు, ఎస్.లీలావతి, వేర్వేరు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు కంచిలి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో మండలస్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో జాతిపిత మహాత్మా గాంధీ పోషించిన పాత్రపై నిర్వహించిన పోటీల్లో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

10 నుంచి అంతర్‌రాష్ట్ర షటిల్ పోటీలు

బారువ (సోంపేట), న్యూస్‌టుడే: ఈనెల 10 నుంచి బారువలో అంతర్ రాష్ట్ర ఆహ్వానిత షటిల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థి సంఘం ప్రతినిధులు తెలిపారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా నిర్వహించే పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి, భోజనం, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నామని, విజేతలకు ఆకర్షణీయమైన నగదు, ఇతర బహుమతులు ఉంటాయని వారు ఓ ప్రకటనలో తెలిపారు.

మత్స్యకారులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

బారువ (సోంపేట), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మత్స్యకారులకు ఇచ్చిన హామీలైన ఎస్టీ జాబితాలో చేర్చడంతో పాటు 50ఏళ్లకే పింఛన్, ఇతర హామీలను నెరవేర్చాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బారువతీరంలో మత్స్యకార ఐక్యవేదిక మాజీ అధ్యక్షుడు మడ్డు రాజారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు అమర లోకనాథం, వి.అశోక్, డి.దండాశి, ఎస్.పాపారావు, డి.చినరాజారావు మాట్లాడుతూ విశాఖలో మత్స్యకారులను ముఖ్యమంత్రి దూషించడం దురదృష్టకరమని, తెదేపాకు మొదటినుంచి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచిన మత్స్యకారుల విషయంలో ముఖ్యమంత్రి తీరు మార్చుకోవాలని వారు హితవు పలికారు.


సమావేశంలో పాల్గొన్న మత్స్యకార నాయకులు

సోంపేట కళాశాలకు పూర్తిస్థాయి భవన సముదాయం


మాట్లాడుతున్న ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.అశోక్

సోంపేట, న్యూస్‌టుడే: శిథిలావస్థలో ఉన్న సోంపేట జూనియర్ కళాశాలకు వచ్చే ఏడాదిలో పూర్తి వసతులతో భవనసముదాయం సమకూర్చేందుకు కృషి చేస్తానని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ హామీ ఇచ్చారు. కళాశాల 45వ వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ పి.రజనీకుమారిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ప్రముఖులంతా ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులేనని, కార్పొరేట్ చదువులు సమగ్ర వికాసానికి ఉపయోగపడవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలకు శుద్ధజల పరికరం అందించడంతో పాటు మొక్కలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటానని ముందుకొచ్చారు. జడ్పీటీసీ చంద్రమోహన్ మాట్లాడుతూ ఆత్మనూన్యతతో కాకుండా సామాజికస్పృహతో విద్యార్థులు ముందుకుసాగాలన్నారు. పర్యావరణ పరిరక్షణసంఘం అధ్యక్షుడు డాక్టర్ వై.కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థి ఓ మొక్క చొప్పున పెంచి కళాశాలలో పర్యావరణ సమతుల్యం ఏర్పాటుచేయాలని, పేద విద్యార్థులకు తనవంతు సాయమందజేస్తానన్నారు. ప్రముఖ వైద్యుడు పి.రమేష్‌కుమార్ మాట్లాడుతూ నీటిసదుపాయం అందించడంతో పాటు పోటీపరీక్షల ఫీజులు చెల్లించేందుకు అంగీకారం తెలిపారు. గ్రంథాలయాధికారి పి.చిరంజీవులు, అధ్యాపకులు ఎ.రామినాయుడు, ఎస్.చంద్రశేఖర్, కల్పన, యుగంధర్, ప్రసాద్ పాల్గొన్నారు.

త్యాగరాజ కీర్తనలతో ఆరోగ్యం.. ఆనందం


త్యాగరాజ కీర్తనలను ఆలపిస్తున్న కళాకారులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కారణజన్ముడు త్యాగరాజస్వామి అని, ఆయన రచించిన 24వేల కీర్తనలు (కృతులు) అజరామరమని మదనమోహన భజన బృందం ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం గిరిసోల గ్రామంలో త్యాగరాజ ఆరాధన మహోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. గ్రామపెద్దలు, యువత సంయుక్తంగా ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. సంగీత అభిమాని త్యాగరాజ వేషధారణతో నగర సంకీర్తన చేశారు. అనంతరం ఉదయం ఆరుగంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు త్యాగరాజు కీర్తనలను రసరమ్యంగా ఆలపించారు. ఈ కీర్తనలను ఉద్ధానం కళాకారులు ఆరంగి వెంకటరావు, పి.లక్ష్మయ్య, ఎల్.రాంబాబు, షణ్ముఖరావు, కడియం గోపాల్ తమ గాత్రంతో ఆలరించగా, ఇతర వాయిద్యాలపై పి.నర్సింహమూర్తి, బి.లోకనాథం, కె.ఆదినారాయణ, బి.మాధవరావు సహకరించారు.

8న టి.బరంపురంలో: ఇచ్ఛాపురంలోని టి.బరంపురం సీతారామాలయంలో సోమవారం త్యాగరాజ ఆరాధన మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లుచేశారు.



EENADU THE WAY CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్ బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్రః ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

83 గః స్థలం 3 లక్షలు మాత్రమే, రాజాం టౌన్‌కి అతిదగ్గరల్లో వెంటనే ఇల్లు కట్టుకొనే ఇళ్ళస్థలాలు వాయిదా పద్ధతిలో గాని, స్పాట్ రిజిస్ట్రేషన్‌కి గాని అమ్మకంనకు కలవు. 8074200925.

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

SCHOOLS & COLLEGES

శ్రీకాకుళం మరియు పరిసర ప్రాంతాలలో ప్రస్తుతం రన్నింగ్‌లో వున్న స్కూల్స్ మరియు డిగ్రీ కాలేజ్‌లు అమ్మదలచినవారు సంప్రదించండి. SVS Cont: 7013786418.

REAL ESTATE

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

PLOT FOR SALE

ఉడా అప్రూవల్‌తో తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన స్థలం అన్ని అధునాతన సౌకర్యాలతో రింగ్‌రోడ్ రైతు బజార్ దగ్గర్లో మరియు భోగాపురంలో కలవు. Ph: 9866339227.

JOBS

మాల్దీవులలో పనిచేయుటకు పాస్‌పోర్ట్ కలిగిన టాపి, టైల్స్, కన్‌స్ట్రక్షన్ లేబర్స్, హెల్పర్స్ (హౌస్ కీపింగ్ (స్త్రీ) 30 సంః లోపు) అర్జెంటుగా కావలెను. ✆ 91215 35968.

ప్రముఖ ఆటోమొబైల్ షోరూమ్ శ్రీకాకుళంలో పనిచేయుటకు అనుభవంగల సేల్స్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి. శ్రీరవిరాజ్- 9121178391.

శ్రీరామ్ లైఫ్‌ఇన్స్యూరెన్స్‌లో పనిచేయుటకు B.DE జీతం: 12500/- UM. జీతం: 13500 BDM జీతం 25000/- TA, DA + ఇన్సెంటివ్ కలదు. Q: డిగ్రీ Age 28 - 38. ఇంటర్వ్యూ 8/1/18 10 AM to 3 PM, డే & నైట్ జంక్షన్, శ్రీకాకుళం 9441622775 - 9052826882.

నిరుద్యోగ యువతీయువకులకు శుభవార్త Aviation రంగంలో శిక్షణ ఇచ్చి ప్లేస్‌మెంట్ అవకాశం కల్పించబడను. సంః 9059116291, 6281080845.

AGRIBUSINESS

NURSERY

ఇకోఫ్రెండ్స్ నర్సరీ: మలబారువేప, ఆపిల్‌బెర్, డ్రాగన్ ఫ్రూట్స్, మామిడి, కొబ్బరి, అన్ని రకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్ ✆ 98483 11236, 92466 51236.

AUTOMOTIVE

మీ కారు అమ్మాలనుకుంటున్నారా? అయితే దానికి సరియైన ధర ఇవ్వగలము మరియు ఎక్స్చేంజ్ కూడా చేస్తాము మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా. సంః 9866319454

VEHICLES FOR SALE

2004 Blk Scorpio, 1.25L Km Driven, Single Owner, Well Maintained Fully Refurbished Rs.3 Lks. ✆ 8500266772

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles- Reg. In Andhra Pradesh. Ct: 9912395688

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugu-nafoods.co.in Ph: 7680901127, 040-30923000

BUSINESS SERVICES

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్ యొక్క నూతన బ్రాంచ్ కొరకు Working Partners కావలెను. Q: 10+2, Investment అవసరం లేదు. ✆ 8297851663.

WANTED DEALERS/AGENTS

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

BUSINESS OFFER

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

Free Distribution & Dealership Opportunity to Setup Showroom for High Speed Electric 2 & 3Wheeler Vehicles with Caiman Auto Ltd. Avail. 50% Credit on Stock Limited Offer, ✆ 7799992221, 9515171816

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం. తయారు అయినవి మేమే కొంటాం. వంశీ, Rjy. ✆ 93933 32227. (నో ఛార్జెస్)

తక్కువ పెట్టుబడితో ఇంటివద్ద ఉండి పేపర్ ప్లేట్స్ టీ కప్స్ కర్పూరం తయారుచేయుటకు మెషిన్లు కలవు. బ్యాంక్ అగ్రిమెంట్ కలదు. శ్రీవిజయసాయి కుటీర పరిశ్రమ (లోన్ ఫెసిలిటీ) సంః 7993759171.

శ్రీ అన్వయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

MNC కంపెనీకి ఏరియాల వారిగా డీలర్స్ కావలెను. 1 లక్ష ఇన్వెస్ట్‌మెంట్ గుడ్ ప్రాఫిట్. సంప్రః: 7032156878/ 8297866015

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్లు/ కప్పులు తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సరం డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాసు ఎంటర్‌ప్రైజెస్. ✆ 8587844784, 9899108864.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

కార్తికేయ ఏజెన్సీస్, ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. RJY., ✆ 94918 55236, 94914 57236.

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇన్‌స్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంచైజీ లైసెన్స్, సపోర్ట్ ఇవ్వబడును. ✆ 9666696796 / 9666696085.

EDUCATION

NIOS ద్వారా డైరెక్ట్ 10th, ఒకే సంఃలో ఇంటర్, ఒకే సంఃలో డిగ్రీ సింగిల్ సిట్టింగ్ ఎంట్రన్స్ ద్వారా లేటరల్ ఎంట్రీ ద్వారా ఆంధ్ర, గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్సిటీల ద్వారా B.A., B.Com, B.Sc, M.A. M.Com, M.Sc, MBA, B.Lisc, VJR కాలేజీ, అసిల్‌మెట్ట జంక్షన్, విశాఖపట్నం. Ph: 94941 12711

అందరికీ ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortunecreditservices.com

INDUSTRY

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

REAL ESTATE

విశాఖపట్నంలో ఇండ్లు / స్థలాలు / Flats కొనాలన్నా / అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా / తీసుకోవాలన్నా కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర. @ Sunil ✆ 7993034455.

FLAT FOR SALE

Booking Open 2 B/R Flat 25 Lakhs 100% Vastu Loan Arranged Dharmapuri Road Padmavathi Nagar 6 Lane. VZM. ✆ 92466 24248.

శ్రీకాకుళం టౌన్‌దరి డెంటల్ కాలేజ్ పక్కన హైటెక్ ప్యారడైజ్ నందు ఉడా అప్రూవల్ 2 B/R 11,52,000/-, 1 B/R 8,28,000/- అమ్మబడును. రడీ టు ఆక్యుపై బ్యాంకు లోన్ కలదు. 9959612342, 9440954867.

HOUSE FOR SALE

శ్రీకాకుళం జిల్లాపరిషత్ దగ్గర 2 Bed Room హౌస్, గ్రౌండ్ & 1st ఫ్లోర్ మున్సిపల్ ప్లాన్ అప్రూవల్ గలది అమ్మకానికి కలదు. సంప్రదించండి. 9963890493, 9908680975.

LAND FOR SALE

విశాఖ to శ్రీకాకుళం NH-16 రోడ్డు, విశాఖకు 50 కిఃమీః, NH-16కు 13 కిఃమీః 10 ఎకర్లు వ్యవసాయభూమి, 3 బోర్లు, డ్రిప్‌తో అమ్మకానికి కలదు. C: 9963784831.

PLOT FOR SALE

NH-5 facing 1600 Sq.Yds commercial site suitable for Hotels, Hospital, Schools. Nr. GUM City, Bhogapuram. ✆ 9490521127.

"Vizag": VUDA Plots & 2 BHK @ Anandapuram - R. Talavalasa in GVMC Limits with full Development. Ready to Construct House. ✆ 9866844433.

NH-16 Facing VUDA approved Gated Community Plots @ Tagarapuvalasa with 75% Loan available on Market Value. Ph: 7799322211.

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

**** వైజాగ్,** విజయనగరం, భోగాపురం, డెంకాడలలో ఉడాప్లాట్లు గేటెడ్ కమ్యూనిటీ క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, లైఫ్‌టైం మెయిన్‌టెనెన్స్‌తో కలవు. 9246638799 / 8885506899.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

267 Sq.Yd వుడా ప్లాట్ పరదేశిపాలెం కనకదుర్గ లేఅవుట్‌నందు అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. ✆ 98660 27045/ 99594 93922.

శ్రీకాకుళంనకు అతి సమీపంలో రాగోలుకు ఆనుకొని శ్రీ ఆదిత్య టౌన్‌షిప్‌లో ఉడాఅప్రూవల్ ప్లాట్స్ అందరికీ అందుబాటు ధరలో కలవు. సంః 9951173110, 9440149521.

కాశీబుగ్గ, తాళభద్రలో 200 గజాలు (30x60) ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. (10 అడుగులకే మంచినీళ్ళు) సంప్రదించండి. Ph: 9848025564.

విశాఖ అరకురోడ్డు బొద్దంకు అతి దగ్గర్లో అన్ని సదుపాయాలతో 100 గః కేవలం 1 లక్ష రూపాయలకే లభించును. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73960 51444.

శ్రీకాకుళం బ్యాంకర్స్ కాలనీలో గ్రూప్ హౌస్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ పూర్తి డెవలప్‌మెంట్సుతో (కప్‌బోర్డ్స్, పుట్టీ) అమ్మకమునకు కలదు. సంః సెల్: 9949090537.

COMMERCIAL SPACE FOR SALE

Commercial Property Suitable for Hotles & Service Apartment Opp: Maddilapalem Bus Depo Visakhapatnam. ✆ 93931 00999, 93467 74849.

విశాఖ డాబాగార్డెన్స్ 2000 గజాలు, శ్రీకాకుళం నగరంలో 20 సెంట్లు కమర్షియల్ సైట్స్ మరియు పలాస హైవేకి ఆనుకొని 86 ఎకరాలు ల్యాండ్ అమ్మకమునకు కలవు. సంప్రః 9949962492.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

LEASE / RENT

కమర్షియల్ 1150 చఃగః స్థలం మహారాణిపేట BSNL క్వార్టర్స్ ప్రక్కన వైజాగ్. Built to Suit పద్ధతిలో Rent/ Leaseగానీ ఇవ్వబడును. ✆ 9441944663.

LEASE / SALE

టెక్కలి, సాంబన వీధివద్ద 30100 చ.అ. వాణిజ్య భవన స్థలం అమ్మకానికి/ లీజుకు కలదు. ✆ 8331849863/ 9440195097

JOBS

Req 50 (Nos) Promoters Q: 10th Sal: 12,000/- take Home P/M 2 (Nos) Supervisors Q: Degree Sal: 17,500/- + Daily 120 (TA+D.A) for PPMS Pvt Ltd Age 22y 35yrs Work Location on Palasa, Ranastalam ✆ 7609917517/ 9848804885

Waiters Male/ Female Delivery Boys to work at Madhurawada Restaurant, Vizag. Free Food, Room, Good Salary. ✆ 93461 22991.

Wanted Telecallers & Executives & Team Leaders. Qlf : Inter pass & Graduate Rulonas Distribution Services (P) Ltd., Nr. Bhaskarama Theatre, Kasibugga. ✆ 8374166683.

Wanted for Peram: TC-5 Front Off-3, AGM's-10, Off. Admn-15, GM's-5 Teamheads-5 (Work from Home also) Off.Boys. ✆ 9573321005, 9154144919.

Walk-in-on 7, 8, 9 for ITI, Diploma, 12K Str. & Lady CRM Post-Eng or Hindi must 20K Str. for JB Your Start. ✆ 8179071369.

గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పుః 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పుః 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సంఃలు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సంఃలు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

వృద్ధాశ్రమంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNM లు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీః 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

కార్గో సర్వీసెస్‌లో పనిచేయుటకు లోడర్స్, టెల్లర్స్, ప్యాకింగ్ బాయిస్, సెక్షన్ సూపర్‌వైజర్స్ (స్త్రీ/పు) కావలెను. జీతం: రూ. 14000 - 19000/- Age: 18-35 లోపు. ✆ 95423 73962, 95423 27384.

6th to 10th క్లాసులకు బోధించుటకు తెలుగు అసిస్టెంట్ టీచర్ కావలెను. జీతం 10 వేలు వరకు ఇవ్వబడును 9390008788.

లారీ డ్రైవర్స్ కావలెను. విజయవాడ సిటీలో ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో AP & కర్ణాటక తిరుగుటకు లైసెన్సు కల్గిన లారీ డ్రైవర్లు సంప్రదించండి. ✆ 83338 23528.

SC, ST, BC, మైనారిటీ నిరుద్యోగులకు ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీషు నేర్పించి ఉద్యోగ అవకాశం కలదు. ఉచితంగా హాస్టల్ 7702855999, 7382766511.

Beach view guest హౌస్‌నందు పనిచేయుటకు రూమ్‌బాయ్స్ & హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. వసతి + భోజనం, ఫ్రీ. Opp. Sea పెరల్, RK బీచ్. ✆ 8374463155, 9985034321.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్దుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్దులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

నర్సులు కావలెను. హైద్రాబాదుకు దగ్గర్లోని అందమైన వృద్ధాశ్రమానికి ANM (8వేలు), GNM (10 వేలు), BSC (13 వేలు) కావలెను. వసతి, భోజనం ఉచితం రిటైర్డ్ నర్సులు కూడా సంప్ర: ✆ 9010922214.

ఇంటిలో ఉండి ఇంటి, వంటపని చేయుటకు ఏబాదరబందీలేని సుమారు 40 సంఃలు వయస్సు ఆడపనిమనిషి కావలెను. జీతం+ఉచిత వసతి కల్పించబడును. Cont: 9848164188.

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10+2. జీ: 8K to 12K ✆ 7095285600 / 9010832600.

ప్రవేటు బ్యాంకు, ఫైనాన్స్ కంఃలలో పనిచేయుటకు 10th to MBA అటెండర్స్, క్యాషియర్స్, P.O., ABM, BM, సిస్టమ్ ఆపరేః, ఫీల్డ్‌స్టాఫ్. జీః: 12K to 35K for న్యూ ఫెయిర్ లింక్ మ్యాన్‌పవర్ సప్లై & కన్సల్టెన్సీ. ✆ 7032226195 / 8885494368.

MNC ఫార్మలేషన్ ఫార్మ కంఃలలో పనిచేయుటకు B.Sc., M.Sc., బి. ఫార్మ, M.ఫార్మసి (Q.C., Q.A., R & D, AR & D, ప్రొడక్షన్) సూపర్‌వైజర్స్, ఫైర్ & సేఫ్టీ, హెల్పర్స్ (ఫుడ్ + వసతి) జీ: 10K to 30K for న్యూఫెయిర్ లింక్ మ్యాన్‌పవర్ సప్లై & కన్సల్టెన్సీ. ✆ 8885494368 / 7036139196.

పవర్‌ప్లాంట్స్ కన్‌స్ట్రక్షన్ కంఃలలో పనిచేయుటకు ఐటిఐ, డిప్లమో, బి.టెక్ (ఆల్ ట్రేడ్స్) ఫైర్ & సేఫ్టీ, సూపర్‌వైజర్స్, MBA (Fin. & HR) (ఫుడ్+వసతి) జీ: 15K to 30K for న్యూ ఫెయిర్ లింక్ మ్యాన్‌పవర్ సప్లై & కన్సల్టెన్సీ. ✆ 7036139196, 7032226195.

సమతా హిందీ ప్రచారవిభాగ్‌కు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో DHOగా చేయుటకు ఇంటర్ ఆపైన అభ్యర్థులు 73826 44910కు SMS/ samatahindi.webplus.net ఆన్‌లైన్‌లో అప్లై చేయగలరు. జీ: 9 వేలు+.

(మిగతా 13వ పేజీలో)

కలుషిత ఆహారం... విద్యార్థినుల హాహాకారం

- మరో 10 మందికి అస్వస్థత
- రాజాం సామాజిక ఆసుపత్రికి పరుగులు తీసిన విద్యార్థినుల తల్లిదండ్రులు
- ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో శ్రీకాకుళం తరలింపు
- పాఠశాలకు సెలవు ప్రకటించిన జిల్లా అధికారులు





రాజాం సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

కస్తూర్బా పాఠశాల వంట గదులను పరిశీలిస్తున్న తహసీల్దార్ నర్సయ్య

జి.సిగడాం, రాజాం, న్యూస్‌టుడే: జి.సిగడాం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చోటుచేసుకున్న సంఘటన జిల్లా అంతటా చర్చనీయాంశగా మారింది. 21 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం తినడం ద్వారా అస్వస్థతకు గురైన విషయం తెలియడంతో శనివారం విద్యార్థినుల తల్లిదండ్రులు రాజాం సామాజిక ఆసుపత్రికి వెళ్లారు. విద్యార్థినుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 21 మంది విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు వారికి తెలిపారు. శనివారం ఉదయం మరో 10 మందికి వాంతులు, విరోచనాలు కావడంతో జి.సిగడాం ఆరోగ్య కేంద్రంలోను, రాజాం సామాజిక ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. ప్రస్తుతం 31 మంది రాజాం, జి.సిగడాం ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స పొందుతున్నారు. పావని అనే విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉండటంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతుంది. పరిస్థితి బాగోలేకపోవడంతో సెలవులు ప్రకటించాలన్న జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ నర్సయ్య, ఉప తహసీల్దార్ ప్రసాదరావు, ఆర్.వి.ఎం. పీవో త్రినాధ, మండల విద్యాశాఖాధికారి రవి విద్యార్థినుల తల్లిదండ్రులకు సమాచారం అందించి ఇంటికి పంపించేశారు. పాఠశాలలో పరిశుభ్రతపై తహసీల్దార్ నర్సయ్య, ఉప తహసీల్దార్ ప్రసాదరావు పరిశీలించారు.

పాఠశాలలో అసలేం జరిగింది: కస్తూర్బా పాఠశాలలో గత రెండు రోజులుగా పులిహోరను విద్యార్థినులకు అందించారని విద్యార్థినులు చెబుతున్నారు. అప్పటి నుంచి విరోచనాలు, వాంతులు కావడంతో స్థానిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించారని విద్యార్థినులు అంటున్నారు. పులిహోరలో కలుషిత పదార్థాలు కలవడమే ఈ పరిస్థితి కారణమని విద్యార్థినులు పేర్కొంటున్నారు.

ఇంటికి వెళ్లిన విద్యార్థినులకు వాంతులు, విరోచనలు : జి.సిగడాం కస్తూర్బా పాఠశాలలో 282 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో శనివారం వరకు 31 మంది విద్యార్థినులు వాంతులు, విరోచనాలకు గురికావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మధ్యాహ్నం మిగతా విద్యార్థినులను ఇళ్లకు పంపించాలన్న జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థినులను ఇళ్లకు పంపించగా సాయంత్రం కొంత మంది విద్యార్థినులకు వాంతులు, విరోచనాలు అవుతున్నట్లు మండలంలో కొన్ని గ్రామాల విద్యార్థినుల తల్లిదండ్రులు తెలిపారు. వీరిని రాజాం, పొందూరు ప్రైవేటు ఆసుపత్రులకు చికిత్స కోసం తరలిస్తున్నట్లు చెప్పారు.



రాజాం: విద్యార్థిని ఆరోగ్యంపై అడిగి తెలుసుకుంటున్న మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీవాణి

మంత్రి ఆరా : జి.సిగడాం కస్తూర్బా పాఠశాలలో జరిగిన సంఘటనకు సంబంధించి ఇంధనశాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు జిల్లా, మండల అధికారులతో మాట్లాడి సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మెరుగైన చికిత్స అందించాలని రాజాం సామాజిక ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. అలానే జి.సిగడాం ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కుమరాపు రవికుమార్, సవరయ్య, తెదేపా నాయకులు నక్క మురళి, తదితరులు ఆసుపత్రిలో ఉన్న విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా విద్యాలయంలో అస్వస్థతకు గురైన విద్యార్థినుల పరిస్థితిపై రాష్ట్రమహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాని శ్రీవాణి అధికారులను ఆరా తీశారు.

అందువల్లే విద్యార్థినులకు అస్వస్థత

జి.సిగడాం కస్తూర్బా విద్యాలయం విద్యార్థులు కలుషిత ఆహారం తినడం వల్లే అస్వస్థతకు గురయ్యారని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజాం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను శనివారం రాత్రి ఆమె పరామర్శించారు. సంఘటనకు కారణంపై ఆరా తీశారు.

అక్కులపేట 'జన్మభూమి'లో ఘర్షణ



అక్కులపేట జన్మభూమి కార్యక్రమంలో ఘర్షణ పడుతున్న తెదేపా, వైకాపా కార్యకర్తలు

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అక్కులపేట గ్రామంలో శనివారం అధికారులు నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఇద్దరు నాయకులు ఘర్షణ పడ్డారు. సభలో పాల్గొన్న గ్రామస్థులు, రైతులు అధికారులు చెప్పిన ప్రసంగాన్ని విన్నారు. స్వయంశక్తి సంఘాలకు పసుపు కుంకుమల పథకం కోసం వివరించారు. అంతా విన్న మహిళలు మాకు బాండ్లు ఎందుకు అందలేదని ప్రశ్నించడంతో తెదేపా నాయకులు గురుగుబెల్లి రమణ స్పందిస్తూ మహిళలను తెలుగుదేశం అన్ని విధాలా ఆదుకుంటుందని చెప్పడంతో వైకాపాకు చెందిన ఎంపీటీసీ సభ్యుడు గురుగుబెల్లి ప్రభాకర్ ఒక్కసారి లేచి అలా చెప్పడానికి నీవు ఎవరివని, అధికారులు మాత్రమే చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో వారిద్దరి మధ్య వాగ్వావాదం జరిగి ఘర్షణకు దారితీసింది. దీంతో ఇరువర్గాల వారు ఒక్కసారి లేచి ఒకరిపై ఒకరు కేకలు వేసుకున్నారు. దీంతో పోలీసులు రంగప్రవేశంతో ఘర్షణ సద్దుమణిగింది. అనంతరం అధికారులు గ్రామస్థులకు చంద్రన్న బీమా, చంద్రన్న సరకులు పంపిణీ చేసి పూర్తి చేసి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంతో తెదేపా నాయకురాలు బొడ్డేపల్లి మాధురి, మండల ప్రత్యేకాధికారిణి రాధతో పాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.




ప్రకృతి వ్యవసాయంలో భాగంగా అపరాలు సాగు చేస్తున్న మన్యం రైతులు

ప్రకృతి ఒడి.. ఫలితాల మడి!

- ప్రత్యేక సేద్యానికి పెరుగుతున్న ప్రాధాన్యం
- తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం
- ఆదర్శంగా నిలుస్తున్న మన్యం రైతులు

న్యూస్‌టుడే- సీతంపేట, వీరఘట్టం గ్రామీణం

వ్యవసాయాన్ని లాభసాటి చేయడంతో పాటు హాని తలపెట్టని ఆహార ఉత్పత్తుల తయారీకి తోడ్పడే ప్రకృతి వ్యవసాయం వైపు జిల్లా రైతులు మొగ్గు చూపుతున్నారు. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం (జడ్‌బీఎన్‌ఎఫ్) వైపు జిల్లాతో పాటు సీతంపేట మన్యం రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఏటేటా ఈ విధానంలో సాగు చేసే రైతుల సంఖ్య రెట్టింపైంది. గుంటూరు (అమరావతి)లో తొమ్మిది రోజుల పాటు ప్రకృతి సాగుపై ప్రకృతి సేద్యం ఆధునిక రూపకర్త సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లాకు చెందిన రైతులు, సీఆర్పీలు, సీఏలు, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇప్పటికే ప్రకృతి వ్యవసాయం చేస్తూ లాభాలు పొందిన రైతులు మిగతావారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వారిని చూసి మరికొంత మంది ఇదే విధానంలో సాగుకు ఉపక్రమిస్తున్నారు.



ప్రకృతి సేద్యం విధానంలో ఒక దేశవాళీ ఆవుతో 30 ఎకరాల్లో సాగు చేయవచ్చు. 10 శాతం నీరుతో పంట పండించవచ్చు. ప్రజారోగ్యాన్నిచ్చే నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందించవచ్చు.

- ప్రకృతి సేద్యం ఆధునిక రూపకర్త సుభాష్ పాలేకర్

జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ఇలా..

- **క్లస్టర్లు:** 26
- **గ్రామాలు:** 66
- **గత ఖరీఫ్‌లో లక్ష్యం:** సుమారు 15 వేల హెక్టార్లు
- **రైతులు:** 7500 మంది
- **గుంటూరులో శిక్షణకు వెళ్లినవారు:** సుమారు 390 మంది
- **ప్రకృతి సేద్యానికి అవసరమైన వస్తువులు:** దేశవాళీ ఆవు పేడ, మూత్రం, మరికొన్ని పదార్థాలతో కూడిన ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం
- **ఉపయోగం:** రైతులకు పెట్టుబడి చాలా తక్కువ కావడం. దీని ద్వారా పండే ఆహార పదార్థాలపై ఎలాంటి రసాయనిక ఎరువుల ప్రభావం ఉండదు. ఆరోగ్యానికి మేలు కలిగిస్తాయి.
- **అవసరం:** ప్రకృతి వ్యవసాయం చేయాలంటే పశువులు ఉండాలి. దేశవాళీ ఆవు ఉంటే మరీ మంచిది.

అంతర పంటలు సైతం

సీతంపేట మండలం కె.కొత్తగూడకు చెందిన సవర భాస్కరరావు అనే గిరిజన రైత ప్రకృతి వ్యవసాయ విధానంలో అంతర పంటలు పండిస్తున్నారు. తనకున్న సుమారు మూడెకరాల విస్తీర్ణంలో నేలపనస, పసుపు, ఉసిరికి, జీడి, సీతాఫలం తదితర పంటలను రెండేళ్లుగా పూర్తిగా ఈ విధానంలోనే సాగు చేస్తున్నారు. పెట్టుబడి తక్కువ కావడం వల్ల మేలు కలుగుతోందని ఆయన అంటున్నారు.



జీడిమామిడిలో అంతరపంటలు పండిస్తున్న భాస్కరరావు

మంచి ఆదాయం

సీతంపేట మండలం నౌగూడకు చెందిన సవర ఆనందరావు గత ఖరీఫ్‌లో గులిరాగి పద్ధతిలో ఎకరన్నర విస్తీర్ణంలో రాగులు పండించారు. 13 క్వింటాళ్ల వరకు దిగుబడులు సాధించారు. కేవలం రూ. అయిదు వేల పెట్టుబడి పెట్టానని, పెట్టుబడి పోనూ సుమారు రూ. 25 వేల ఆదాయం పొందినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం మరో మూడెకరాల్లో ఇదే విధానంలో సాగు చేస్తున్నారు. కూరగాయలు 0.75 సెంట్లలో, జీడిమామిడి నాలుగు ఎకరాల్లో పండిస్తున్నారు. గిరిజనులకు పాడి ఆవులు రుణంపై అందిస్తే మరింత మేలు కలుగుతుందని ఆనందరావు అంటున్నారు.




ద్రవ జీవామృతాలు తయారు చేస్తున్న ఆనందరావు

వీరఘట్టం మండలంలో..



వీరఘట్టం మండలం చిదిమి గ్రామానికి చెందిన బి.గౌరీశ్వరరావు అనే రైతు గత ఖరీఫ్‌లో 90 సెంట్ల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేశారు. రూ. నాలుగు వేల పెట్టుబడి పెట్టారు. 28 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇదే మండలం కంబర గ్రామానికి చెందిన ఎం.రఘురాములునాయుడు 2 ఎకరాల 50 సెంట్లలో వరి పండించారు. రూ. పది వేల పెట్టుబడి పెట్టారు. 70 బస్తాల దిగుబడి సాధించారు.

ప్రాధాన్యం మరింత పెరిగింది



గతంతో పోల్చితే ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం మరింత పెరిగింది. ఈ విధానం అవలంబిస్తున్న రైతులు ఏటా పెరుగుతున్నారు. పెట్టుబడి స్వల్పం, ఆదాయం రెట్టింపు స్థాయిలో రావడంతో పాటు తిండి గింజలకు సంబంధించి ఎలాంటి హాని ఈ విధానంలో పండించే పంటలు చేయకపోవడంతో అంతా ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండించే పంటలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది.

-బి.రాజగోపాల్, సహాయ సంచాలకులు (ఏడీ), వ్యవసాయ శాఖ, పాలకొండ

చలి దుప్పట్లో.. ఎన్ని ఇక్కట్లో..

- ఆసుపత్రుల్లో రోగుల సహాయకుల గజగజ
- పలు చోట్ల వరండాలే దిక్కు

న్యూస్‌టుడే పరిశీలన

న్యూస్‌టుడే, గుజరాతీపేట (శ్రీకాకుళం)

చలి పంజా విసురుతోంది. ఇటీవలి కాలంలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. ఇంట్లో తలుపులన్నీ మూసుకున్నవారూ వణికిపోతున్నారు. మరి ఆసుపత్రుల్లో.. రోగులకు సహాయంగా వచ్చినవారి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. కిటికీలు మూతపడని వార్డుల్లో.. చలిగాలుల మధ్య వారూ అస్వస్థతకు గురయ్యే పరిస్థితి జిల్లాలోని చాలా ఆసుపత్రుల్లో నెలకొని ఉంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో.. ప్రధానంగా రిమ్స్ సర్వజన ఆసుపత్రి, 18 సామాజిక ఆసుపత్రులు, టెక్కలి, పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రుల్లో రోగులకు సహాయకులుగా ఉంటున్నవారి పరిస్థితి రాత్రివేళ దయనీయంగా ఉంటోంది. సీతంపేట, పాతపట్నం, కొత్తూరు సామాజిక ఆసుపత్రుల్లో మాత్రం గదులు ఉన్నాయి. మిగతా 15 ఆసుపత్రుల్లో లేవు. ఆసుపత్రి అధికారులు కనీసం వీరి కోసం కొన్ని గదులు కేటాయించడం చేయడం లేదు. ఫలితంగా ఆసుపత్రుల్లోని వరండాల్లో.. సమీపంలోని అరుగులపై నిద్రించాల్సిన దైన్యం నెలకొంది.

వార్డుల్లోకి అనుమతిస్తున్నాం : శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని రోగుల సహాయకులు కోరితే వార్డుల్లో నిద్రించడానికి అవకాశం కల్పిస్తున్నాం. అయితే ప్రత్యేకించి వీరికి గదులు ఏమీ లేవు. ఈ విషయంపై ఆలోచన చేయాల్సి ఉంది. మా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతాం.

-డాక్టర్ బొడ్డేపల్లి సూర్యారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి

రోగితో పాటే..



ఒకే మంచంపై రోగితో పాటు నిద్రించిన బంధువు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సమీపంలోనే చెరువు ఉండటం, అంతా బహిరంగ ప్రదేశం కావడంతో చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటోంది. కొత్త భవనం నిర్మాణ దశలో ఉండటంతో, ఇరుకు భవనంలోనే ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. భవనం వెలుపల ముళ్ల పొదలు ఉండటంతో కిటికీల తలుపులు తెరచి ఉండి, రోగులను చలిగాలులు ఇబ్బంది పెడుతున్నాయి.

దోమల రొద.. దుర్గంధం మధ్య..

గుజరాతీపేట (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని 550 పడకల రాజీవ్‌గాంధీ సర్వజన ఆసుపత్రిలో ఇన్‌పేషంట్లుగా సుమారు 300 మంది ఉంటారు. వీరందరికీ సహాయంగా ఒకరిద్దరు ఉంటుంటారు. రోజంతానే బాగానే ఉంటుంది. రాత్రి వస్తోందంటే వీరి గుండెల్లో గుబులు పుడుతుంది. వార్డుల్లో ఉన్న తమవారిని విడిచిపెట్టి ఎక్కడెక్కడో నిద్రిస్తూ తెల్లారేంతవరకు గడపాల్సిందే. ఇంత పెద్ద ఆసుపత్రిలో రోగుల సహాయకులను పట్టించుకునేవారు ఉండరు. ప్రసూతి విభాగంలో ఒక షెడ్డు నిర్మించారు. ఇక్కడే గర్భిణులకు, బాలింతలకు సహాయంగా ఉండేవారు ముసుగువేసుకుని నిద్రించాల్సిన పరిస్థితి. పక్కన స్థలం అపరిశుభ్రంగా ఉండటంతో పాటు దుర్గంధం వెదజల్లుతుంటుంది. దోమలు స్వైరవిహారం చేస్తుంటాయి. రిమ్స్‌లోని మిగతా విభాగాల్లో సైతం ఆయా అంతస్తుల్లోని వరండాల్లోనే రోగుల సహాయకులు నిద్రిస్తున్నారు.



రిమ్స్‌లోని బాలింతల వార్డులో సహాయకులు వేచిఉండే షెడ్డు


ఇటు వణుకు.. అటు ఉక్కపోత..

నరసన్నపేట, న్యూస్‌టుడే: నరసన్నపేట ప్రభుత్వాసుపత్రిలో ఒక వైపు చలి.. మరో వైపు ఉక్కబోతతో నవజాత శిశువులు, తల్లులు తల్లడిల్లుతున్నారు. రాష్ట్రంలో అత్యధిక ప్రసవాలు జరిగే ఆసుపత్రిగా గుర్తింపు పొందిన సామాజిక ఆసుపత్రిలో ప్రతిరోజు 10 మంది వరకు ప్రసవిస్తుండగా, ప్రస్తుతం ఆసుపత్రిలో 50 మంది నవజాత శిశువులు, మరో 50 మంది తల్లులు ఉన్నారు. ఆసుపత్రిలో తల్లులు, పిల్లలకే స్థలాభావం ఉండగా.. బంధువులు ఆరుబయట వరండాల్లో చలిలో విలవిల్లాడుతున్నారు. ఈ విషయమై సీహెచ్‌సీ సూపరెండెంట్ డాక్టర్ ఎన్.పద్మావతిని సంప్రదించగా.. శాశ్వత భవనాలు లేకపోవడం వల్లే ఈ సమస్య నెలకొందని తెలిపారు.



నరసన్నపేట ఆసుపత్రిలో ఉక్కబోత కారణంగా కాగితపు అట్టతో విసురుతున్న దృశ్యం

ఇంటి నుంచి దుప్పట్లు



పలాస ఆసుపత్రిలో దుప్పట్లు కప్పుకొని ఉన్న రోగులు

పలాస, న్యూస్‌టుడే: పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో గదుల్లో ఉండే కిటికీలు పనిచేయకపోవటంతో గాలి లోపలకు వస్తుండటంతో రోగులు వారి బంధువులు ఇంటి నుంచి దుప్పట్లు, శాలువాలు తెచ్చుకుని కప్పుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

వరండాపైనే మంచాలు

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట సామాజిక ఆసుపత్రిలో వసతి సమస్య కారణంగా వరండాపైనే రెండు వార్డులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ఇక్కడ ఉండే రోగులతో పాటు బాలింతల బంధువులు, శస్త్రచికిత్స నిర్వహించుకునే రోగుల బంధువులు రాత్రిపూట వరండాపైనే నిద్రించాల్సి వస్తోంది. వరండాలో చలిగాలి తీవ్రంగా వీచే అవకాశం ఉండడంతో ఆసుపత్రిలో రోగి ఉన్నంత కాలం తాము నిద్రలేని రాత్రులతో గడపాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డులకు సంబంధించి కిటికీలు కూడా మూసేందుకు అవకాశం లేని పరిస్థితి ఉంది. ఇక్కడ రాత్రిపూట 30 మంది వరకు ఇన్‌పేషెంట్లతో పాటు మరో 30, 40 మంది సహాయకులు, బంధువులు ప్రతిరోజూ ఉంటారు. డయాలసిస్ కేంద్రం, చిన్నపిల్లల ప్రత్యేక కేంద్రం ఏర్పాటుతో ఇక్కడ మిగిలిన వార్డుల నిర్వహణకు వసతి ఇబ్బందికరంగా మారింది. దీంతో వరండాపైనే మంచాలు వేయక తప్పడం లేదు. ఆసుపత్రి అభివృద్ధికి రూ. 60 లక్షల నిధులు మంజూరయ్యాయని.. త్వరలో పనులు ప్రారంభిస్తామని.. వసతి, ఇతర సమస్యలు పరిష్కారమవుతాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు.



సోంపేట ఆసుపత్రిలోని వార్డుల్లో కిటికీల పరిస్థితి ఇదీ..

మూసుకోని కిటికీల తలుపులు



చలికి అల్లాడుతున్న రోగుల బంధువులు, రోగి

మందస, న్యూస్‌టుడే: హరిపురం సామాజిక ఆసుపత్రిలో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. సోంపేట మండలం తాళపద్రకు చెందిన శీర ధనలక్ష్మి అధిక రక్తపోటు, మధుమేహంతో బాధపడుతూ శుక్రవారం ఆసుపత్రిలో చేరారు. ఆమెకు సమకూర్చిన గది కిటికీల తలుపులు పడకపోవడం.. మంచు తీవ్రంగా పడుతుండడంతో ఎముకలు కొరికే చలిలో రాత్రంతా వణికిపోవాల్సి వస్తోందని ఆమెకు తోడుగా వచ్చినవారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆసుపత్రి మరమ్మతులు జరుగుతున్నాయని.. కిటికీలను బాగు చేయిస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎ.కృష్ణారావు తెలిపారు.

రాత్రయితే యాతనే..




అత్యవసర విభాగంలో రోగి పక్కనే తువ్వాలు కప్పుకున్న మహిళ

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి వైద్యవిధాన పరిషత్తు 110 పడకల ప్రాంతీయాస్పత్రిలో అత్యవసర విభాగంలో ఆరు మంచాలు ఉండగా, గది కిటికీలకు తలుపులు, అద్దాలు లేక నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఇక్కడ రోగులకు కేటాయించిన దుప్పట్లను సిబ్బంది సమకూర్చకపోతుండటంతో ఇంటినుంచే తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. ప్రసూతి విభాగంలో బాలింతల మంచాల పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో సహాయకులు రాత్రివేళ నిద్రపోతున్నారు.

కటిక నేలే గతి!

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ ప్రాంతీయాసుపత్రిలో రోగుల సహాయకులు కటిక నేలపైనే పడుకోవాల్సిన పరిస్థితి ఉంది. రెండేళ్లు పూర్తయినా ఆసుపత్రి భవనాల ఆధునికీకరణ పూర్తికాలేదు. దీంతో పూర్తిస్థాయిలో కిటికీలు లేవు. ప్రత్యామ్నాయ చర్యలు చేపడతామని ఆసుపత్రి పర్యవేక్షకులు భాస్కరరావు తెలిపారు.



కిటికీలకు తలుపులు, అద్దాలు లేకపోవడంతో అవస్థలు

బడి పండగకు నిధులు

- పాఠశాలల్లో వార్షికోత్సవాలకు కేటాయింపులు
- విద్యార్థుల సంఖ్య ఆధారంగా జమ



లావేరు మండలం గుర్రాలలెం ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవం (దాచిన చిత్రం)

న్యూస్‌టుడే- కలెక్టరేట్ (శ్రీకాకుళం)

ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పాఠశాల వార్షికోత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సర్వశిక్షా అభియాన్ ద్వారా పాఠశాలలకు నిధులను కేటాయించనున్నారు. సర్కారు బడుల్లో విద్యా సంవత్సరం ముగింపు దశలో వార్షికోత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. జిల్లాలోని పాఠశాలల వారీగా నిధులను మంజూరు చేసేందుకు అధికారులకు ఆదేశాలు కూడా వచ్చాయి.

వివిధ రకాల పోటీలు

ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాల్సి ఉంది. క్రీడలు, వ్యాసరచన, వక్తృత్వం తదితర పోటీలు నిర్వహించి.. విజేతలకు వార్షికోత్సవం నాడు బహుమతులను అందజేయనున్నారు. వార్షికోత్సవానికి గ్రామ పెద్దలు, ప్రముఖులు, పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలి. 'బడి రుణం తీర్చుకుందాం' కార్యక్రమంపై పూర్వ విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, పాఠశాల అభివృద్ధి కోసం నిధులను ఇచ్చేలా ప్రోత్సహించాలి.

అన్ని పాఠశాలల్లో.. : జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పాఠశాలల వార్షికోత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం రెండేళ్లుగా నిధులను కేటాయిస్తూ వస్తోంది. ఒక్కో పాఠశాలకు విద్యార్థుల సంఖ్యను ఆధారంగా నిధులను ప్రభుత్వం కేటాయిస్తోంది. 100 మందిలోపు విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలకు రూ. 800 చొప్పున, వంద మందికి పైగా విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలకు రూ. 1000 చొప్పున కేటాయించారు. 100 మంది లోపు విద్యార్థులున్న ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ. 1000 చొప్పున, వంద మందికి పైగా విద్యార్థులున్న పాఠశాలలకు రూ. 1200 చొప్పున చెల్లిస్తారు. ఉన్నత పాఠశాలలకు నిరుడు రూ. 2000 చొప్పున నిధులు కేటాయించారు. ఈ ఏడాది ఇంకా మార్గదర్శకాలు రాలేదు.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం..



వార్షికోత్సవాలకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠశాలల వార్షికోత్సవానికి నిధుల కేటాయింపునకు చర్యలు చేపడుతున్నాం. మండల విద్యాశాఖాధికారులు, ఉప విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు కూడా తమ స్థాయిలో తగిన చర్యలు చేపట్టాలి. వార్షికోత్సవాల్లో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించాలి.

-ఎస్.త్రినాథరావు, పీవో, సర్వశిక్షా అభియాన్

మొత్తం పాఠశాలలు	ప్రాథమిక పాఠశాలలు	ప్రాథమికోన్నత పాఠశాలలు	ఉన్నత పాఠశాలలు
3308	2263	569	476



35 సంవత్సరాలకు పైబడిన విభాగంలో మహిళల పరుగు

కుర్రకారుకు తీసిపోరు!

- మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో వెటరన్ క్రీడాకారుల రాణింపు
- వివిధ క్రీడాంశాల్లో నైపుణ్య ప్రదర్శన

వారి ముఖంలో ముడతలు.. కానీ కళ్లలో కాంతులు.. వయసులో పెద్దవారైనా యువకులకు ఏమాత్రం తీసిపోరు.. అది పరుగు కావచ్చు.. గెంతడం కావచ్చు.. విసరడం కావచ్చు.. ఎందులోనైనా వారి ఆత్మవిశ్వాసం ముందు అందరూ దిగదుడుపే! శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో క్రీడాకారులు చూపిస్తున్న సత్తా అందర్నీ ఆకట్టుకుంటోంది. అందరిలో వారిని ప్రత్యేకంగా నిలుపుతోంది. శనివారం నిర్వహించిన వివిధ పోటీల్లో తలపడిన క్రీడాకారులు సమధికోత్సాహంతో పాల్గొని ప్రతిభ కనబర్చారు.

చిత్రాలు: దుర్గాప్రసాద్

-న్యూస్‌టుడే, శ్రీకాకుళం క్రీడలు



60 సంవత్సరాలకు పైబడిన వయసు వారికి డిస్కస్‌త్రో పోటీ



హర్డిల్స్‌ను దాటుతూ..



పోల్‌వాల్ట్‌లో పాల్గొన్న డీఎస్‌డీవో శ్రీనివాస్‌కుమార్



70 సంవత్సరాల పైబడిన విభాగంలో పరుగులో పాల్గొన్న క్రీడాకారులు



అలసిన వేళ.. 'ఐస్'తో ఉపశమనమిలా..



పురుషుల పరుగుపందెం

అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో అడవుల్లో నిప్పంటుకుని అడవులు దగ్ధం కావటంతో పాటు వన్య ప్రాణులు చనిపోయే ప్రమాదం ఉన్నందున నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులను అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ పి.మల్లికార్జునరావు ఆదేశించారు. శ్రీకాకుళంలోని జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఉత్తరాంధ్ర అటవీశాఖ అధికారులతో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల అక్రమణలపాలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, అటవీ భూముల ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలప అక్రమ రవాణాను నివారించాలన్నారు. ఏనుగులు, వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెంపొందేలా, అడవుల్లోకి స్థానికులు వెళ్లకుండా నివారించేందుకు వీలుగా కందకాలు నిర్మించాలన్నారు. ఉపాధిహామీ పథకం నిధులు సద్వినియోగం చేసుకుని ఆ నిధులతో నిబంధనల మేరకు పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు, రహదారుల పక్కన మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో టెరిటోరియల్, సామాజిక అటవీ శాఖ విభాగాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పనుల గురించి డీఎఫ్‌వోలు సి. హెచ్. శాంతిస్వరూప్, బి. ధనుంజరావులను అడిగితెలుసుకున్నారు. సమావేశంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు విశాఖపట్నం రాహుల్‌పాండేతో పాటు విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు చెందిన అటవీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి ఆలయాన్ని అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ పి. మల్లికార్జునరావు సందర్శించి పూజలు నిర్వహించారు.

ఆదిత్యునికి విరాళాలు


విరాళం అందిస్తున్న దాతలు

అరసవల్లి, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణస్వామి వారికి నగరానికి చెందిన సకలాభక్తుల మల్లికార్జునరావు దంపతులు, రామ్మోహనరావు దంపతులు రూ. లక్ష చొప్పున విరాళాలను అందజేశారు. శనివారం ఆలయ అనివెట్టి మండపంలో ఈవో శ్యామలాదేవికి వీటిని అందించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవి (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

ఎస్‌వీబీసీ: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి టీవీ: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

స్టార్ మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

హెచ్‌బీఓ: **ఉదయం:** 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్మ్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 త్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నాక్స్: ది గ్రేటర్ గుడ్.

స్టార్ మూవీస్: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హాజెల్, 11-08 ప్రెడేటర్.

సోనీ పిక్స్: **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

మల్లెలో అధిక దిగుబడికి చర్యలు

మల్లె పూలలో నాణ్యమైన దిగుబడి రావాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానశాఖ విశ్రాంత సంయుక్త సంచాలకుడు వేంపల్లి లక్ష్మిరెడ్డి సూచించారు.



కొమ్మ కత్తిరింపులు: పూలు పూసే రెమ్మల (కొమ్మలు)ను ఎక్కువ సంఖ్యలో పొందేందుకు, తద్వారా అధిక పూల దిగుబడి పొందేందుకు కొమ్మల కత్తిరింపులు తప్పక చేయాలి. కత్తిరింపులు చేసే ముందు మల్లె తోటలకు నవంబరు నుంచి నీరు పారించకుండా మొక్కలను నీటిఎద్దడికి గురి చేసి, వాడబెట్టి ఆకులు రాలే విధంగా చేయాలి. లీటరు నీటికి 3 గ్రాముల పెంటాక్లోరిఫినాల్ లేదా 3 గ్రాములు పొటాషియం అయొడైడ్ మొక్కలపై పిచికారి చేస్తే ఆకులు రాలతాయి. జనవరి మొదటి పక్షం నుంచి ఐదేళ్ల వయస్సు లోపు ఉన్న మల్లె తోటల్లో కొమ్మలను భూమి నుంచి రెండు అడుగులు ఉంచి మిగిలిన భాగాన్ని కత్తిరించాలి.

తవ్వకాలు: కొమ్మల కత్తిరింపులు చేసిన తరువాత తేలికపాటి తడినిచ్చి నేల మెత్తబడేలా చేయాలి. భూమి ఆరిన తరువాత మొక్కల చుట్టూ 30 సెం.మీ. వదిలి నేలను 15 సెం.మీ. లోతుకు తవ్వి వారం రోజులు ఎండనివ్వాలి. తేలిక తడి ఇచ్చి తేమ ఆరిన వెంటనే చెట్ల వరుసల మధ్యలో దున్ని కూడా కలుపు పోయేటట్లు చేయవచ్చు. పూలు పూసినప్పటి నుంచి పూల కోతలు ముగింపు వరకు కనీసం నాలుగైదుసార్లు తవ్వకాలు చేయాలి.

ఎరువులు: అవసరాన్ని మించి ఎరువులు ముఖ్యంగా నత్రజని ఎరువులు వేస్తే శాఖీయ పెరుగుదల ఎక్కువై పూల దిగుబడి తగ్గుతుంది. కత్తిరింపులు చేసిన తరువాత చేసే మొదటి తవ్వకం అయ్యాక వారం రోజులకు ఒక్కో చెట్టుకు 10కిలోల పశువులఎరువు, 500 గ్రాములు వేప లేదా ఆముదం పిండి, 200 గ్రాములు అమ్మోనియంసల్ఫేట్, 200 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 75 గ్రాములు మ్యూరేట్‌ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో మూసి వెంటనే నీటి తడివ్వాలి. ఒక దఫా పూసిన పూలను 10 రోజుల వరకు కోయాల్సి ఉంటుంది. ఇలా కోయడం పూర్తయిన తరువాత 10 రోజులు నీరు పారించకుండా కొద్దిగా వాడబెట్టి, తవ్వి చెట్టుకు 100 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 100గ్రా. అమ్మోనియంసల్ఫేట్, 50 గ్రాములు మ్యూరేట్ ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో కప్పి నీరు పారించాలి. ఈ విధంగా పూత దిగుబడి ఆగిపోయే లోపల నాలుగు సార్లు రసాయన ఎరువులు వేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
   ఎ) అల్లూవియల్ సమూహం
   బి) లాటరైట్ సమూహం
   సి) చెర్నోజెమ్ సమూహం
   డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి
2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
   ఎ) అరటి బి) కనకాంబరం
   సి) ద్రాక్ష - కార్నేషన్
   డి) మామిడి, పనస, సపోట
3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
   ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు
4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
   ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో
   సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు
   డి) ఏప్రిల్ మాసం
5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా - గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
   ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు
   బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటి పక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి
6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
   ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి
   సి) ప్రక్క కొమ్మలు వస్తాయి
   డి) ఆకులు తెల్లగా మారిపోతాయి
7. ఖరీఫ్‌సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైనసమయం ఏది?
   ఎ) మే-జూన్ మొదటి వారము
   బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు
   సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు
8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి –4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ –632) అనునవి ఏ పంట రకాలు?
   ఎ) సంకర వరి బి) సంకర పత్తి
   సి) గోగు డి) జనుము

సమాధానాలు:
1) సి 2) సి 3) ఎ 4) డి 5) ఎ 6) ఎ 7) సి 8) డి

–కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

పసివాళ్ల ఆరోగ్యమే పరమావధి



చర్చిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ తిరుపతిరావు

(మొదటిపేజీ తరువాయి) పరంగా సరైన ప్రచారం లేకపోవడం, వ్యాధి నిరోధక టీకాలు వేయించడంలో తగినంత అవగాహన లేకపోవడంతో తల్లిదండ్రులు ఒకటి రెండు టీకాలు వేయించి అక్కడి నుంచి విస్మరిస్తున్నారు. దీనివలన శత శాతం లక్ష్యం నెరవేరకపోవడంతో ఎంతో మంది చిన్నారులు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే పిల్లలు పెద్ద వాళ్లవుతున్నా కోరింతదగ్గు, జలుబు, గవదబిల్లలు, ఆస్మా, పోలియో, డయేరియా, న్యూమోనియా, తదితర వ్యాధులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్నప్పటికీ నిర్దేశిత వయస్సులో తగిన టీకాలు అందుకే పిల్లల్లో ఎదుగుదల లేకపోవడం, నిస్సత్తువుగా ఉండటం తదితర లక్షణాలు కనిపిస్తున్నాయి. ఇదే ప్రైవేటు ఆసుపత్రుల్లో అయితే బూస్టర్ డోసుల పేరుతో రూ.వేలల్లో సొమ్ములు వసూలు చేస్తున్నారు. నిరుపేదలైన తల్లిదండ్రులు ఇటువంటి టీకాలు వేయించలేక సతమతం అవుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన టీకాలు క్రమం తప్పకుండా వేయిస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బగాది జగన్నాధరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

జిల్లాలో కార్యక్రమం ఇలా... ప్రభుత్వ ఆదేశం మేరకు జిల్లాలో మూడు నెలలు వరుసగా వేయనున్న వ్యాధి నిరోధక టీకాల షెడ్యూలు శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సనపల తిరుపతిరావు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బగాది జగన్నాధరావు, ఆర్‌బీఎస్‌కే జిల్లా సమన్వయాధికారి డాక్టర్ మెండ ప్రవీణ్, ఇన్‌ఛార్జి మలేరియా నివారణ అధికారి శివప్రసాద్ తదితరులు పూర్తి చేసి అందరు వైద్యాధికారులకు సమాచారం పంపించారు.

టీకాలు వేసే తేదీలు: జనవరి నెలలో 8, 11, 12, ఫిబ్రవరి నెలలో 15, 16, 19, మార్చిలో 26, 27, 29.

చిన్నారులకు వేయాల్సిన వ్యాధి నిరోధక టీకాలు ఇవే

వయస్సు	టీకాలు
పుట్టినపుడు	బి.సి.జి, ఒ.పి.వి., హెపటైటీస్ బీ
ఆరు వారాలు	పెంటావాలెంట్, ఐ.పి.వి, రోటావైరస్, ఒ.పి.పి.
10 వారాలు	రోటావైరస్, పెంటావాలెంట్, ఒ.పి.వి.
14 వారాలు	ఒ.పి.వి,. పెంటావాలెంట్, ఐ.వి.పి, రోటావైరస్
9 నుంచి 12 నెలలు	మీజిల్స్ రూబెల్లా (ఎం.ఆర్) వ్యాక్సిన్, విటమిన్ ఏ ద్రావణం
16నుంచి 24 నెలలు	డి.పి.టి, మీజిల్స్ రూబెల్లా, ఒ.పి.పి
అయిదేళ్ల పిల్లలకు	డి.పి.టి, ఒ.పి.వి,
10, 16 ఏళ్ల పిల్లలకు	టి.టి. ఇంజక్షన్

తల్లిదండ్రులు సహకరించాలి... ప్రభుత్వ ఆదేశం ప్రకారం శతశాతం వ్యాధినిరోధక టీకాలు వేయటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నాం. జిల్లాలోని అందరు వైద్యాధికారులు, ఎ.ఎన్.ఎం.లు, అంగన్‌వాడీలను ఆదేశించాం. ఆయా తేదీల్లో తల్లిదండ్రులు, సబ్ సెంటర్, అంగన్వాడీ కేంద్రం, ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాల వద్దకు తమ పిల్లలను తీసుకువెళ్లి గతంలో ఏ ఏ వ్యాధినిరోధక టీకాలు వేయించలేకపోయారో వివరించి వేయించుకోవచ్చు. వీలైనంత వరకు బిడ్డ జనన సయంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇచ్చే షెడ్యూలు పట్టిక తీసుకువెళ్లి చూపిస్తే ఎ.ఎన్.ఎం.లు విచారించి ఎంత వయస్సు, వేయాల్సిన టీకాలు, వేయించిన టీకాలు గుర్తించి వేయకపోయినవి వేస్తారు. ఈ అవకాశం తల్లిదండ్రులు వినియోగించుకుని ఆరోగ్యవంతమైన సమాజం కోసం సహకరించాలి.

– డాక్టర్ సనపల తిరుపతిరావు, డీఎంహెచ్‌ఓ

నాటి అక్రమానికి సక్రమ ముసుగు

(మొదటిపేజీ తరువాయి) పాతిక మిల్లులకు సంబంధించి చౌకబియ్యాన్ని కొనుగోలు చేసి.. ఆ మిల్లుల తరపున 'కస్టమ్ మిల్లింగ్ రైస్' (సీఎమ్మార్)గా గిడ్డంగులకు సరఫరా చేస్తున్నట్లు ప్రధాన ఆరోపణలు వచ్చాయి. ఇతర మిల్లుకు సంబంధించి విలాసా (మిల్లుపేరు, చిరునామా) సంచుల్లోనే బియ్యాన్ని నింపినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. జిల్లాలో ఇంకా ఇలాంటి మిల్లులు మరో అయిదు వరకు ఉన్నాయి. ఇంతగా వేళ్లూనుకుపోయిన అక్రమాలను అరికట్టాలంటే.. అధికారులు కూకటివేళ్లతో పెకలించేందుకు సంసిద్ధులు కావాలనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

ఏం చేయాలి..?

చౌకబియ్యం అని నిర్ధరణ అయితే సదరు మిల్లరుపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలి. ఆవరణలో ఒక రవాణా వాహనం, రెండు ఆటోలు పట్టుబడ్డాయి. ఆ డ్రైవర్లు చౌకబియ్యాన్ని తెచ్చినట్లు అంగీకరించారు. ఆ మూడు వాహనాలను సీజ్ చేశారు. వాస్తవానికి వారు ఎక్కడ కొనుగోలు చేశారు.. ఏయే చౌక దుకాణాల నుంచి తెచ్చారో వివరాలు ఆరా తీయాలి. అంటే.. ఆ బియ్యాన్ని పేదలకు ఇవ్వకనే.. ఇచ్చినట్లు నమోదు చేశారనే కదా. ఆ లెక్కలను బయటకు తీయాలి. అక్రమాలకు పాల్పడిన చౌక దుకాణాలపై చర్యలు తీసుకోవాలి. ఆ మిల్లును శాశ్వతంగా సీఎమ్మార్ నుంచి తొలగించాలి. ఇవేమి లేకుండానే అధికారులు మిల్లుకు కొమ్ము కాశారని...దీని వెనక భారీగా సొమ్ములు మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అన్నివిధాలా కొందరు అధికారులు సహాయ సహకారాలు అందించినట్లు జరిగిన పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి.

నాలుగోవంతు ధర..

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి.. ఆ ధాన్యాన్ని చౌక దుకాణాలకు తరలించే వారకు లెక్కేసుకుంటే.. క్వింటాలు బియ్యం ప్రస్తుతం రూ.3,175లు. అలాంటిది వేలంలో కేవలం 836లకు ఇచ్చేశారంటే.. ఇందులోనే మిల్లరుకు మద్దతుగా నిలిచినట్లు భావిస్తున్నారు. వేలంలో అతని సంబంధీకులే పాల్గొనేట్లు చేసి.. వేలం ఖరారు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపుగా రూ.2.74 లక్షలు ప్రభుత్వానికి నష్టాన్ని చేకూర్చినట్లు భావిస్తున్నారు.

నిర్దిష్ట ప్రామాణికాలు లేకనే...

అధికారులు చెప్పే భాష్యం వేరేలా ఉంది. వాస్తవానికి చౌక బియ్యం అని తెలిసినప్పటికీ.. ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు అధికారులు విశ్లేషిస్తున్నారు. 'పట్టుబడిన బియ్యాన్ని చౌక బియ్యంగా నిర్ధరించేందుకు భారత ఆహార సంస్థ వద్ద గానీ.. పౌరసరఫరాల సంస్థ, శాఖల వద్దగానీ ఎలాంటి ప్రామాణికాలు లేవు. ఒకవేళ నిర్ధరించగలిగితే సదరు మిల్లరుపై కఠినంగానే చర్యలు తీసుకునేవాళ్లం. మరో విషయం ఏమంటే.. సదరు మిల్లరు తన మిల్లులో దాచిపెట్టిన బియ్యం మొత్తం ప్రభుత్వానికి సీఎమ్మార్‌గా జమ చేసేందుకే అని వివరణ ఇచ్చారు.. మేమేం చేయగలం..'అని ఉన్నతస్థాయి అధికారి ఒకరు నిస్సహాయతను వ్యక్తం చేశారు.

కథ అడ్డం తిరిగింది..!

నాలుగు మాసాలు గడిచే సరికే కథ అడ్డం తిరిగింది. అప్పుడు సీజ్ చేసిన బియ్యాన్ని 48.75 టన్నులుగా నిర్ధరించారు. ఈ లెక్కలను తప్పు పట్టాల్సిన అవసరం లేదు. అప్పటికప్పుడు లెక్కించి చెప్పిన దానికి.. తరవాత తీరిగ్గా లెక్కేసి దానికీ తేడాలు ఉండటం సహజమే. . కాదనలేము. అందులో 37.02 టన్నుల బియ్యాన్ని ఆ మిల్లు ఇవ్వాల్సిన సీఎమ్మార్ బకాయిలకు జమ చేశారు. ఇక మిగిలిన 11.73 మెట్రిక్‌టన్నుల బియ్యాన్ని డిసెంబరులో బహిరంగ వేలం వేయించారు. ముగ్గురు వేలంలో పాల్గొన్నారు. క్వింటాలు కేవలం రూ.836లకు ఎక్కువగా పాడారంటూ ఒకరికి వేలం ఖరారు చేశారు. అందువల్ల రూ.98,064ల మొత్తానికి సదరు మిల్లరు డీడీ జమ చేశారు కూడా. ఇందులో 75 శాతాన్ని అంటే.. రూ.73,550లు జరిమానాగా ప్రభుత్వానికి జమ చేయాల్సి ఉంది. మిగిలిన మొత్తాన్ని అక్రమంగా నిల్వలు దాచిపెట్టిన మిల్లరుకే చెల్లించేలా జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. పట్టుబడిన మూడు వాహనాలను అప్పుడే బ్యాంకు గ్యారంటీలు తీసుకుని విడిచి పెట్టేశారు. తాజాగా మిల్లరుపై జరిమానా వేసిన క్రమంలో ఆయా వాహనాలకు కూడా జరిమానా విధించారు.

ఏ తప్పూ చేయకపోతే..

అసలు ఏతప్పూ చేయకపోతే ఆ మిల్లరుకు ఎందుకు జరిమానా విధించినట్లు..? ఇన్నాళ్లూ ఎందుకు మిల్లును సీజ్ చేసి ఉంచినట్లు..? వాహనాలకూ ఎందుకు జరిమానా విధించినట్లు..? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలుగానే మిగిలిపోయాయి

ఏదొకటి తేల్చకపోతే..

ఏదొకటి తేల్చుకోవాల్సిన అవసరం మిల్లరుకు ఉంది. ప్రస్తుతం సీజన్ మొత్తం మిల్లింగుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. అందువల్ల నష్టపోయేది కూడా వారే. ఈ క్రమంలోనే ఉన్నతస్థాయిలో పలుకుబడిని ఉపయోగించి ఈ గండం నుంచి బయటపడినట్లు సమాచారం. అందుకే ఈ సీజన్‌లో బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తే సీఎమ్మార్ పరిధిలోకి చేర్చి ధాన్యం ఇచ్చేందుకు కూడా ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

బియ్యం పాడైపోవడం వల్లనే

బియ్యం పాడైపోవడంతోనే వేలంలో తక్కువ ధర పలికింది. ముగ్గురు వేలంలో పాల్గొన్నారు. రూ.836లే ఎక్కువ పలికిన ధర. కనుక అతనికే వేలంలో ఖరారు చేసి.. బియ్యం విడుదల చేశాం. వాహనాలనుంచి రూ. అయిదేసి వేల అపరాధ రుసుం వసూలు చేశాం.

– ఎస్.దీలీప్ చక్రవర్తి, తహసీల్దార్, పొందూరు.

నిర్వాసితులను పూర్తిస్థాయిలో ఆదుకుంటాం

జేసీ చక్రధర్‌బాబు

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: హిరమండలం రిజర్వాయర్ నిర్వాసితులను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని జేసీ చక్రధర్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని గాజులకొల్లివలస వద్ద నిర్వాసితుల కాలనీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 400 మంది నిర్వాసితులు ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారని, మరో 400 మంది నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న వారందరికీ రేషన్‌ను గాజులకొల్లివలస రేషన్ డిపోల నుంచి అందిస్తున్నట్లు తెలిపారు. నిర్వాసిత గ్రామాల విద్యార్థులను ఇక్కడి ప్రాథమిక, జెడ్పీ, ఉన్నత పాఠశాలల్లో చేర్పించినట్లు చెప్పారు. ప్రతి ప్రభుత్వ పథకాన్ని పూర్తి స్థాయిలో వారికి అందిస్తున్నట్లు చెప్పారు. తాగునీరు, విద్యుత్తు, ఇతర మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాసితులకు చంద్రన్న కానుకలను జేసీ అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాబ్జీరావు, రెవెన్యూ అధికారులు, నిర్వాసితులు పాల్గొన్నారు.



గాజులకొల్లివలస వద్ద ఉన్న నిర్వాసితుల కాలనీని పరిశీలిస్తున్న జేసీ చక్రధర్‌బాబు

భూమి విలువ పెరిగిపోతుండడంతో రోజురోజుకీ పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా అన్నిచోట్ల ఆక్రమణల సంఖ్య పెరిగిపోతుంది. ఇందుకు నిదర్శనం కాశీబుగ్గ నుంచి తాళభద్రకు వెళ్లే రోడ్డులోని ప్రభుత్వాస్తుల ఆక్రమణల పర్వం. వాణిజ్యకేంద్రమైన కాశీబుగ్గలో కొందరు అక్రమార్కులు సాగునీటి వనరులపై కన్నేశారు. చూస్తుండగానే చెరువులు, కాలువలు కనుమరుగవుతున్నాయి. అక్రమార్కులు అదునుచూసి.. చదును చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. రూ.కోట్లు విలువైన చెరువులు, కాలువలు ఆక్రమణలపై రైతులు చేస్తున్న ఫిర్యాదులను అధికార యంత్రాంగం బుట్టదాఖలు చేస్తుంది. అధికారులు ఈ ఆక్రమణలపై దృష్టిపెట్టకపోతే మరిన్ని ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురవుతాయని పలువురు ఆరోపిస్తున్నారు.


దోయిసాగరం ఆక్రమణల దృశ్యం

అదును చూశారు.. చదును చేశారు

- కాశీబుగ్గలో రూ.కోట్లు విలువైన చెరువులు, కాలువల ఆక్రమణ
- రైతుల ఫిర్యాదులు పట్టించుకోని అధికార యంత్రాంగం
- ఇలాగే వదిలేస్తే మరిన్ని ఆక్రమణలు ఖాయం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే

కాశీబుగ్గ దరి అంబుసోలి పరిధిలో సర్వే నెంబర్ 243/2లో 37 ఎకరాల విస్తీర్ణంలో దోయిసాగరం ఉంది. ఈ సాగరంలో ఇప్పటికే కొంతభాగం ఆక్రమణలకు గురైంది. తాజాగా గత రెండు నెలలుగా కాశీబుగ్గ నుంచి తాళభద్రకు వెళ్లే మార్గంలోని దోయిసాగరం చివరభాగంపై కొందరు అక్రమార్కులు కన్నేశారు. రాత్రివేళల్లో ట్రాక్టర్లతో కంకర వేసి కప్పేసేందుకు ప్రయత్నిస్తున్నారు. గతేడాది నవంబర్ నుంచి ఇప్పటికే 50 సెంట్లకు పైబడి కంకర నింపి కప్పేశారు. దీంతో నర్శిపురం నీటి సంఘం ప్రతినిధులు గతేడాది నవంబర్ 5న శ్రీకాకుళంలో కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా రెవెన్యూ యంత్రాంగంలో ఎలాంటి చలనం లేకపోవడంతో ఆక్రమణదారులకు మరింత ఊతమిచ్చినట్లైంది. రోజూ రాత్రివేళల్లో ట్రాక్టర్లతో కంకర, మట్టిని నింపి మరింత ఆక్రమణలకు పాల్పడుతూ జేసీబీతో చదును చేశారు. ఆక్రమణలకు పాల్పడిన భాగాన్ని రూ.2కోట్లకు విక్రయించేందుకు బేరం కుదుర్చుకున్నారు. దీంతో రెండు నెలల క్రితం నీటితో చెరువుగా ఉండే ప్రాంతం ఇప్పుడు ఇళ్ల స్థలాలకు అనువుగా మారిపోయింది. రోడ్డు పక్కనే ఈ భాగం ఉండటం, అక్కడ ధర ఎక్కువగా ఉండడంతో దాన్ని దక్కించుకొనేందుకు అక్రమార్కులు తెర వెనుక చేసిన ప్రయత్నాలు ఫలించే పరిస్థితి కనిపిస్తోంది.

ఆక్రమణల్లో అనుసంధాన కాలువలు: దోయిసాగరానికి అనుసంధానంగా ఉండే కాలువలు సైతం ఆక్రమణలకు గురయ్యాయి. దోయిసాగరానికి ఎగువ భాగానున్న రెండు ప్రధాన కాలువల రూపం ఇప్పుడు ఎంతో మారిపోయింది. ఎగువభాగంలోని వరద నీరు ఈ రెండు కాలువల్లోనుంచి దోయిసాగరంలోకి వచ్చి కలుస్తుంది. ఈ కాలువల్లో ఒకదానిపై ఇప్పటికే నిర్మాణాలు జరిగిపోగా, ఉన్న మరో కాలువ పైనా ఆక్రమణలకు శ్రీకారం చుట్టారు. రోడ్డు పక్కనే కాలువ ఉండటంతో దీనిగుండా 20ఏళ్ల క్రితం అప్పటి పురపాలక అధికారులు నాటిన మొక్కలు ఇప్పుడు పెద్ద చెట్లయ్యాయి. కాలువభాగం ఆక్రమణలకు పాల్పడుతున్న నేపథ్యంలో నీడనిచ్చే చెట్లను నరికేసి ఆ ప్రాంతాన్ని కూడా మట్టితో కప్పేస్తున్నారు.


దోయిసాగరం పైభాగాన ఉండే కాలువ గుండా నిర్మాణాలు

భూ వ్యాపారం... చెరువుగట్టు భోజ్యం: భూముల విక్రయాల కోసం నర్శిపురం పరిధిలోని బెనియాబంద చెరువుగట్టును ఆక్రమించి దాన్ని చదునుచేసి ఏకంగా రోడ్డుగా మార్చేశారు. నర్శిపురం రెవెన్యూ పరిధిలో ఇటీవల కొందరు భూముల వ్యాపారం చేస్తున్నారు. ఆ ప్రాంతానికి వెళ్లేందుకు రోడ్డు కావాలంటే కొన్ని భూములను వదులుకోవాల్సి వస్తుంది. దీంతో వ్యాపారుల దృష్టి బెనియాబంద చెరువు గట్టుపై పడింది. ఇంకేముంది.. జేసీబీతో ఆ గట్టును రోడ్డుగా మార్చేశారు. ఈ సంఘటనపై రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందినా వారు పట్టించుకున్న పరిస్థితి లేదు. దీంతో కాశీబుగ్గ ప్రాంతంలోని అత్యంత విలువైన చెరువులు, కాలువలు ఆక్రమణలకు గురై కనుమరుగవుతున్నాయి. వీటిపై జిల్లా యంత్రాంగం తక్షణం స్పందించాలని రైతులు కోరుతున్నారు.


కాశీబుగ్గ దరి నర్శిపురం బెనియాబంద గట్టును రోడ్డుగా మార్చేసిన దృశ్యం

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు



అత్యంత విలువైన దోయిసాగరం ఆక్రమణలపై గతేడాది నవంబర్‌లో శ్రీకాకుళం వెళ్లి స్వయంగా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశాం. నీటిపారుదల శాఖాధికారులు గానీ, రెవెన్యూ అధికారులు గానీ ఇంతవరకు దానిపై చర్యలు తీసుకోలేదు. రైతులుగా మేము అడుగుతుంటే వేరేలా మాట్లాడుతున్నారు. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో మాకు అర్థంకావడం లేదు.

- టి.గణేష్. నర్శిపురం నీటిసంఘం అధ్యక్షుడు, పలాస మండలం

సమస్య మా దృష్టికి వచ్చింది



దోయిసాగరం ఆక్రమణలు మా దృష్టికి వచ్చాయి. నీటిసంఘం ప్రతినిధులు కలెక్టర్ గ్రీవెన్స్‌కు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దోయిసాగరాన్ని పరిశీలించాం. జన్మభూమి కార్యక్రమం తర్వాత ఆ ఆక్రమణలను తొలగిస్తాం. కాలువలు, చెరువుగట్టు ఆక్రమణలపై చర్యలు తీసుకొంటాం.

- టి.కల్యాణచక్రవర్తి, తహసీల్దార్. పలాస.

'సొమ్ము'సిల్లే పరిస్థితే


న్యూస్‌టుడే - పాతశ్రీకాకుళం



- ఎచ్చర్ల మండలం కుశాలపురానికి చెందిన ఎం.వి.ఆర్.మూర్తి తన కుటుంబ సభ్యులతో శనివారం మధ్యాహ్నం నగరానికి వచ్చారు. జీటీ రోడ్డులోని ఒక ప్రముఖ దుకాణంలో రూ.5 వేల విలువైన వస్త్రాలు కొనుగోలు చేసి నగదు చెల్లించేందుకు డెబిట్ కార్డు కార్డు ఇవ్వగా అందుకు దుకాణ సిబ్బంది అంగీకరించలేదు. దీంతో కుటుంబ సభ్యులను అక్కడే ఉంచి ఆయన ఏటీఎంల వద్దకు తిరిగారు. సమీపంలో నాలుగైదు ఏటీఎంలుకు వెళ్లినా తెరిచి లేవు. తలుపులు తీసి ఉన్నా...వాటిలో నగదు లేదు. మరోదారి లేక కొనుగోలు చేసిన వస్త్రాలను దుకాణంలో ఉంచేసి రేపు వచ్చి తీసుకుంటానని చెప్పి వెనుతిరిగారు.

ప్రస్తుతం జిల్లాలో ఎవరిని కదిపినా ఒకటే సమస్య విన్నవిస్తున్నారు...అదే 'నగదు కొరత'. నెల మొదటి వారం నేపథ్యంలో ఇంటి ఖర్చులకూ నగదు లభించటం లేదని వాపోతున్నారు. బ్యాంకు ఖాతాల్లో సొమ్ములున్నా ఇదేమి విచిత్ర పరిస్థితని మండిపడుతున్నారు. అత్యవసర ఖర్చులకు అవసరమైన వారి మనోవేదన చెప్పనలవి కాదు. పండుగ దుస్తులు కొనేందుకూ అగచాట్లే. ఈ పరిస్థితులను ముందుగానే అంచనావేసి అవసరమైన నగదును అందుబాటులో ఉంచాల్సిన బ్యాంకుల ఉన్నతాధికారులు వైఫల్యం చెందారనే వ్యాఖ్యలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. జిల్లాలో 31 బ్యాంకుల పరిధిలో 310 వరకు శాఖలు, ఏటీఎంలు 300వరకు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం అన్నివర్గాల వారికీ బ్యాంకు ఖాతాలు, ఏటీఎంల వినియోగం అలవాటు చేసేయడంతో ప్రస్తుతం లక్షలాది ఖాతాదారులు..ప్రజలు ఆర్థిక అవసరాల కోసం పూర్తిగా వాటిపైనే ఆధారపడుతున్నారు. ఒకవైపు జిల్లాలో అత్యధిక ఏటీఎంలు గడిచిన మూడు, నాలుగురోజులుగా మూతపడే ఉన్నాయి. బ్యాంకుల్లో సైతం పూర్తిస్థాయిలో నగదు అందుబాటులో లేకుండా పోయింది. జిల్లా కేంద్రంలో సుమారు నలభై ఏటీఎంలు కొనసాగుతుండగా పనిచేస్తున్నవి మూడు నాలుగుకు మించి లేవు. పనిచేస్తున్న ఏటీఎంల వద్ద ప్రజలు బారులు తీరి ఉంటున్నారు. కనీసం అరగంట నుంచి గంట సమయం వెచ్చిస్తేగాని నగదు చేతికందే పరిస్థితి కనిపించడం లేదు. మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. 'ఆంధ్రాబ్యాంకు వరకు రూ.100 కోట్ల నగదు శనివారం రాత్రికి అందుబాటులోకి వచ్చింది. ఆదివారం సెలవుదినం కావడంతో దానిని సర్దుబాటు చేసే పరిస్థితి లేదు. సోమవారం మధ్యాహ్నానికి జిల్లా వ్యాప్తంగా గల అన్నిశాఖలకూ పూర్తిస్థాయిలో పంపుతాం. ఏటీఎంల్లో సైతం అందుబాటులో ఉంచుతాం' అని ఆ బ్యాంకు జిల్లా సహాయ జనరల్ మేనేజర్ శ్రీనివాసు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

మందులు కొనేందుకూ ఇబ్బందే



నరసన్నపేట, న్యూస్‌టుడే: రెండు రోజులుగా డబ్బుల కోసం ఏటీఎం కేంద్రాలకు తిరుగుతున్నా. మందులు కొనుగోలు చేసేందుకు ఇంటివద్ద సొమ్ము లేకపోవడంతో ఏటీఎం చుట్టూ తిరుగుతున్నాను. ఇప్పటికే కొంత మేరకు అప్పులు చేశాం. ఇపుడు డబ్బులు అత్యవసరం. ఈ పరిస్థితుల్లో ఏటీఎంలో డబ్బు నిల్వలు లేకపోవడం చాలా ఇబ్బంది పడుతున్నాను. మందుల దుకాణాల్లో కూడా కొంత మొత్తం అరువుగా తీసుకున్నాను.

-డబ్ల్యు.హేమంత్‌కుమార్, గాంధీనగర్

వస్త్రాలు కొందామని...



న్యూస్‌టుడే– సోంపేట: ఏటీఎంలో డబ్బులు తీసి సంక్రాంతికి వస్త్రాలు కొందామని సోంపేటకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చాను. ఇక్కడ తొమ్మిది ఏటీఎంలకు తిరిగా. ఎక్కడా డబ్బులు లేవు. మళ్లీ సోమవారం 12 గంటలు దాటితే తప్ప ఏటీఎంలలో డబ్బులు ఉంచే పరిస్థితి లేదు. ఆదివారం విశాఖపట్నం వెళ్దామనుకున్నాం. విశాఖలోనూ ఇదే పరిస్థితి ఏర్పడితే ఇబ్బందే.

-దక్కత రవికుమార్, ఘాటిముకుందపురం, కంచిలి

చేతి ఖర్చులకూ డబ్బుల్లేవు



న్యూస్‌టుడే- రాజాం: నా ద్విచక్ర వాహనం అనుకోకుండా మరమ్మతుకు గురయింది. రూ.2 వేలు ఖర్చవుతుందని చెప్పారు. డబ్బులు కోసం రాజాంలోని ఏటీఎంలన్నీ తిరిగాను. ఎక్కడా లేవు. ఇన్ని ఏటీఎంలున్న రాజాం పట్టణంలోనే ఈ పరిస్థితా అని ఆశ్చర్యం కలిగింది. బ్యాంకులకు వెళ్తే ఒకొక్కరికి రూ.10 వేలు మాత్రమే ఇస్తున్నారు. నాకు కావాల్సింది రూ.2 వేలు మాత్రమే. అక్కడ బారులు తీరి ఖాతాదారులు ఉండడంతో ఏటీఎంల్లో డబ్బులుంటాయని వచ్చాను. తీరా ఇక్కడకు వచ్చాక డబ్బుల్లేవని అర్థమైంది. అందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండగకు కష్టాలు తప్పేటట్లు లేవు.

-యందవ సిమ్మన్న, రాజాం

నగదులేక ఇక్కట్లు!




పాలకొండ, న్యూస్‌టుడే: రెండు రోజులుగా నగదు కోసం ఏటీఎంల చూట్టూ తిరుగుతున్నాను. అత్యవసర పనుల నిమిత్తం నగదు అవసరం ఉంది. బ్యాంకులకు వెళ్తే ఏటీఎం కార్డు ఉన్నందున అక్కడే తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు. వాటిలో సరిపడిన నగదు నిలువలు ఉంచడంలేదు. ఖాతాలో నగదు ఉన్నా ఇబ్బందులు తప్పడంలేదు. సంక్రాంతి పండుగ ముందున్న నేపథ్యంలో అందరికీ నగదు అవసరం ఉంటుంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో నగదు ఉంచేలా చర్యలు తీసుకోవాలి.

- వెంకటరమణ, పాలకొండ


పొందూరు స్టేట్ బ్యాంకు వద్ద మూతపడ్డ ఏటీఎం

మూడురోజులుగా..



పొందూరు, న్యూస్‌టుడే: మూడురోజులుగా పొందూరులో ఏటీఎంలు మూతపడ్డాయి. ఎప్పుడు వచ్చిచూసినా అదే పరిస్థితి.

చుట్టుపక్కల గ్రామాల నుంచి డబ్బులు తీయడానికి వచ్చి నిరాశతో వెనుతిరిగి వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంక్రాంతి ముందు ఏటీఎంలలో నిల్వలు ఉంచితే ఖాతాదార్లకు ఇబ్బందులు తప్పుతాయి. **- వావిలిపల్లి రామారావు**

ఎక్కడ తిరిగినా ఇంతే



గార, న్యూస్‌టుడే: ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాం. ప్రతి సంక్రాంతికి ముందు ఇక్కడకు వస్తాం. షాపింగ్ చేస్తాం. డబ్బులతో ప్రయాణం చేయడం ఇబ్బందికరంగా ఉంటుందనే ఉద్దేశంతో తీసుకురాలేదు. అయితే ఏటీఎం నుంచి డబ్బులు రాకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉంది. ఈ రోజు గార, శ్రీకూర్మం ఏటీఎం కేంద్రాలను పరిశీలించగా ఎక్కడా డబ్బులు రాలేదు. చాలా ఇబ్బందిగా ఉంది. బ్యాంకు అధికారులు స్పందించి ఏటీఎం కేంద్రాల్లో డబ్బులు ఉంచేందుకు చర్యలు తీసుకోవాలి. **- కల్లి కృష్ణారెడ్డి, హైదరాబాద్**

ఆమదాలవలస

9న కలప వేలం పాట

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని తోటవాడ గ్రామంలో కేశవస్వామి దేవాలయానికి సంబంధించిన పొలం గట్లపై ఇటీవల నరికివేసిన కలపను ఈ నెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం పాటను నిర్వహించనున్నట్లు ఈవో కుమారస్వామి తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటకు హాజరుకావాలని ఆయన కోరారు. వేలం పాట ద్వారా వచ్చిన సొమ్మును ఆలయ అభివృద్ధికి వినియోగించనున్నామని ఆయన వివరించారు.

ఏఎస్సై బాధ్యతల స్వీకరణ

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పోలీస్‌స్టేషన్ ఏఎస్సైగా కె.గోపాలకృష్ణ శనివారం బాధ్యతలను స్వీకరించినట్లు ఎస్సై ఎస్.బాలరాజు తెలిపారు. గోపాలకృష్ణ శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హెచ్‌సీగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చినట్లు ఎస్సై వివరించారు.

తెదేపా పాలనలోనే నిజమైన అభివృద్ధి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే ఆమదాలవలస పురపాలక సంఘం పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత పేర్కొన్నారు. శనివారం మూడో వార్డు ఊసవానిపేట గ్రామంలో నిర్వహించిన 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చంద్రన్న సంక్రాంతి కానుకలను, చంద్రన్న బీమా కార్డులను పంపిణీ చేశారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ఛైర్‌పర్సన్‌ను కోరారు. వార్డులో అర్ధభాగం శ్రీకాకుళం రూరల్ మండలానికి, మరో సగభాగం ఆమదాలవలస పురపాలక సంఘానికి చెందడం వల్ల సమస్యలు తప్పడం లేదని, శ్రీకాకుళం రెవెన్యూ శాఖ తరపున ఎటువంటి పనులు కావాలన్నా జరగడం లేదని ఛైర్‌పర్సన్‌కు వివరించారు. త్వరలోనే ఈ సమస్యను ప్రభుత్వ విప్ కూన రవికుమార్ దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరిస్తామని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ జన్మభూమి కమిటీ అధ్యక్షుడు తమ్మినేని విద్యాసాగర్, వార్డు కౌన్సిలర్ ఇంజరాపు విశ్వనాథం, కమీషనర్ బొడ్డేపల్లి రాము, అధికారులు, నాయకులు కొండబాబు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా కార్డులను పంపిణీ చేస్తున్న ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత

9న ధర్నాను విజయవంతం చేయాలి

పొందూరు, న్యూస్‌టుడే: పింఛను సాధన సమితి ఆధ్వర్యంలో పాత తాలూకా కేంద్రాల వద్ద రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9న నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు నేతలు కోరారు. శనివారం పొందూరు ఎంఆర్‌సీ కార్యాలయంలో నిర్వహించిన కార్యాచరణ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు శ్రీనివాసరావు, ఈశ్వరరావు, రమణారావు, లక్ష్మణరావు, జనార్ధనరావు, జి.మధుబాబు, జి.రామారావు, నరసింగారావు, వెంకటరావు, రాజారావు, అప్పారావు, పాపారావు, తేజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలే సురక్షితం

కింతలి(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: నగదు రహిత లావాదేవీలే సురక్షితమని జిల్లా లీడ్ బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ గిరిజాశంకర్ అన్నారు. పొందూరు మండలం కింతలి కెనరా బ్యాంకు బ్రాంచి మేనేజర్ వి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఖాతాదారులు తప్పనిసరిగా ఆధార్ సంఖ్యను ఖాతాకు అనుసంధానం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ద్వారా అందజేస్తున్న బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా లీడ్‌బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ గిరిజాశంకర్

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

● ప్రభుత్వ విప్ కూన రవికుమార్

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు పూర్తి స్థాయిలో సాగునీరు అందిస్తామని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని కొర్లకోట గ్రామంలో అధికారులు నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వంశధార నాగావళి నదుల అనుసంధానం చేసి పూర్తి స్థాయిలో సాగునీరు అందిస్తామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ఉపకార వేతనాలను, మహిళలకు పసుపు, కుంకుమల బాండ్లు, రైతులకు రుణమాఫీ బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పంచాది రాధ, తహసీల్దార్ బాబ్జీరావు, తెదేపా జిల్లా అధ్యక్షురాలు మెట్ట సుజాత, పాల్గొన్నారు.



కొర్లకోటలో చంద్రన్న సరుకులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కూన రవికుమార్



పెద్దలంకాంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి విక్రాంత్ పటేల్

'విప్'కు ఘనసన్మానం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: నారాయణపురం ఆనకట్ట ఆధునికీకరణకు నిధులు మంజూరు చేయించి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ కూన రవికుమార్‌ను కొర్లకోట గ్రామస్థులు నీటి సంఘం అధ్యక్షుడు సనపల డిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి కార్యక్రమంలో రవికుమార్‌ను ఘనంగా సన్మానించి, సత్కరించారు.

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమం కోసమే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి బలివాడ శ్రీహరి అన్నారు. డకరవలస, చిన్నకాకిలాపల్లి గ్రామాల్లో శనివారం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఈవో డి.బాలరాజు ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని వివరించారు. పంచాయతీలో చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి కార్యదర్శి వైకుంఠరావు మాట్లాడారు. ఈసందర్భంగా ప్రత్యేకాధికారి శ్రీహరి మాట్లాడుతూ మార్చి 31 నాటికల్లా అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జేమ్స్ ప్రభాకర్ ఈవోపీఆర్డీ ఎం.విజయభాస్కర్, ఆయుర్వేదిక్ ఆసుపత్రి వైద్యాధికారి బి.మాలతి, ఎంపీడీవో ఎం.పావని, డీటీ ఎం.నాగేంద్ర ప్రసాద్, వ్యవసాయాధికారి ఎం.శ్రీనివాసబాబు, పాల్గొన్నారు.

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి ఎంపీడీవో అబీబ్ అన్నారు. శనివారం ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రన్న సరకులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు.

గోరింట (పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: పొందూరు మండలం గోరింటలో శనివారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చింతాడ శ్రీలక్ష్మి, డీటీ ప్రసాదరావు, ఏఈవో శోభాదేవి, ఏఈలు నాయక్ పాల్గొన్నారు.

మెట్టక్కివలస (ఆమదాలవలస), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'జన్మభూమి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత పేర్కొన్నారు. స్థానిక ఆరో వార్డు తురకపేటలో నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు'లో భాగంగా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ బి.రాము మాట్లాడుతూ అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం నూతన రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సనపల కొండలరావు, తమ్మినేని విద్యాసాగర్, పాల్గొన్నారు.

కోటిపల్లి(పొందూరు), న్యూస్‌టుడే: పథకాల అమలులో పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేయడంలో తెదేపా ముందంజలో ఉంటుందని జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు శ్రీరాములునాయుడు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కోటిపల్లి జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో సీమంత కార్యక్రమాలు చేపట్టారు.

బూర్జ, న్యూస్‌టుడే: సమాజానికి విద్యే మూడో నేత్రమని, కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని ఐపీఎస్ అధికారి, నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేక అధికారి విక్రాంత్ పటేల్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దలంకాం సర్పంచి మామిడి రామచంద్రినాయుడు ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, ఇతర పథకాల సొమ్మును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటరత్నం, ఎంపీపీ బి.సూర్యారావు, జెడ్పీటీసీ సభ్యుడు ఎ.రామకృష్ణ, ఎంపీడీవో రవీంద్రబాబు, పాలకొండ ఉప విద్యాశాఖాధికారి ఐ.వెంకటరావు, జన్మభూమి కమిటీ సభ్యులు కె.అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా లాబాం, చీడివలసల్లో కూడా జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు జరిగాయి.

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని చీడివలసలో శనివారం గ్రామ సర్పంచి బూరి లక్ష్మి ఆధ్వర్యంలో తహసీల్దారు ఎస్.కిరణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో తెదేపా, వైకాపాల మధ్య స్వల్ప వివాదం నెలకొంది. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలని వైకాపా కార్యకర్తలు కోరడంతో ఈ వివాదం నెలకొంది. తహసీల్దారు కిరణ్‌కుమార్ స్పందించి గొడవను సద్దుమణిగేలా చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ సభ్యుడు ఎ.రామకృష్ణ, ఎంపీపీ బి.సూర్యారావులు ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించారు. అదేవిధంగా సూపర్‌వైజర్ సుధావాణి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం, బాలలకు అన్నప్రాసన జరిగింది. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కట్యాచార్యులపేటలో చంద్రన్న సరుకులు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో అబీబ్



పొందూరు: కోటిపల్లిలో సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

పేదలను ఆదుకోవాలి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి మండలి సభ్యుడు మొదలవలస రమేశ్ కోరారు. శనివారం పట్టణంలోని బీఆర్‌నగర్‌లో అప్పలనర్సమ్మ-చిన్నవాడు సేవా సంస్థ ఆధ్వర్యంలో 100 మంది పేదవారికి దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షుడు పీవీఎన్ మాష్టారు, బీఆర్‌నగర్ సంక్షేమ సంఘం సభ్యులు పాత్రుని పాపారావు, ఎన్ని లక్ష్మీనారాయణ, బెండి మధుసూదనరావు, గొల్లపల్లి సింహాద్రి, రాడ విజయ్‌కుమార్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి డైరెక్టర్ మొదలవలస రమేష్

కనిమెట్ట 'జన్మభూమి'కి ప్రభుత్వ విప్

పొందూరు, న్యూస్‌టుడే: మండలంలోని కనిమెట్టలో ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు జరగనున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కూన రవికుమార్ హాజరుకానున్నట్లు మండల జన్మభూమి కమిటీ సభ్యుడు చిగిలిపల్లి రామ్మోహనరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజలు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

గర్భిణులకు సీమంతాలు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మండలంలోని చిన్నపాలెం గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు శనివారం సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న దృశ్యం

ఆమదాలవలస

నేడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

పొందూరు, న్యూస్‌టుడే: పొందూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ సువ్వారి దివ్య అధ్యక్షతన ఆదివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు విధిగా హాజరుకావాలని కోరారు.

మొక్కలే ప్రాణవాయువుకి ఆధారం

పణుకుపర్త(బూర్జ), న్యూస్‌టుడే: మొక్కలే ప్రాణవాయువుకి ఆధారమని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, లక్కుపురం సర్పంచి శాసపు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని లక్కుపురం పంచాయతీ పణుకుపర్త ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.కాశీవిశ్వేశ్వరరావు శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఇందులో వీఆర్వో నీలకంఠరావు, అంగన్‌వాడీ కార్యకర్త రామలక్ష్మి, ఏఎన్‌ఎం వరలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు

ఆదివారం వేకువ జామున 5 గంటల నుంచి స్వామి వారికి సుప్రభాత సేవ, తిరుప్పావై పారాయణం, గోదాదేవి తిరువీధి, భక్తుల గోత్ర నామాలతో పూజలు, 6 గంటలకు మంగళాశాసనం, 7.30 గంటలకు బాలభోగం, 8 గంటలకు సర్వదర్శనం, 9 గంటలకు విశేష హోమాలు, మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, నిత్య దర్శనం, రాత్రి 9 గంటలకు లక్ష్మీనారాయణ స్వామి వారికి పవళింపు సేవ. -న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

సినిమాలు: ఆమదాలవలస, శ్రీదేవి: అదిరింది
పొందూరు, ఊర్వశి: డిటెక్టివ్ , బాలాజీ: ఎంసీఏ
– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

కూరగాయల ధరలు

రైతుబజారులో నిన్నటి కూరగాయల ధరలు(కిలో రూపాయలలో) టమాటా 12, వంకాయలు 30, బెండకాయలు 40, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 30, వంకాయలు 40, క్యాబేజీ 24, క్యారెట్ 30, దొండకాయలు 30, బంగాళదుంపలు 12, గోల్కొండ చిక్కుడు 30, గోరు చిక్కుడు 30, ఉల్లిపాయలు 45, అల్లం 50, వెల్లుల్లి 50, ఆనపకాయ 15, అరటికాయలు(జత) 15, ములగకాయ(ఒకటి) 5. బియ్యం ధరలు: స్వర్ణ మసూరి 24, సాంబమసూరి 36, సన్నరకం బియ్యం 30.
-న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

బిల్లుల చెల్లింపు జాప్యంపై విప్ ఆగ్రహం

గోకర్ణపల్లి (పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ఇంకుడుగుంతలు తవ్వి ఏడాది దాటినా బిల్లులు చెల్లించకపోవడంపై ఉపాధిహామీ అధికారులపై ప్రభుత్వ విప్ కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని గోకర్ణపల్లిలో శనివారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు'లో ఆయన మాట్లాడారు. ఇంకుడు గుంతల బిల్లుల చెల్లింపునకు ఇంకెంత సమయం కావాలంటూ ఏపీవో శోభాదేవిని ప్రశ్నించారు. క్షేత్ర సహాయకులు సమయానికి అందుబాటులో లేకపోవడం వల్లే ఇబ్బందులు ఎదురయ్యాయని శోభాదేవి సమాధానమిచ్చారు. నెల రోజుల్లో బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి స్థాయిలో చేపట్టేందుకు గ్రామాన్ని దత్తత తీసుకోవాల్సిందిగా ఏపీఓకు సూచించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న బీమా, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మెట్ట వెంకటేశ్వరరావు, డీటీ ప్రసాదరావు, ఏఈలు పైడితల్లి, వీర్రాజు, నాయక్, సర్పంచి సీపాన అనిత, ఎంపీటీసీ సభ్యులు సీపాన పద్మావతి, మాజీ సర్పంచి చక్రధరరావు, ఎంపీటీసీ మాజీ సభ్యులు సీపాన శ్రీరంగనాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ చింతాడ ప్రసాదరావు, జన్మభూమి కమిటీ సభ్యులు జీవరత్నం భాస్కరరావు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చంద్రన్న బీమా కార్డును అందజేస్తున్న విప్ కూన రవికుమార్

చంద్రన్న బీమా నగదు అందజేత


చంద్రన్న బీమా నగదు అందిస్తున్న సర్పంచి

కేశవదాసుపురం(పొందూరు), న్యూస్‌టుడే: మండలంలోని కేశవదాసుపురం గ్రామం ఇటీవల మృతి చెందిన గాడు మంగయ్యకు చంద్రన్న బీమా పథకాన్ని వర్తింపజేసి రూ.5 వేల నగదును ఆయన భార్య రాజేశ్వరికి శనివారం సర్పంచి గాడు నారాయణరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


ఖాజీపేటలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

5కె రన్‌లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలో తహసీల్దారు కిరణ్ కుమార్, ఎంపీడీవో రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 7 గంటలకు 5కె పరుగును నిర్వహించనున్నారు. ఈ మేరకు వారు తెలిపారు. ఈ కార్యక్రమం కొల్లివలస నుంచి ఉప్పినవలస వరకు ప్రధాన రహదారిలో చేపట్టనున్నట్లు, ఇందులో మండలంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు.

నేడు జన్మభూమి 5కే పరుగు

పొందూరు, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6.30 గంటలకు అయిదు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి ఈ పరుగు పందెం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు విధిగా పాల్గొనాలని కోరారు.

నేడు 2కె రన్ ప్రారంభం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఆమదాలవలస పురపాలక సంఘం జగ్గుశాస్త్రులపేట వద్ద ఉన్న మినీ స్టేడియంలో ఆదివారం 2కె రన్ ప్రభుత్వ విప్ కూన రవికుమార్ ప్రారంభిస్తున్నరని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు.

విలువలతో కూడిన విద్య నేర్చుకోవాలి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను నేర్చుకున్నప్పుడే సమాజంలో గౌరవం ఉంటుందని సత్యసాయి విద్యాసంస్థల జిల్లా యూత్ సంయుక్త కో-ఆర్డినేటర్ రమేష్‌సాహూ అన్నారు. సింధువాడ గ్రామంలో స్థానిక సర్పంచి గోవింద వెంకటశివానందమూర్తి ఆధ్వర్యంలో సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో పాల్గొన్నారు. 'యోగా విద్య- మానవతా విలువలు' అనే అంశంపై ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి ఎదుటి వారి సంతోషాన్నే కోరాలన్నారు. అనంతరం గ్రామంలో తాగునీటి బావుల్లో క్లోరినేషన్ చేశారు. స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో దుగ్గివలస రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి పి.విజయలక్ష్మి, ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు కె.రాజారావు, యూత్ సభ్యులు సతీష్, వెంకటేష్, శ్రీనివాసరావు, రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు కృష్ణకుమారి, శ్రీదేవి, ఆశా కార్యకర్తలు చంద్రకళ, శ్రీదేవి, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస గ్రామీణం,న్యూస్‌టుడే. ప్రతి వ్యక్తి ఒక్క క్షణం ఆలోచిస్తే వారి భవిష్యత్తు బంగారు బాట వేస్తుందని మనోవిశ్లేష నిపుణులు బుడుమూరు సూర్యారావు అన్నారు. చీమలవలస గ్రామంలో శనివారం ఆమదాలవలస టిఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ మెట్ట చక్రధరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.


శిబిరంలో మాట్లాడుతున్న రమేష్‌సాహూ

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

ఖాజీపేట (పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు నినదించారు. పొందూరు మండలం ఖాజీపేట గ్రామంలో కింతలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఎస్వీ.రమణ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఆరుబయట మలవిసర్జనను చేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో రోడ్లపై చెత్తాచెదారం తొలగించి, ఇంకుడు గుంతలు తవ్వారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఆమదాలవలసలో రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న మహిళలు


మహిళలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ తమ్మినేని గీత, తదితరులు

మహిళలకు క్రీడా పోటీలు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని మూడో వార్డు ఊసవానిపేట గ్రామంలో జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా శనివారం పురపాలక అధికారులు మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత ప్రారంభించి, ఆమె పలు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, స్కిప్పింగ్, టగ్ ఆఫ్ వార్ పోటీలకు సంబంధించి విజేతలకు ఈ నెల 11వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

కింతలి (పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: పొందూరు మండలం కింతలి గ్రామంలో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా సర్పంచి దవళ గణపతిరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉన్నత పాఠశాలకు చెందిన 9, 10వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దుర్యోధన పాల్గొన్నారు..

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస పట్టణంలోని అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ధనుర్మాస వేడుకల్లో భాగంగా ఘనంగా రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను విప్రో, సంతూర్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఆమదాలవలస పరిసర ప్రాంతాలకు చెందిన వంద మందికి పైగా మహిళలు, యువతులు, చిన్నారులు పాల్గొన్నారు. వీరిలో విజేతలుగా నిలిచిన 20 మందికి పట్టణంలోని కామేశ్వరి ట్రేడర్స్ డిస్ట్రిబ్యూటర్ కృష్ణమోహన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విప్రో జేఎస్‌వో శ్రీను, ఐఎస్ఆర్ నారాయణ, సిబ్బంది మహేష్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మండలంలోని రొట్టవలస ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సంక్రాంతి వేడుకల సందర్భంగా శనివారం విద్యార్థులకు ముగ్గులు, చిత్రలేఖనం, అల్లికల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో రావాడ మౌనిక(ప్రథమ), మురపాక సాయి రజేష్(ద్వితీయ) విజేతలుగా నిలిచారు. చిత్రలేఖనం పోటీల్లో టి.సాయిప్రభాత్(ప్రథమ), పి.సాత్విక(ద్వితీయ), అల్లికల్లో సీహెచ్.అంజలి(ప్రథమ), కె.రజిత(ద్వితీయ) విజేతలుగా నిలిచారు. గెలుపొందిన వారికి కరస్పాండెంట్ బి.హరినారాయణ, ప్రిన్సిపల్ బెవర కృష్ణవేణి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో కరణం నారాయణరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


కింతలి: ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులు


తొగరాం జెడ్పీఉన్నత పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని తొగరాం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం జన్మభూమి కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ముగ్గులు పోటీల్లో విద్యార్థినులు వేసిన ముగ్గులను పలువురిని ఆకట్టుకున్నాయి. ముగ్గులు పోటీల్లో విజేతలకు సోమవారం ఎంపీపీ తమ్మినేని భారతి, సర్పంచి తమ్మినేని శారధ చేతులు మీదుగా బహుమతులు అందిస్తామని ప్రధానోపాధ్యాయులు నారాయణస్వామి తెలిపారు.

ఎచ్చెర్ల

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

షేర్‌మహ్మద్‌పురం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకొని వినియోగించుకోవడం వల్ల వ్యాధులను దూరం చేయగలుగుతామని అంబేడ్కర్ విశ్వవిద్యాలయం అర్థశాస్త్రం ఆచార్య బిడ్డికి అడ్డయ్య అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో బాగంగా షేర్‌మహ్మద్‌పురంలో శనివారం వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వర్సిటీ సిబ్బంది నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బెండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

రణస్థలం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు ఆదివారం రణస్థలం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారని ఎంపీడీవో కుమార్‌పట్నాయక్ తెలిపారు. తొలుత వివిన్‌పురం బీటీ రహదారికి శంకుస్థాపన చేయనన్నారని పేర్కొన్నారు.



సర్వేశ్వరపురం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీవాణి

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

జి.సిగడాం, న్యూస్‌టుడే: జిల్లాలో రక్తహీనత కలిగిన గర్భిణులు అధికంగా ఉన్నారని వీరి పట్ల అంగన్‌వాడీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీవాణి అన్నారు. శనివారం సర్వేశ్వరపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణుల రక్తనమోదు తదితర అంశాలను పక్కాగా తీసుకోవాలని చెప్పారు. గర్భిణులకు పౌష్టికాహారం ఇవ్వడంతో పాటు ఆరోగ్యంపై అంగన్‌వాడీ సిబ్బంది పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితిపై ఐ.సి.డి.ఎస్. అదనపు పీవో సంతోషికుమారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులతో మాట్లాడుతూ చిన్నచిన్న పదాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల సమస్యలపై దృష్టి ఏదీ?

నేడు సర్వసభ్య సమావేశం



నిద్దాం గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితి ఇది

జి.సిగడాం, న్యూస్‌టుడే

జి.సిగడాం మండలంలో పలు సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపం, రహదారులు, తాగునీరు తదితర సమస్యలతోపాటు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 31 పంచాయతీల్లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ఏళ్లతరబడి ప్రజలు సమస్యలతో అవస్థలు పడుతున్నారు. ఆదివారం సర్వసభ్య సమావేశం సందర్భంగా మండలంలో పలు సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి అభివృద్ధి పనులపై తీర్మాణాలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా పారిశుద్ధ్యం

గ్రామాల్లో ప్రధాన వీధులతోపాటు తాగునీటి వనరుల వద్ద పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారవుతుంది. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు తూతూ మంత్రంగా నిర్వహించడంతోపాటు అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతో గ్రామాల్లో మురుగునీరు నిల్వలు, చెత్తచెదారం నిల్వ ఉండడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. దీనికితోడు స్వచ్ఛభారత్ అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదేసార్లు విన్నవించుకున్న ప్రజాప్రతినిధుల్లో కూడా చలనం లేకపోవడంతో గ్రామాల్లో అపారిశుద్ధ్యం తాండవిస్తోంది.



పెంట గ్రామానికి వెళ్లే రహదారి ఇలా...

తప్పని తాగునీటి సమస్య

మండలంలో పలు గ్రామాల్లో ఇప్పటికే తాగునీటి సమస్య పట్టిపీడిస్తుంది. మండలంలోని దేవరవలస, నక్కపేట, పున్నాం తదితర గ్రామాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి తాగునీటిని తెచ్చుకోవాల్సి వస్తోంది. దీనికితోడు గ్రామాల్లో తాగునీటికుళాయిలు ఏర్పాటు అరకొరగా ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

రహదారి సమస్యతో అవస్థలు

మండలంలోని పెంట, సేతుభీమవరం, ఆబోతులపేట తదితర గ్రామాల్లో రహదారులు అధ్వాన్నంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం అయితే ఈ రహదారుల ప్రయాణం నరకయాతనంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం

మండలంలో పలు సమస్యలు తీర్చేందుకు చర్యలు చేపడుతున్నాం. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు, తాగునీటి వసతి తదితర సమస్యలు తీర్చేలా చర్యలు తీసుకుంటాం.

– ఆదిత్యలక్ష్మి, మండల ప్రత్యేకాధికారిణి, జి.సిగడాం

రూ.5 లక్షలతో తాగునీటి సరఫరాకు చర్యలు

కొంగరాం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: మండలం కొంగరాం పంచాయతీ అలపానగురివినాయుడుపేట గ్రామంలో రూ.5 లక్షల ఎమ్మెల్యే నిధులతో తాగునీటి సరఫరా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ బల్లాడ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి ఇబ్బందులను దృష్టి ఉంచుకొని గ్రామంలో అయిదు చోట్ల కుళాయిలు ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా పూర్వ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, సర్పంచు నక్క లక్ష్మణరావు, జన్మభూమి కమిటీ సభ్యుడు నాగేంద్రకుమార్, ఎస్సీ సెల్ జిల్లా కమిటీ సభ్యుడు లింగాల రామకృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే ఆరోగ్య సమాజం

లావేరు, న్యూస్‌టుడే: స్వచ్ఛతతోనే ఆరోగ్య సమాజం నెలకొంటుందని లావేరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.ఆనందరావు అన్నారు. శనివారం స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహిస్తూ ఊరూరా, ఇంటింటా పరిశుభ్రత కోసం మరుగుదొడ్లు నిర్మించుకొని స్వచ్ఛలావేరు కోసం కదిలిరావాలని ఆయన అన్నారు. ర్యాలీలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే అదపాక ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ మిషన్ ఆకృతిలో ప్రదర్శనను నిర్వహించారు. బెజ్జిపురంలో ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.



అదపాకలో ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

శ్రీవెంకటేశ్వరలో ప్రాంగణ ఎంపికలు

వెంకటేశ్వర క్యాంపస్(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండల కేంద్రంలోని స్థానిక శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం చెన్నైకు చెందిన థింక్ సైనిక్ బీపీవో సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ఈ ఎంపికలకు స్థానిక కళాశాలతో పాటు జిల్లాలోని వివిధ డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 340 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి రాత ౯పరీక్ష, మౌఖిక పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించి చివరికి 72 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా థింక్ సైనిక్ సంస్థ మానవ వనరుల ప్రతినిధి ఆర్.సరవణన్, ప్రోసెస్ మేనేజర్ ఆర్.రాజలు మాట్లాడుతూ ఎంపికయిన విద్యార్థులు జనవరి 25వ తేదీ లోగా ఉద్యోగంలో చేరాలన్నారు. డిగ్రీ చివరి ఏడాది చదువుతున్న వారు డిగ్రీ పూర్తయ్యాక చేరాలని చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల యాజమాన్య సభ్యులు ఐ.కిషోర్, బి.ఎస్.రాజా, ప్రధానాచార్యులు ఎం.గోవిందరావులు అభినందనలు తెలిపి నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు బి.శ్రీనివాసరావు, ఆర్‌వీఎల్ఎస్ శాస్త్రి, వి.శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రాంగణ ఎంపికల్లో ఎంపికైన విద్యార్థులు



బెజ్జిపురంలో విద్యుదాఘాతంతో కాలి బూడిదైన సామాన్లు

విద్యుదాఘాతంతో కిరాణా సామాన్లు దగ్ధం

లావేరు, న్యూస్‌టుడే: బెజ్జిపురం గ్రామంలో దళిత కాలనీ కిరాణా దుకాణంలో తెల్లవారితే శనివారం విద్యుదాఘాతం వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో కిరణా సామన్లు, నగదు కాలి బూడిదయ్యాయి. బాధితుడు జామి రమేష్‌కు చెందిన దుకాణంలో సుమారు రూ.2 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు ఆయన చెబుతున్నారు. శుక్రవారం రాత్రి యథావిధిగా దుకాణం మూసి గ్రామంలోని ఇంటికి వెళ్లి తెల్లవారు జామున దుకాణం తెరిచేందుకు వచ్చి ఈ ప్రమాద సంగతిని తెలుసుకున్నట్లు చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే వి.ఆర్.ఒ. శంకరరావు పరిశీలించారు.

నాగావళిపై వంతెన నిర్మించాలి

వాల్తేరు (సంతకవిటి), న్యూస్‌టుడే: నాగావళి నదిపై వంతెన లేకపోవడం వల్ల తీర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నదిపై బలసల రేవు వద్ద వంతెన నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వంతెన పోరాట కమిటీ సభ్యులు తహసీల్దార్ గార సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించేందుకు వచ్చిన తహశీల్దార్‌ను వంతెన పోరాట కమిటీ కలసి తమ సమస్యలను వివరించింది. నదిపై వంతెన నిర్మించాలని 323 రోజులుగా వాల్తేరులో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని కమిటీ సభ్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మందరాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు అన్నారు. పాఠశాలలోని రాజాం వికాస తరంగణి యోగా గురువు అప్పలనాయుడు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.

శివాని ఇంజినీరింగ్ కళాశాలలో ఎల్‌ఎల్‌ఆర్ మేళా

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: మండలం చిలకపాలెం సమీపంలో స్థానిక శ్రీశివాని ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం రోడ్డురవాణా శాఖ అధికారులు విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన ఎల్‌ఎల్‌ఆర్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో కళాశాలనుంచి 194 మంది విద్యార్థులు ఎల్‌ఎల్‌ఆర్ లైసెన్స్‌లను పొందారు. రవాణాశాఖ డీటీసీ సీ.హెచ్.శ్రీదేవి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగి ప్రమాదాలు తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వాహనం నడిపిన విద్యార్థులంతా లైసెన్స్‌లను పొంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు రామ్‌కుమార్, వెంకటరావు, ఏఎంవీఐ పార్వతి,, కళాశాల యజామాన్య సభ్యుడు వీ.ఎం.ఎం.సాయినాధ్‌రెడ్డి, దుప్పల వెంకటరావు, ప్రధానాచార్యులు డా. బి.మురళీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తున్న రోడ్డురవాణాశాఖ అధికారులు

ఎచ్చెర్ల

పాడి రైతులకు బోనస్ పంపిణీ

రణస్థలం, న్యూస్‌టుడే: పాడి రైతులకు విశాఖ డైరీ సిబ్బంది బోనస్ పంపిణీ చేశారు. 55 గ్రామాల్లోని 240 మంది రైతులకు రూ.29 లక్షలు పంపిణీ చేశామని క్షేత్రస్థాయి అధికారి ఎస్. రమణ తెలిపారు. 2016 ఏప్రిల్ నుంచి మార్చి 2017 వరకు పాలు పోసిన రైతులకు బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు.

జూనియరు టెలికాం అధికారి నియామకం

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం బిఎస్ఎన్ఎల్ జూనియరు టెలికాం అధికారి అనిల్‌కుమార్‌ను నియమించినట్లు సబ్‌డివిజనల్ ఇంజినీరు యోగీశ్వరరావు తెలిపారు. ల్యాండ్‌లైన్లు, సెల్, ఇంటర్‌నెట్, బ్రాండ్‌బ్యాండ్ సర్వీసులు సర్వీసుకు అన్ని వేళల్లోనూ స్థానికంగా అందుబాటులో ఉంటారని తెలిపారు.

తెరపై ఈనాడు

ఎస్వీఎస్ రామాంజనేయ (రణస్థలం): ఎంసిఎ
వెంకటరమణ (పైడిభీమవరం) : 2 కంట్రీస్

సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి



అదపాకలో మాట్లాడుతున్న ఆత్మపీడీ ప్రమీల

లావేరు, న్యూస్‌టుడే: గ్రామాల్లోని ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారం కోసమే జన్మభూమి ఉద్దేశ్యమని ఆత్మపథకం సంచాలకులు ప్రమీల అన్నారు. శనివారం అదపాక జన్మభూమి-మాఊరు సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. జన్మభూమి మండల ప్రత్యేకాధికారి రత్నకుమార్ మాట్లాడుతూ నెల రోజుల్లో సమస్యలు పారదర్శకంగా పరిష్కరించనున్నామని ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు ముప్పిడి సురేష్, తహసీల్దార్ సుధాసాగర్, గ్రామ సర్పంచి నడిమింటి కుమారి పాల్గొన్నారు. మౌళిక అవసరాల కల్పనపై మండల ఇంజినీరింగ్ అధికారి పోలినాయుడు మాట్లాడారు. అలాగే గోవిందపురం, పెదకొత్తకోట, బుడుమూరు గ్రామాల్లో సదస్సులు జరిగాయి. పింఛన్లు, రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్, మండల విద్యాశాఖాధికారి ఈశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

జి.సిగడాం, న్యూస్‌టుడే: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు జన్మభూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని మండల ప్రత్యేకాధికారిణి ఆదిత్యలక్ష్మి అన్నారు. శనివారం పెంట, మదుపాం, నాగులవలస గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన వారు ఉంటే జన్మభూమి సదస్సులో అధికారులకు దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. పెంట సర్పంచి మక్క సాయిబాబునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. అంతకముందు ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు చదివివినిపించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పింఛన్లు, రేషన్‌కార్డులు కోసం అధికారులకు పలువురు వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో నాగులవలస సర్పంచి సిగటాపు గోవిందరావు, బగాది అప్పలనాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు అయిదు కిలోమీటర్ల పరుగు

లావేరు, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు సందర్భంగా ఆదివారం సుభద్రపురం కూడలి నుంచి వెంకటాపురం వరకు అయిదు కిలోమీటర్ల పరుగును నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కిరణ్‌కుమార్, తహసీల్దార్ సుధాసాగర్ అన్నారు. అలాగే 9, 10 తేదీల్లో మండల స్థాయిలో స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో వాలీబాల్, కబడ్డీ పోటీలు జరుగుతాయని వారు చెప్పారు. తుది పోటీలు ఈ నెల 11న జరుగుతాయని తెలిపారు. ఆసక్తి గల వారు లావేరు, వెంకటాపురం వ్యాయామ ఉపాధ్యాయుల వద్ద, వి.ఆర్.ఒ.లు, కార్యదర్శుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే మహిళలు రంగవళి, తాడు ఆట, ఆటపాటలు, కుర్చీల ఆటల పోటీలపై పేర్లు నమోదు చేసుకొని పాల్గొనాలని తెలిపారు.



ధర్మవరంలో మాట్లాడుతున్న అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ మల్లికార్జునరావు

లావేరు, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు సదస్సుల్లో భాగంగా తాళ్లవలస, గోవిందపురం గ్రామాల్లో రంగొళి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు మహిళలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల ముగ్గులను పోటాపోటీగా వేశారు. తాళ్లవలసలో విజేతలకు మాజీ సర్పంచి ముప్పిడి మురళీమోహన్, పంచాయతీ కార్యదర్శి జగదాంబ బహుమతులను అందించారు. గోవిందపురంలో సర్పంచి అప్పలనాయుడు, ఉప సర్పంచి బాబూరావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతులకు బహుతులు అందించారు.

అటవీ సంపదను రక్షించుకోవాలి

ధర్మవరం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: పర్యావరణం సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి అటవీ సందపను రక్షించుకోవాలని అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ పి. మల్లికార్జునరావు అన్నారు. ఎచ్చెర్ల మండలం ధర్మవరం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి అటవీ విస్తీర్ణం తగ్గిపోతుందని దీని ప్రభావం మన వాతావరణం పడి పర్యావరణం సమతుల్యం దెబ్బతింటుందన్నారు. ఫలితంగా మానవ జీవనంపై దీని ప్రభావం పడుతుందని చెప్పారు. అంతకు ముందు ఎంపీపీ బల్లాడ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే మార్చినాటికి సంపూర్ణ బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రం నిర్మించేందుకు చర్యలు తీసుకొంటుందని దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మండలంలో శనివారం కుశాలపురం, ముద్దాడ గ్రామాల్లో కూడా జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా పూర్వ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మండలపార్టీ అధ్యక్షుడు బెండి మల్లేసు, సర్పంచలు నక్క లక్ష్మణరావు, బాడాన జనార్ధనరావు, ఎంగ నాగరాజు, నీటిసంఘం అధ్యక్షుడు బాన్న రమణ ఎంపీడీవో మురళీమోహన్‌కుమార్, తహసీల్దార్ కిమిడి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమమని ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్ అన్నారు. శనివారం వేల్పురాయి, తిరుపతిపాలెం, అర్జునవలస పంచాయితీల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. అర్హులందరికీ రేషను కార్డులు, ఫించన్లు అందజేస్తున్నామన్నారు. చంద్రన్న బీమా నిరుపేదలకు ఆసరాగా నిలుస్తుందన్నారు. వేల్పురాయిలో అర్జునవలస నుంచి వేల్పురాయి గ్రామానికి రహదారి మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. వేల్పురాయి నుంచి ఆర్తమూరు ఆనకట్టుకు రహదారి నిర్మించాలని కోరారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకునేవారికి బిల్లులు మంజూరు చేయాలని కోరారు. ప్రత్యేకాధికారి ధర్మారావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని దీనిని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించే వారంతా సక్రమంగా వినియోగించాలన్నారు. నిర్మించి వృధాగా వదిలేస్తే ఉపయోగం లేదన్నారు. చంద్రన్న కానుకలు, రేషను కార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో అధికార్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పెంట సదస్సులో మాట్లాడుతున్న సర్పంచి సాయిబాబునాయుడు



గోవిందపురంలో రంగోళి పోటీ నిర్వహిస్తున్న దృశ్యం



తిరుపతిపాలెం సభలో మాట్లాడుతున్న ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న విజయగౌరి

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

రణస్థలం, న్యూస్‌టుడే: సావిత్రిభాయి పూలేను మహిళా ఉపాధ్యాయులంతా ఆదర్శంగా తీసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.విజయగౌరి అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని మండల పరిషత్తు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలన్నారు. ఉన్నత పాఠశాలలో ఆరోతరగతి నుంచి డిగ్రీ వరకు ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశంగా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రామలక్ష్మి, జిల్లా కోశాధికారి పి. అప్పారావు, కె.ప్రసూన, వెంకటేశ్వరి, ఐ.వేణుమాధవి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏటీఎంల్లో నగదు లేక ఇక్కట్లు



మూసి ఉన్న స్టేట్‌బ్యాంకు ఎటీఎం

ఎచ్చెర్ల, రణస్థలం, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లో ఉన్న పలు బ్యాంకుల ఏటీఎం కేంద్రాలు నగదు లేక మూతపడి ఉంటున్నాయి. దీంతో ఆయా బ్యాంకుల ఖాతాదారులు అవసరానికి నగదు తీసుకోలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏటీఎం కేంద్రాలు ఉండి కూడా ప్రయోజనం లేకపోయిందని పలువురు వాపోతున్నారు. దీనిపై పలువురు ఖాతాదారులు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

పండగ సమయంలో ఇబ్బంది

బ్యాంక్‌లో ఉన్న డబ్బులు అవసరానికి తీసుకోలేకపోతున్నాం. ప్రస్తుతం పండగ సమీస్తుండటంతో అన్ని రకాల సామగ్రి కొనుక్కోవాలని బ్యాంక్‌లకు వెళ్తే ఏటీఎంల ద్వారా డబ్బులు తీసుకొండని అధికారులు తెలియజేస్తున్నారు. ఏటీఎంలకు వెలితే ఎక్కడా డబ్బులు ఉండక నో సర్వీసెస్ అని బోర్డులు దర్శనమిస్తున్నాయి. బ్యాంక్ అధికారులను అడిగితే ఒకరోజు ఆగాలి అని సమాదారం చెబుతున్నారు. పండగ సమయంలో బ్యాంక్ అధికారులు ఇటువంటి ఇబ్బందులుకు గురిచేయటం అన్యాయం.



– కె.వి.వి.సత్యన్నారాయణ, షేర్‌మహ్మద్‌పురం గ్రామం

వారం రోజుల నుంచి..



గడిచిన వారం, పది రోజుల నుంచి ఏ ఏటీఎంకు వెల్లినా డబ్బులు ఉండటం లేదు. ఉదయం వెళ్తే మధ్యాహ్నం రావాలని చెబుతున్నారు. మధాహ్నం వెలితే అయిపోయాయి సాయంత్రం రమ్మంటున్నారు. మా డబ్బులు తీసుకొనేందుకు ఈ విధంగా బ్యాంక్‌లు, ఏటీఎం చుట్టూ తిరిగాల్సి వస్తుంది. పండగ సమయంలో ప్రతి ఒక్కరకీ డబ్బులు అవసరం ఉంటుంది. ఈ సమస్యను బ్యాంక్ అధికారలు వీలైనంత త్వరగా పరిష్కరించాలి.

–హనుమంతు ఈశ్వరరావు, లక్ష్మాడుపేట గ్రామం

డబ్బులు లేక ఇబ్బందులు పడ్డాం



రణస్థలం, న్యూస్‌టుడే: మా ఇంటి నిర్మాణ ప్రారంభోత్సవాన్ని పెట్టుకున్నాం. ఎటీఎంలో నగదు లేదు. దీంతో ఇబ్బందులు పడ్డాం. బ్యాంకులో కూడా విరివిగా ఇవ్వడం లేదు. ఎటీఎంలు ఎప్పుడూ పనిచేసిన దాఖలాలు లేవు. కనీసం బ్యాంకుల్లోనైనా నగదు విరివిగా ఇచ్చేటట్లు చేయాలి. ఎటీఎంలు ఎప్పుడూ పనిచేసినట్లు కనిపించలేదు.

–డి.శ్యాంసన్‌కుమార్, ఉపాధ్యాయుడు.

15 రోజులనుంచి తిరుగుతున్నా..



తోటపల్లి కాలువలో మా భూమి పోయింది. రూ.5లక్షలు పరిహారం మాతాత బ్యాంకు ఖాతాలో పడ్డాయి. డబ్బులు తీద్దామని 15 రోజులు నుంచి బ్యాంకుకు తిరుగుతున్నా. రూ.5 వేలు కంటే ఎక్కువ ఇవ్వడం లేదు. ఎటీఎం అయితే అసలు తెరవడమే లేదు. బ్యాంకులో డబ్బులు లేకపోవడం చాలా ఇబ్బందిగా ఉంది. రణస్థలంలో స్టేట్ బ్యాంకు ఎటీఎంలో ఎప్పుడూ డబ్బులు ఉండటం లేదు.

–జె.నారాయణరావు, కొండములగాం

నరసన్నపేట

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బాడాం (నరసన్నపేట గ్రామీణం), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో భాగంగా బాడాం ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు మరుగుదొడ్ల ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఎస్.వసుధ, టి.స్నేహలతకు బహుమతులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.వి.రత్నాలరాజు తెలిపారు.

లయన్స్‌క్లబ్ దైనందిని ఆవిష్కరణ

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక లయన్స్‌క్లబ్ మిలీనియం దైనందినిని శని వారం క్లబ్ అధ్యక్షుడు చీపురు కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సేవలు, లక్ష్యాల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు సత్యనారాయణ, కృష్ణ, రఘు, బాలగంగాధర్, సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు



దీర్ఘాశిలో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కలెక్టర్ కె.ధనంజయరెడ్డి

దీర్ఘాశి(పోలాకి),న్యూస్‌టుడే: గ్రామాల్లోని ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ధనంజయరెడ్డి పేర్కొన్నారు. పోలాకి మండలం దీర్ఘాశిలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గం ఉన్నతికి కలెక్టర్ కృషి చేస్తున్నారని పేర్కొంటూ సన్మానించారు. దీర్ఘాశి పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సూరిబాబు వివరించారు. అనంతరం కలెక్టర్ దీర్ఘాశి దుర్గమ్మ కాలనీలోని పురాతన శిలాశాసనం సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్యశాఖ జేడీ వసంతకుమారి, డీఎంహెచ్‌వో తిరుపతిరావు, ఏడీఎంహెచ్‌వో ప్రవీణ్, పీఆర్ ఈఈ శరత్‌కుమార్, డీఈ రామం, నరసన్నపేట ఏఎంసీ అధ్యక్షుడు భాస్కరరావు, సర్పంచి ఝాన్సీ, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, హౌసింగ్ డీఈ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మబుగాం(పోలాకి), న్యూస్‌టుడే: పోలాకి మండలం మబుగాం, వనితమండలం, చీడివలస గ్రామాల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలు ప్రశాంతంగా ముగిశాయి. చీడివలసలో జరిగిన గ్రామసభకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ బాలకృష్ణ హాజరై ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. వచ్చే ఖరీఫ్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు సకాలంలో సరఫరా చేస్తామన్నారు. తహసీల్దారు రామారావు పంచాయతీల్లో చేపట్టిన అబివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు సరోజిని, అన్నపూర్ణమ్మ, వేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుందరాపురం (నరసన్నపేట గ్రామీణం) న్యూస్‌టుడే: పేదలందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎంపీపీ శిమ్మ పార్వతమ్మ, జడ్పీటీసీసభ్యురాలు చింతు శకుంతలు కోరారు. సుందరాపురంలో శనివారం సర్పంచి సడగాన రమణమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ డి.విద్యాసాగర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు శిమ్మ పాపినాయుడు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు బలగ భారతి, జామి వెంకటరావు, పీస కృష్ణతో పాటు పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు. బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారమని, ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకొని సాంఘిక దురాచారాన్ని రూపుమాపాలని మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ కిషోర్‌కుమార్ పిలుపునిచ్చారు.

జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఉర్లాంలో శనివారం సర్పంచి జల్లు చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బడ్డవానిపేటకు చెందిన తోలాపి వర లక్ష్మీకి రూ.5 లక్షలు చంద్రన్న బీమా పరిహారంతో పాటు విద్యార్థులకు ఉపకార వేతనాలు, లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉర్లాం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన రక్తదానంపై రూపకం, వివిధ జానపద గీతాలు అలరించాయి. కార్యక్రమంలో డీటీ సురేష్ కుమార్, ఎంపీపీ శిమ్మ పార్వతమ్మ, జడ్పీటీసీసభ్యురాలు చింతు శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

మర్రివలస(జలుమూరు), న్యూస్‌టుడే: మౌలిక సదుపాయాలు కల్పనే ప్రభుత్వ ధ్యేయమని తెదేపా మండల కార్యదర్శి బగ్గు గోవిందరావు అన్నారు. మర్రివలసలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మరుగుదొడ్ల నిర్మాణంపై అధికారులు సూచనలిచ్చారు. నగిరికటకంలో నిర్వహించిన గ్రామసభలో తహసీల్దారు ప్రవల్లికప్రియ పాల్గొని మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరించారు. నగిరికటకంలో రహదారి విస్తరణలో అర్హులకు అన్యాయం జరిగిందని పలువురు సభ దృష్టికి తెచ్చారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాతి కానుకలు, చంద్రన్న బీమా పత్రాలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ప్రసాదరావు, వైకాపా నాయకుడు బగ్గు లక్ష్మణరావు, ఎంఈవో మాధవరావు, అధికారులు పాల్గొన్నారు. కూర్మనాథపురంలో సర్పంచి రామలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో డీఈవో సాయిరాం పాల్గొని మాట్లాడారు. ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. రామయ్యవలసలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవరావు పాల్గొని గత మూడేళ్లలో ప్రభుత్వం సాధించిన ప్రగతి చదివి వినిపించారు. మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. అనంతరం చెంబు శవయాత్రను నిర్వహించారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్న తహసీల్దారు ప్రవల్లికప్రియ, తదితరులు



సుందరాపురంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్న ఎంపీపీ పార్వతమ్మ, తదితరులు

క్యాలవలస(సారవకోట), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న డీపీవో బి.కోటేశ్వరరావు కోరారు. క్యాలవలస గ్రామంలో శనివారం సర్పంచి బి.శాంతమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో మాట్లాడారు. ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని స్వచ్ఛాంధ్ర రూపకల్పనకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మండలస్థాయి అధికారులు తమశాఖల ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.చిన్నికృష్ణంనాయుడు తదితరులు పాల్గొన్నారు. కోదడ్డపనసలో ఎంపీటీసీసభ్యుడు కె.కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎంపీడీవో జగదీశ్వరరావు, తహసీల్దారు ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సారవకోట కేజీబీవీలో వీఆర్వో బాలకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థినులకు నృత్య, ఆటలపోటీలు జరిగాయి. అవలంగి గ్రామ ప్రాథమిక, జేబీటీ పాఠశాల విద్యార్థులు తెలుగు గౌరవం ఉట్టిపడే విధంగా దుస్తులు ధరించి పోటీల్లో పాల్గొన్నారు. సారవకోట ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు వివిధ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి అరుణనాయుడు, ఉపాధ్యాయులు, వెలుగు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



క్యాలవలసలో ఉపకారవేతన పత్రాలను అందజేస్తున్న డీపీవో కోటేశ్వరరావు

చెరువులోకి దూసుకుపోయిన వ్యాను

నలుగురికి గాయాలు





క్షతగాత్రులకు ఎన్‌హెచ్ అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స చేస్తున్న దృశ్యం (అంతర్ చిత్రంలో) చెరువులోకి దూసుకుపోయిన వ్యాను

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక సత్యవరం కూడలిలో శనివారం మధ్యాహ్నం ప్రయాణికులతో వస్తున్న ఓ వ్యాను అదుపు తప్పి చెరువులోకి దూసుకుపోయిన ప్రమాదంలో నలుగురు గాయ పడ్డారు. మందస మండలం హంసరాలి గ్రామం నుంచి 15 మంది పుణ్యక్షేత్రాల దర్శనానికి ఈ నెల 5వ తేదీన వ్యానులో బయలుదేరారు. శనివారం తిరుగు ప్రయాణంలో స్థానిక సత్యవరం కూడలికి వచ్చేసరికి సైకిలుపై ఓ వ్యక్తి అడ్డంగా రావడంతో వ్యాను అదుపుతప్పి సమీపంలోని చెరువులోకి దూసుకుపోయింది. ప్రమాదంలో విజయలక్ష్మి బెహరా, తున్నీ బెహరా, రఘునాధ్‌బెహరా, సంతోష్ గాయపడ్డారు. దీనిపై సమాచారం అందుకున్న జాతీయ రహదారి అంబులెన్స్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించగా, తీవ్రంగా గాయపడిన విజయలక్ష్మి బెహరా, తున్నీ బెహరాలను ఎన్‌హెచ్ పెట్రోలింగ్ వాహనంలో స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయం తామంతా సింహాచలం దర్శనం ముగించుకుని కైలాసగిరి తదితర ప్రాంతాలను చూసుకుని తమ స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా ప్రమాదానికి గురయ్యామని క్షత గాత్రులు తెలిపారు. ప్రమాదంపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

తామరాపల్లిలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

తామరాపల్లి(నరసన్నపేట), న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం తామరాపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా వైద్యశిబిరం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ దుర్యోధనరావు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో సీతారాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంకు మేనేజర్ రామ్మోహన్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం

నరసన్నపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలకు మౌళిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యమిస్తున్నట్లు సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్టు ఈఈ చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ కార్యాలయంలో మాట్లాడుతూ ఆయన ఉత్తరాంధ్ర జిల్లాల్లో అన్ని పాఠశాలలకు అవసరమయ్యే మౌలిక వసతులు సమకూరుస్తామన్నారు. ఐదేళ్ల కాలంలో వీటిని పూర్తిచేస్తామన్నారు. మూడు జిల్లాలకు రూ.880 కోట్లతో ప్యాకేజీ రూపొందించి నట్లు ఆయన తెలిపారు. జిల్లాకు రూ.303 కోట్లతో పాఠశాలల అభివృద్ధి జరుగుతుందన్నారు. పాఠశాలల మౌలిక వసతులు కల్పించే గుత్తేదారు ఐదేళ్ల కాలం పాటు నిర్వహణ బాధ్యత కూడా చేపట్టాల్సి ఉంటుందన్నారు. మార్చి నాటికి పనులు ప్రారంభిస్తామని ఈఈ తెలిపారు.

ఉపాధ్యాయ ఉద్యమానికి ఊపిరి 'మార్పు'

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం చేపట్టే ఉద్యమాలకు ఊపిరి పోసిన ఏపీటీఎఫ్ మాజీ అధ్యక్షుడు మార్పు బాలకృష్ణమ్మ మార్గదర్శకులని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక బోర్డు ఉన్నత పాఠశాలలో మార్పు బాలకృష్ణమ్మ 5వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో మార్పు బాలకృష్ణమ్మ ఎన లేని సేవలందించారన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.కేశవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దుంగ రామారావు, ఎం.లక్ష్మీనారాయణ, రామదాసు, గోపాలరావు, వాసుదేవరావు, ధర్మారావు, చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయిని నిర్మలాదేవి, వకులా రత్నమాల, పి.వి.నారాయణ, టి.బి.ఎస్.శర్మ, పోలినాయుడు, లక్ష్మణరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



మార్పు బాలకృష్ణమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

అగ్ని ప్రమాదంలో మహిళకు గాయాలు

పోతయ్యవలస (నరసన్నపేట), న్యూస్‌టుడే: పోతయ్యవలసకు చెందిన నవిరి వెంకటలక్ష్మి అగ్నిప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిందని పోలీసులు తెలిపారు. ఈ నెల 3వ తేదీన వెంకటలక్ష్మి ఇంట్లో కర్రపొయ్యిపై వంట చేస్తుండగా, చీరకు నిప్పంటుకుని ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిందని తెలిపారు. వెంటనే శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును ఎస్.ఐ.నారాయణస్వామి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాలకొండ

సమస్యా.... ఫిర్యాదు చేయండి

పాలకొండ, న్యూస్‌టుడే : నగరపంచాయతీ పరిధిలో తాగునీటి, వీధిదీపాలు సమస్యలు ఉంటే నగరపంచాయతీ కమిషనర్ పి.బాలాజీప్రసాద్‌కు ఫిర్యాదు చేయవచ్చు. 9849944722 నెంబరుకు సమస్యను వివరించవచ్చు. నగరపంచాయతీ పరిధిలోని 20 వార్డుల్లో ఎక్కడైనా సమస్యలు ఉంటే కార్యాలయ వేళల్లో ఫిర్యాదు చేయవచ్చు.

నేడు 5కె రన్

సీతంపేట, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆదివారం 5కె రన్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. ఆదివారం ఉదయం 7-15 గంటలకు సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానానికి అంతా హాజరుకావాలని కోరారు.

అభివృద్ధికి పెద్దపీట


పాలకొండ చింతాడలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకులు ప్రసాదరావు

చింతాడ(పాలకొండ గ్రామీణం), రేగులపాడు(వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే: జన్మభూమితో గ్రామీణ ప్రాంత సమస్యలు పరిష్కారమవుతాయని జన్మభూమి రాష్ట్ర పరిశీలకులు ప్రసాదరావు పేర్కొన్నారు. శనివారం పాలకొండలోని చింతాడ, వీరఘట్టం మండలంలోని రేగులపాడు, చిదిమి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో గ్రామసభలో పలు సమస్యలను అధికారులు దృష్టికితీసుకువెళ్లారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబందించి దళారులు డబ్బులు వసూళ్లు చేస్తున్నారని, ఇంకుడుగుంతలకు సంబంధించి బిల్లులు మంజూరు కాలేదని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, మహిళలకు సీమంతాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రెడ్డి గున్నయ్య, వరప్రసాదరావు, కర్నేన అప్పలనాయుడు, రామచంద్రినాయుడు, గేదెల హైమావతి, నిమ్మక పాండురంగ, పొన్నాడ నాగేశ్వరరావు, ఖండాపు వెంకటరమణ, గేదెల గజేంద్రనాయుడు, పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, వై.వి.శ్యామ్‌కుమార్, ఎమ్.చంటిబాబు, ఎమ్.వి.రమణ, దమలపాటి వెంకటరమణనాయుడు, గణపతి, ఉగాదినాయుడు, ఎస్.సింహాచలం, బి.రాజగోపాల్, రమణారెడ్డి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

హుస్సేనుపురం, (వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని హుస్సేనుపురంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఇటీవల మరణించిన వి.సింహాచలం భార్య మంగమ్మకు చంద్రన్నబీమా క్రింద విడుదలైన రూ.2లక్షల పరిహారానికి సంబంధించిన పత్రాలను అందజేశారు. విద్యార్థులకు చంద్రన్నబీమా ఉపకారవేతనాల పత్రాలను అందజేశారు. నిమ్మక పాండురంగ, రౌతు లక్ష్మీనారాయణమ్మ, వై.వి.శ్యామ్‌కుమార్, ఎంపీడీవో ఎమ్.చంటిబాబు, వెలుగు ఏపీఎం కె.రాము, రెవెన్యూపరిశీలకులు పి.సన్యాసిరావు హాజరయ్యారు.

పాలకొండ, న్యూస్‌టుడే: మండలంలోని పనుకువలస గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలోజడ్పీటీసీ సభ్యులు సామంతుల దామోదరరావు, డీసీసీబీ డైరెక్టర్ సామంతుల గురునాధరావు, సర్పంచి చిత్రిక ప్రసాద్, ఎంపీడీవో ఆర్.తిరుపతిరావుతోపాటు పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాలకొండలోని 15,16వార్డులో నిర్వహించిన గ్రామసభలో నగరపంచాయతీ అధ్యక్షురాలు పల్లా విజయనిర్మల, సిరిపురపు చూడామణి, గుమ్మిడి సింహాద్రి, కమిషనర్ పి.బాలాజీప్రసాద్, కడగల రమణ, తుమ్మగుంట శంకరరావుతోపాటు పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పసుకుడి(భామిని గ్రామీణం), న్యూస్‌టుడే: భామిని మండలం పసుకుడి గ్రామంలో శనివారంతహసీల్దారు సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో చంద్రన్న కానుకలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్.గోపాలరావు, ఎం.జగదీశ్వరరావు, పి.సింహాచలం, బి.రవినాయుడు, బి.అప్పలనాయుడు, బారికి, ఉపాధి ఈసీ నరసింహరావు(బుల్లిబాబు) పాల్గొన్నారు.

తాలాడ(భామిని), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారిణి గార రమణమ్మ కోరారు. శనివారం తాలాడలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఎంపీడీవో చల్లా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేసిన అనంతరం ప్రభుత్వ పథకాల అమలును తెలియజేశారు. బాలేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి కె.విజయపార్వతి తన సిబ్బందితో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 60 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి తగిన మందులు అందజేశారు. గ్రామంలో పశువైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం.జగదీశ్వరరావు, సర్పంచి ప్రతినిధి వలురౌతు మనోజ్, బాలేరు సర్పంచి కొండయ్య, అర్‌డబ్ల్యుఎస్ ఏఈ భాస్కరరావు, ఏపీవో బాబురావు, ఎంఆర్ఐ వెంకటరావు, ఏంఈవో శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ అధికారి జి.మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, వలురౌతు పాపినాయుడు, పలువురు అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

కొండాడ(సీతంపేట), న్యూస్‌టుడే: సీతంపేట మండలం కొండాడలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మి, తెదేపా పాలకొండ నియోజవవర్గం ఇన్‌ఛార్జి, గిరిజన సలహా మండలి సభ్యుడు నిమ్మక జయకృష్ణ, జడ్పీటీసీ పి.రాజబాబు, సవర తోటముఖలింగం, బి.దమయంతినాయుడు, శ్రీనివాసరావు, ఏఈలు, ఏపీవో, ఎస్.సూగన్న, బాబూరావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


తాలాడ లో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారిణి రమణమ్మ


పాలకొండ: మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యులు సామంతుల దామోదరరావు


సీతంపేట: కొండాడలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు ధనలక్ష్మి, పక్కన తెదేపా పాలకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి జయకృష్ణ, తదితరులు

సమస్యలపై నిలదీత..

చిదిమి, (వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని చిదిమి గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజలు పలుసమస్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీశారు. పసుపు-కుంకుమ డబ్బులు బ్యాంకు అధికారులు రుణాలక్రింద జమ చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. తాను వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించినప్పటికి బిల్లులు చెల్లించలేదని పేర్కొన్నారు. హుద్-హుద్ తుపాన్లో కూలిపోయిన తమ ఇళ్ల స్థానంలో కొత్త గృహాలను మంజూరుచేయలేదని కొంతమంది గ్రామసభలో అడిగారు. గ్రామంలో సుమారు 70 మంది రైతులకు రుణమాఫీ వర్తించలేదని తెలిపారు. తోటపల్లి ఎడమకాలువ 6వ బ్రాంచి షట్టర్‌ను బాగుచేయాలని పలువురు కోరారు. చిదిమి, యు.వెంకంపేట రహదారులను అభివృద్ధి చేయాలని కోరారు. అర్హులైనవారికి పింఛన్లు మంజూరుచేయడంలేదని ఫిర్యాదుచేశారు. యు.వెంకంపేట గ్రామానికి చెందిన పొట్నూరు త్రినాధరావు పేరు ప్రజాసాధికారిక సర్వేలో నమోదుకాలేదని, ఇటీవల ఆయన మరణించాడని, దీంతో ఆయన కుటుంబానికి చంద్రన్నబీమా వర్తించలేదని ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు.

జన్మభూమి బహిష్కరణ

సోమగండి (సీతంపేట), న్యూస్‌టుడే: సీతంపేట మండలం సోమగండి, కడగండి, శంభాం గ్రామాల్లో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని గిరిజనులు పూర్తిగా బహిష్కరించారు. సోమగండిలో జన్మభూమి కార్యక్రమం జరిపేందుకు తహసీల్దారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారుల బృందంతోపాటు జడ్పీ అధ్యక్షురాలు సీహెచ్.ధనలక్ష్మి, తెదేపా పాలకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు వెళ్లినప్పటికి గిరిజనులు, ఇతరులు జన్మభూమి జరగకుండా అడ్డుకున్నారు. బోయ, వాల్మీకి కులస్తులను గిరిజన జాబితాలో చేర్చుతూ శాసనసభలో చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలన్న ప్రధాన డిమాండ్‌తోపై మూడు పంచాయతీల్లో జన్మభూమిని బహిష్కరించారు. కడగండి, శంభాంలలో మండల ప్రత్యేకాధికారి భవానీశంకర్, ఎంపీడీవో డబ్ల్యూ.రాధాకృష్ణన్‌లకు సర్పంచి ఎస్.రాము, నాయకులు ఎన్.సోమయ్య, కృష్ణ, గణేష్, తదితరులు జన్మభూమిని బహిష్కరిస్తున్నట్లు వినతి పత్రం ఇచ్చారు. సోమగండిలో ఎంపీపీ ఎస్.లక్ష్మి, సర్పంచి ఎస్.గోపాల్, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఎస్.చంద్రశేఖర్, తదితరుల ఆధ్వర్యంలో జన్మభూమి జరగకుండా అడ్డుకున్నారు.

తాగునీటి సరఫరా వేళలు

పాలకొండ, న్యూస్‌టుడే: ● వెంకంపేట రక్షిత పథకం ద్వారా, నగరపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న రక్షిత పథకం ద్వారా 6.30 తాగునీరు సరఫరా చేస్తారు. ● వడమ, ఎన్‌కేరాజపురం గ్రామాల్లోని రక్షిత పథకాల ద్వారా సాయంత్రం అయిదు గంటలకు తాగునీటిని సరఫరా చేస్తారు. నాలుగు రక్షిత పథకాలు ద్వారా అర్ధగంట సమయం పాటు సరఫరా ఉంటుంది.

కోటదుర్గమ్మ ఆలయ సమాచారం

● ఉదయం అయిదు గంటలకు సుప్రభాతసేవ, అలంకరణ, అర్చన. ● 5.30 మంగళహారతి. ● ఆరు గంటలకు ఉత్సవ ఆరాధన. ● ఆరుగంటల నుంచి 11 గంటల వరకు కుంకుమార్చనలు ● ఆరు నుంచి ఒంటి గంట వరకు ఘటోత్సవాలు ● 12.00 గంటలకు మహారాజభోగం. దర్శనాలు నిలుపుదల. ● 12.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు ● సాయంత్రం 6.15 గంటలకు అర్చన, ధూపం, మంగళహారతి.● 6.30 గంటలకు ప్రత్యేక పూజలు ● రాత్రి ఎనిమిది గంటలకు మంగళహారతి. ● రాత్రి తొమ్మిది గంటలకు పవళింపు సేవ.

–న్యూస్‌టుడే, పాలకొండ

తెరపై ఈనాడు

పాలకొండ : రామాకళామందిర్: ఒక్కక్షణం
వెంకటగౌరి: ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయ్)

–న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన


చిదిమి పాఠశాలలో ఏర్పాటుచేసిన విజ్ఞానప్రదర్శన


పాలకొండ : ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

చిదిమి, (వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని చిదిమి ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. ముఖ్యంగా ఒకచేయి కోల్పోయిన వ్యక్తులు బావిలో నీరుతోడుకునే విధానాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో సందర్శకులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో జి.సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులను, విద్యార్థులు అభినందించారు. భవిష్యత్తుకు ఉపయోగపడే మరిన్ని మంచి నమూనాలు తయారుచేసి భవిష్యత్తులో ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి శృతి పాల్గొన్నారు.

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పెదకాపువీధి ఆదర్శపాఠశాలలో విద్యావైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. సైన్సు, గణితం తదితర అంశాలను విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. కౌన్సిలర్ జి.సింహాద్రి ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ఉపాధ్యాయులు గోవిందరావు, ప్రసాదరావు, వెంకటరావు, సంపత్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంగవల్లికల పోటీలు

పాలకొండ, న్యూస్‌టుడే: 17వ వార్డు పరిధిలో ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జన్మభూమి సందర్భంగా విద్యార్థులకు రంగవల్లికల పోటీలు నిర్వహించారు. విద్యార్థినిలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.


రంగవల్లికలు వేస్తున్న విద్యార్థులు


బహుమతులు అందిస్తున్న దృశ్యం

పాలకొండ

పెట్రోల్‌ధరలు

పాలకొండ నగరపంచాయతీ పరిధిలో ఆదివారం లీటరు పెట్రోల్ రూ.76.26, డీజిల్ రూ.67.44గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ధరలు ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి అమల్లోకి వస్తాయి.

–న్యూస్‌టుడే, పాలకొండ


ఏటీఎంలు ఖాళీ!!



నగదులేకపోవడంతో ఖాళీగా ఉన్న స్టేట్‌బ్యాంకు ఏటీఎం


పాలకొండ, న్యూస్‌టుడే : పాలకొండ పట్టణంలోని ఏటీఎంలు ఖాళీగా కనిపిస్తున్నాయి. నగదు కొరత కారణంగా పలు బ్యాంకుల ఏటీఎంలు మధ్యాహ్నం నాటికే మూతపడ్డాయి. మరికొన్ని ఏటీఎంలు తెరిచి ఉన్నా నగదు లేదు. దీంతో పట్టణంతోపాటు సమీప గ్రామాల ప్రజలు నగదుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి. ఉంది. స్టేట్‌బ్యాంకు ఏటీఎంలో శనివారం ఉదయం బ్యాంకు సిబ్బంది కొంత మొత్తం నగదును ఏర్పాటు చేశారు. సాయంత్రం నాటికి ఏటీఎం ఖాళీ అయ్యింది. దీంతో డిపాజిట్ యంత్రంలో డిపాజిట్ చేసినవారి కోసం నగదు అవసరమైన వారు నిరీక్షిస్తున్నారు. డిపాజిట్ చేసిన వెంటనే నగదును తీసుకుంటున్నారు. దీంతోపాటు కేవలం రోజుకు రూ.పదివేల వరకు మాత్రమే ఏటీఎంల నుంచి వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఉద్యోగులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విధులు ముగించుకుని అవసరమైన నగదు తీసుకునేందుకు ఏటీఎంలకు వెళ్తే ఖాళీగా కనిపిస్తున్నాయి. సంక్రాంతి పండగ సమీపిస్తుండడంతో జీతాలు తీసుకునేందుకు సైతం వీలులేకుండా పోయిందని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దుస్తులు కొనేందుకు వెళ్లాలనుకుంటే



నా పేరు **యాంద్రాపు చంద్రశేఖరరావు** మాది నడిమికెల్ల గ్రామం. నేను పాలకొండ పంచాయితీరాజ్ శాఖ కార్యాలయంలో సీనియర్ సహాయకునిగా పనిచేస్తున్నాను. విధులు ముగించుకొని వీరఘట్టం చేరుకున్నాను. ఇక్కడ ఏటీఎమ్‌లో రూ.15వేలు డ్రాచేసి పిల్లలకు బట్టలుతీసేందుకు విజయనగరం వెళ్లాలనుకున్నాను. ఇందులోనుంచి డబ్బులు రాకపోవడంతో ఆవాక్కయ్యాను. ఇప్పటికే పండగ దగ్గరపడింది. ఈ పని వాయిదా వేయడానికి కుదరదు. సంకాంతిపండగ ముందు ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని అనుకోలేదు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ఏటీఎమ్‌లలో నగదు అందుబాటులో ఉంచాలని కోరుతున్నాను.

సంక్రాంతి సరకులు కొనాలనుకున్నా..



నా పేరు **రౌతు అరుణకుమార్** మాది వీరఘట్టం మండలం కొంచగ్రామం. నేను వీరఘట్టం ఏటీఎమ్ నుంచి రూ. 20వేలు నగదు ఉపసంహరించుకోవాలని వచ్చా. ఇక్కడ చూస్తే ఇవి పనిచేయడంలేదు. వీరఘట్టంలో మూడు ఏటీఎమ్‌లు తిరిగాను. ఎక్కడ వీటి నుంచి డబ్బులు రావడంలేదు. ఇప్పటికే పాత అప్పులు ఉన్నాయి. వారు ఒత్తిడి తేవడంతో ఈరోజు ఎలాగైన వీటిని తీర్చేయాలనుకున్నాను. ఇంటికి వెళ్లేసరికి అప్పులు వాల్లు డబ్బులుకోసం ఎదురుచూస్తారు. ఈరోజు వారికి ఏమి సమాధానం చెప్పాలో తెలియడంలేదు. అత్యవసర పరిస్థితుల్లో ఏటీఎమ్‌లు ఉపయోగపడతాయని బ్యాంకులో డబ్బులు నిల్వ ఉంచుకున్నాను. ఇక్కడ చూస్తే పరిస్థితి ఇలా ఉంది. భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలి.

-న్యూస్‌టుడే, వీరఘట్టం గ్రామీణం

రూ. వేయి సైతం లభించలేదు



కొత్తూరులోని భారతీయ స్టేట్‌బ్యాంక్ ఏటీఎంలో నగదు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందిగా ఉంది. అత్యవసరం కావడంతో రూ. వేయి తీసేందుకు ఏటీఎంకు వెల్లగా నగదు అందుబాటులో లేదని చూపించింది. ఏటీఎం ఉందనే దీమాతో కొత్తూరు వచ్చేశాం. తీరా ఇక్కడ నగదు లభించలేదు. దీంతో చేసేది లేక ఉసూరామంటూ తిరిగి ఇంటికి రావాల్సి వచ్చింది. తమ అవసరం తీరకుండానే ఇంటికి వచ్చేశాం. గత కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది.

-కె.హరికృష్ణ, ఘనసర, భామిని మండలం

చాలా ఇబ్బందిగా ఉంది



ఏటీఎంల నుంచి నగదు రాకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉంది. సీతంపేటలోని స్టేట్‌బ్యాంకు ఏటీఎం గత కొన్ని నెలలుగా పనిచేయడం లేదు. బ్యాంకులోని స్వైపింగ్ మిషన్‌తోనైనా నగదు ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. అత్యవసరమైనా అప్పులు చేసుకోవాల్సిన పరిస్థితి కలుగుతుంది. పండగ ముందర కావడంతో నగదు కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తుంది. ఉద్యోగులతోపాటు సామాన్యులు, గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుకు వచ్చిన అనేక మంది ఉసూరామంటూ తిరిగి వెళ్లారు. నగదు సమస్య తీర్చేలా చర్యలు చేపట్టాలి.

–కె.సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు, గి.స.శాఖ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, సీతంపేట

-న్యూస్‌టుడే, సీతంపేట

బీఈడీ కళాశాలకు గుర్తింపు


మాట్లాడుతున్న కళాశాల ప్రధానాచార్యులు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సీఎల్‌నాయుడు బీఈడీ కళాశాలకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించిందని కళాశాల ప్రధానాచార్యులు కె.స్వర్ణలత తెలిపారు. శనివారం కళాశాలలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. బెంగుళూరుకు చెందిన హయ్యర్ ఎడ్యుకేషన్ రివ్యూ అధికారులు జాతీయస్థాయిలో బీఈడీ కళాశాలలను పరిశీలనలో తమ కళాశాలకు జాతీయస్థాయిలో 20వస్థానం లభించందన్నారు. వీరు విడుదల చేసిన పుస్తకంలో తమ కళాశాల స్థానం పొందిందన్నారు. కళాశాల వసతి, నాణ్యమైన విద్యతోపాటు ఇతర అంశాలను పరిగణలోనికి తీసుకుంటారన్నారు. 2002 నుంచి కళాశాలలో బీఈడీ తరగతులు ప్రారంభించామని అప్పటి నుంచి నాణ్యమైన విద్యాభోదన అందిస్తున్నామన్నారు. తమ కష్టానికి తగ్గగుర్తింపు లభించదన్నారు. ఈ సమావేశంలో కరెస్పాండెంట్ సీఎల్‌నాయుడు, పరిపాలనాధికారి సీహెచ్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురిపై కేసు నమోదు

సతివాడ(భామిని), న్యూస్‌టుడే : సతివాడ గ్రామంలో బోరు విషయమై చోటు చేసుకున్న ఘర్షణలో మహిళపై దాడి చేసిన ఐదుగురిపై కేసు నమోదు చేశారు. బత్తిలి ఎస్ఐ ముకుందరావు తెలియజేసిన వివరాల మేరకు... సతివాడ గ్రామంలో పతివాడ పగడాలమ్మ ఇంటి ముందు ఒక బోరు ఉంది. ఆ బోరుకు మందు ప్లాట్‌పాం పూర్తిగా లేదు. మూడు రోజు క్రితం బోరు బాగు చేసేందుకు, కాలువ తవ్వేందుకు నీటి సంఘం అధ్యక్షులు పిన్నింటి సంజీవరావు, ఆయన కుమారు పిన్నింటి శ్రీకాంత్‌తోపాటు మరో ముగ్గురు వ్యక్తులు జేసీబీతో వెళ్లారు. పనులు చేసేందుకు పగడాలమ్మ అడ్డుచెప్పడంతో మాటా మాట పెరిగింది. దీంతో సంజీవరావు మిగిలినవారితోకలిసి ఆమెపై దాడి చేశారు. దీంతో పగాలడమ్మ తనపై దాడిచేయడమేకాక ఆసభ్యంగా ప్రవర్తించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ మేరకు బత్తిలి ఎస్సై గ్రామంలో విచారించి కేసు నమోదు చేశారు.

నేడు ఉద్యోగుల సాధన సమితి సమావేశం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాతపింఛను విధానం కొనసాగించాలని కోరుతూ ఆదివారం సాయంత్రం ఉపాధ్యాయులు, ఎన్‌జీవోలు, ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నామని ఎన్‌జీవో సంఘ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లిల్లీపుష్పనాథం, రంగాచారిలు తెలిపారు.

నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

సీతంపేట, న్యూస్‌టుడే: బోయ, వాల్మీకి కులస్తులను గిరిజన జాబితాలో చేర్చుతూ శాసనసభలో చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి డిమాండ్ చేశారు. సీతంపేట ఐటీడీఏ ముఖ ద్వారం వద్ద ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుపుతున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని పాలకొండ ఎమ్మెల్యే వి.కళావతితో కలిసి ఆమె శనివారం సందర్శించి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఎంపీపీ ఎస్.లక్ష్మి, సర్పంచి గోపాల్, ఎస్.చంద్రశేఖర్ సంఘీభావం తెలిపారు. నిమ్మక కాంతారావు, ఎస్.పి.పెంటయ్య, హిమరక ప్రసాద్, ఎన్.రాజారావు, బి.శ్రీనివాసరావు, ఎం.రామారావు, వి.భానుచందర్, గణేష్, పూతికవలస ఎంపీటీసీ లక్ష్మితో పాటు పూతికవలస పంచాయతీ గిరిజనులు పాల్గొన్నారు.


నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేస్తున్న వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి, ఎమ్మెల్యే కళావతి

మారుమూల ప్రాంతాలకు గ్యాస్ సరఫరా

భామిని, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాలకు కూడా గ్యాస్‌ను సరఫరా చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. శనివారం భామినిలో చేపట్టిన హెచ్.పి.గ్యాస్ గోదాం నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గోదాం నిర్మాణ పనులు ఈ నెలలో పూర్తి చేసి ఫిబ్రవరి నెలలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ గోదాంను నిర్మిస్తే ఈ మండలవాసులకే కాకుండా పక్క మండలాలకు ఇబ్బందులు తీరుతాయని పేర్కొన్నారు. మెళియాపుట్టి వంటి మారుమూల గిరిజన ప్రాంతాలకు గ్యాస్‌ను నేరుగా పంపణీ చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యం, జీఎస్‌వో మోహనరావు, వీఆర్వో గిరి తదితర అధికారులు పాల్గొన్నారు.


గోదాంను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ చక్రధర్‌బాబు, ఇతర అధికారులు

సీతారాములకు లక్షపుష్పార్చన

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక సీతారామస్వామి ఉత్సవమూర్తులకు శనివారం లక్ష పుష్పాలతో అలంకరించారు. పలు రకాల పుష్పాలతో స్వామివారిని ఆలయ అర్చకులు ఛామర్తి వెంకట రామాచార్యులు అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పుష్పాలతో అలంకరణ

24 నుంచి జిల్లా మహాసభలు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సీపీఐ జిల్లా 23వ మహాసభలు ఈ నెల 24, 25 తేదీల్లో నరస్నపేటలో నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికలను శనివారం ఆ పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. మండల కార్యదర్శి డి.అప్పలనాయుడు, డివిజన్‌నాయకులు పి.రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్.రాజపురంలో స్వచ్ఛభారత్


వీధులు శుభ్రం చేస్తున్న విద్యార్థులు

వీరఘట్టం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎమ్.రాజపురం గ్రామంలో శనివారం వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణతోపాటు, అన్ని వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గంగంపేట గిరిజన గ్రామంలో బహిరంగ మలవిసర్జనపై సర్వే నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన సభలో 'గ్రామీణాభివృద్ధిలో యువత పాత్ర' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కె.రవిశంకర్, అధ్యాపకులు ఆర్.రామకృష్ణ, కె.అమ్మన్నాయుడు పాల్గొన్నారు

ఆర్టీసీ సమాచారం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో అయిదు నుంచి 12 ఏళ్ల వయస్సు ఉన్న చిన్నారులు అర్ధటికెట్‌తో ప్రయాణించవచ్చు. బస్సుల్లో ప్రయాణించే వృద్ధులు తమతోపాటు ఆధార్ ప్రతిని తెచ్చుకోవాలని ఆర్టీసీ డిపో ప్రబంధకులు ధీరజ్ చెబుతున్నారు.

పలాస

నేడు వజ్రపుకొత్తూరులో 5కె రన్

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే : వజ్రపుకొత్తూరులో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం అంశాల్లో భాగంగా వజ్రపుకొత్తూరు నుంచి నువ్వలరేవు వరకు 5కె రన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తిరుమలరావు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభించే 5కె రన్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.

ఉల్లాసంగా క్యారమ్స్ పోటీలు

పలాస క్రీడలు, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పలాస మండలంలోని బొడ్డపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. ఇందులో విజేతలుగా రాకేష్ జట్టు, రన్నర్స్‌గా నితిష్ జట్టు నిలిచారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసదాస్, వ్యాయామవిద్య ఉపాధ్యాయుడు సీహెచ్.ఆర్.రాంజీ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్రాంతి తర్వాత కఠిన నిర్ణయాలు

మరుగుదొడ్ల విషయంలో మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్య



పలాస మండలం రంగోయి జన్మభూమి-మా ఊరు గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

రంగోయి(కాశీబుగ్గ), న్యూస్‌టుడే: ప్రతిఒక్కరి చేతిలో రూ. 20వేలు విలువైన సెల్‌ఫోన్ ఉంటుంది. కానీ వారిళ్లల్లో మరుగుదొడ్డి మాత్రం ఉండటం లేదు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో శ్రీకాకుళం జిల్లా మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకబడిందని ముఖ్యమంత్రే స్వయంగా ప్రకటించారు. ఈవిషయంలో ఒక మంత్రిగా నేను సిగ్గుపడుతున్నాను. అందుకే ఈ విషయంలో సంక్రాంతి తర్వాత కఠిన నిర్ణయాలు ఉంటాయని మంత్రి కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పలాస మండలంలోని రంగోయిలో శనివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతీఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరన్నారు. జిల్లాలోని ఉద్దానం ప్రాంతంలో



3వ వార్డులో సభలో మాట్లాడుతున్న తెదేపా నాయకుడు

కిడ్నీ వ్యాధిని పూర్తి స్థాయిలో రూపుమాపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక జిల్లాలో ఐదు డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.2,500లు పింఛన్ అందజేయడం జరుగుతుందని, ఉచితంగా మందులు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రూ.10 కోట్లు కేటాయించారన్నారు. ఎంపీ రామ్మోహన్నాయుడు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాల్లో గ్రామాల అభివృద్ధి కోసం సమగ్రమైన చర్చ జరగాలన్నారు. జిల్లాలో వచ్చే ఖరీఫ్ నాటికి రెండు పంటలకు వంశధార నీరందించడం జరుగుందన్నారు. ఆఫ్‌షోర్ జలాశయానికి రూ.464కోట్లు నిధులు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నిరంతరంశ్రమిస్తున్నారన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పి.విఠల్‌రావు, జన్మభూమి పరిశీలకులు సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ పలాస మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణకుమార్‌లు మాట్లాడారు. గ్రామసభలో మామిడిమెట్టు సర్పంచి బి.శాంతమ్మ, ఎమ్పీటీసీ సభ్యురాలు బి.రూపావతి, మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రమణ్యం, ఎమ్పీడీవో సూర్యనారాయణ, ఉప తహసీల్దార్ బి.పాపారావు పాల్గొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పలువురు లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పత్రాలు అందజేశారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడు చిన్నపాపను ఎత్తుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది.

నువ్వలరేవు, (వజ్రపుకొత్తూరు): నువ్వలరేవు, అనంతగిరి, ఉంద్రుకుడియా పంచాయతీల్లో నేడు (7న) ఎంపీడీవో తిరుమలరావు, తహసీల్దార్ రమణయ్య నేతృత్వంలో జన్మభూమి-మాఊరు సభలను నిర్వహించనున్నారు. ఆయా పంచాయతీ ప్రజలు సభలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

యూఆర్‌కేపురం, అమలపాడు, కేఆర్‌పేట, గోవిందపురం(వజ్రపుకొత్తూరు గ్రామీణం), న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు సభలు వాడీవేడిగా సాగాయి. అమలపాడులో తహసీల్దార్ రమణయ్య నేతృత్వంలో జరిగిన ఈసభలో పింఛన్లు, కాలనీ ఇళ్ల మంజూరులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, రెవెన్యూ రికార్డులు అస్థవ్యస్థంగా ఉన్న విషయమై పలుమార్లు రెవిన్యూ అధికారులకు తెలియజేసినా సరిచేయలేదంటూ గ్రామానికి చెందిన కారాడ గిరిబాబు అధికారులు, స్థానిక నాయకులను నిలదీశారు. గోవిందపురం సభలో పింఛన్లు, మరుగుదొడ్లు, కాలనీ బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం చేస్తున్నారని మహిళలు నిలదీశారు. స్థానిక వైకాపా నేత పి.శ్రీనివాసరావు జలసిరి పథకం కేవలం అధికార పార్టీ వారికే ఇచ్చారు తప్ప లబ్ధిదారులకు ఇవ్వకపోవడం సరికాదని ఈవిషయంలో అధికారుల నిర్లక్ష్యం తగదని ధ్వజమెత్తారు. ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తెదేపా మండల అధ్యక్షుడు జి.పాపారావు, మాజీఅధ్యక్షుడు ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

పలాస : పురపాలక సంఘంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి దిశగా వెళుతున్నామని భవిష్యత్తులో మీరంతా చేయూతనిస్తే మరింతగా అభివృద్ధి చేసేందుకు అవకాశం దొరుకుతుందని పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు జి.సూర్యనారాయణ తెలిపారు. శనివారం 3వ వార్డు తాళభద్ర, 11, 12వార్డుల పరిధిలో కాశీబుగ్గ ఆశ్రమం వద్ద జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. తాళభద్ర గ్రామంపై అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధి వైపు చూడలేదని రోడ్లు, కాలువల కోసం విన్నపాలు చేసినా పట్టించుకొనే పరిస్థితి లేదని గ్రామస్థులు తెలిపారు. జన్మభూమి కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణను వేదిక పైకి పిలవకపోవటంతో గ్రామస్థులంతా నిరసన వ్యక్తంచేయటంతో పట్టణ తెదేపా అధ్యక్షుడు ఎల్.కామేశ్వరరావు సర్దిచెప్పారు. కౌన్సిలర్లు ఎం.సురేష్‌బాబు, ఎం.కృష్ణారావు, బి.రేవతి, ఆసుపత్రి అభివృద్ధికమిటీ అధ్యక్షుడు జి.కృష్ణారావు పాల్గొన్నారు.

దోయి సాగరం ఆక్రమణ తొలగించాలి

అంబుసోలి గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 242/2లో ఉన్న 37 ఎకరాల చెరువు ఆక్రమణలతో నిండిపోతుందని అధికారులకు విన్నవించినా నేటివరకు ఆక్రమణలు తొలగించకుండా వదిలేశారని నర్సిపురం నీటిసంఘం సభ్యులు టి.గణేష్ పురపాలక సంఘం కమిషనర్ ఎన్.రమేష్‌నాయుడుకు వినతి పత్రం అందించారు. రెవెన్యూ, పురపాలక సంఘం అధికారులు స్పందించి దోయిసాగరం ఆక్రమణలను తొలగించాలని కోరారు. వినతి అందించినవారిలో ఎల్.పెంటయ్య, డి.కృష్ణారావు, పి.ఏకాశి, బి.రామయ్య ఉన్నారు.



గోవిందపురం జన్మభూమి సభలో అధికారులను నిలదీస్తున్న మహిళలు

అంబుగాం, లోహరిబంద, దున్నూరు, బేతాళపురం (మందస), న్యూస్‌టుడే : మహిళా సాధికారతే లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం కృషి చేస్తుందని తెదేపా జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష అన్నారు. మందస మండలంలోని అంబుగాం, లోహరిబంద, దున్నూరు, బేతాళపురంలో శనివారం 'జన్మభూమి-మాఊరు' సభలు జరిగాయి. అంబుగాం సభలో శిరీష పాల్గొని మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలుచేసిన సంక్షేమ ఫలాలను చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చంద్రన్న కానుకతో పాటు ఆడపిల్లలకు చంద్రన్న పెళ్లికానుక అమల్లోకి తెస్తున్నారని, ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం చేయనున్నారని తెలిపారు. హిజ్రాలకు పింఛను కల్పించినట్లే ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ఒంటరి మహిళలకు పింఛన్లు ఇవ్వనున్నారన్నారు. శిరీషతో ఎంపీపీ దాసరి జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు సవర కుమారి, తెదేపా మండల అధ్యక్షులు దాసరి తాతారావు, మండల ప్రతినిధి సార దూర్వాసులు ఉన్నారు.



మందస : అంబుగాం జన్మభూమి సభలో మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష

సీఎం వైఖరిని ఖండిస్తున్నాం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే : మత్స్యకారులను బెదిరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు మాట్లాడడం సరికాదని, ముఖ్యమంత్రి వైఖరిని ఖండిస్తున్నమని మండల వైకాపా మత్స్యకార నాయకులు పేర్కొన్నారు. శనివారం వజ్రపుకొత్తూరులో వారు మాట్లాడుతూ.. విశాఖపట్నంలో సీఎం చంద్రబాబునాయుడిని ఎస్టీలో చేర్చాలని వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌తో పాటు మత్స్యకార నాయకులపై మండిపడడం ఎంతవరకు సబబు అన్నారు. సీఎం తీరుపై నిరసనలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల మత్స్యకార నాయకులు పుక్కళ్ల గురయ్యనాయుడు, కొమర సింహాచలం, వంక రాజు, లండ రామలింగం, వడ్డి కరుణాకర్, యర్రయ్య, బి.జోగారావు తదితరులు ఉన్నారు.

చెంబుకు ఇక సెలవు

పలాస పట్టణం, న్యూస్‌టుడే: చెంబుకు సెలవు చెప్పారు. ఇక నీవద్దంటూ దానికి పాడికట్టి శవయాత్ర నిర్వహించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం పట్టణంలోని పలు వీధుల్లో శవయాత్ర నిర్వహించి, నినాదాలు చేస్తూ స్వచ్ఛత ప్రాధాన్యంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు

మంత్రి మెచ్చిన థింసా నృత్యం

కొండలోగాం (మందస), న్యూస్‌టుడే : మందస మండలంలోని కొండలోగాం పంచాయతీ పట్టులోగాం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలు పలాస మండలంలోని రంగోయిలో శనివారం జరిగిన జన్మభూమి సభ వద్ద థింసా నృత్యం ప్రదర్శించారు. ఈ ప్రదర్శన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడుతో పాటు అధికారులు, ప్రజలను ఆకట్టుకుంది. బాలికల నృత్యానికి మంత్రి మెచ్చి పురసారాన్ని బహుకరించారు. ఆ పురస్కారాన్ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వల్లభ మల్లన్న, ఉపాధ్యాయులు బాలికలకు అందజేశారు. ఈసందర్భంగా బాలికలను సన్మానించారు.



పురస్కారాన్ని బాలికలకు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు మల్లన్న

మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

చినకొత్తూరు, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : మత్స్యకార గ్రామం చినకొత్తూరులో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయనున్నట్లు తెదేపా నాయకుడు, మత్స్యకార ప్రతినిధి వంక నాగేశ్వరరావు అన్నారు. శనివారం వజ్రపుకొత్తూరు పంచాయతీ పరిధిలో చినకొత్తూరులో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు హేమంతతో కలిసి పర్యటించారు. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే శివాజీ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి అభివృద్ధికి చొరవ తీసుకుంటున్నట్లు చెప్పారు. స్థానిక మత్స్యకార సోసైటీ అధ్యక్షుడు అడ్ల నీలాద్రి, వార్డు సభ్యుడు ఉన్నారు.

విద్యార్థుల ఉన్నతకి కృషి

ధర్మపురం, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : తెదేపా ప్రభుత్వం అనేక విద్యా సంక్షేమపథకాలు అమలుచేస్తూ విద్యార్థులకు ఉన్నతికి కృషి చేస్తున్నట్లు పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రెల్ల దానయ్య అన్నారు. శనివారం మండలంలోని ధర్మపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి.ఆనందరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, మధ్యాహ్నభోజన పల్లాలను అందజేశారు. ఉపాధ్యాయులు జయరాం, శ్రీనివాసబాబ్జి, విజయలక్ష్మీ, కవిత పాల్గొన్నారు.

కాలువలపై దృష్టి పెడతాం

పలాస, న్యూస్‌టుడే : పురపాలక సంఘంలో కాలువల్లో మురుగునీటి నిల్వలతో ఇబ్బంది వస్తోందని సంక్రాంతి తర్వాత ప్రధాన కాలువల్లో పూడికలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని పురపాలక సంఘం అధ్యక్షుడు కె.పూర్ణచంద్రరావు అన్నారు. శనివారం ఉదయం కాశీబుగ్గ బస్టాండ్, పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాలను పరిశీలించారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చెత్త తొలగించేలా చూడాలని కోరారు. కమిషనర్ ఎన్.రమేష్‌నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ దరి జేఆర్‌పురానికి చెందిన రైల్వే విశ్రాంత ఉద్యోగి కె.రాజారావు(62) శనివారం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు పలాస జీఆర్పీ హెచ్‌సీ కోదండరావు పేర్కొన్నారు. తాళభద్ర గేటు సమీపంలో ఆత్మహత్యకు పాల్పడటంతో శరీరం నుంచి తల వేరైందన్నారు. రాజారావుకు నలుగురు కుమార్తెలు ఉన్నారని, భార్య ఇటీవలే మృతి చెందిందని, పూర్తి వివరాలు అందాల్సి ఉందని హెచ్‌సీ పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

బైపల్లి, బాతుపురం, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : మండలంలోని బైపల్లి, బాతుపురంలో ఇటీవల మృతిచెందిన తామాడ జోగులు, ముఖలింగం, సైని కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను పలాస నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త డా. సీదిరి అప్పలరాజు శనివారం పరామర్శించారు. మృతిపై సంతాపం వ్యక్తంచేస్తూ సానుభూతిని తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం అవసరం

చినవంక, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు సహకారం ఎంతైనా అవసరముందని ప్రధానోపాధ్యాయురాలు సుశీల అన్నారు. శనివారం మండలంలో చినవంక ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. బడిబయట పిల్లలు లేకుండా బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వబడి బలోపేతానికి కృషి చేయాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు పాటు పడాలన్నారు. ఉపాధ్యాయుడు సీహెచ్.ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై అడవి పంది దాడి

బుడార్శింగి (మందస) : మందస మండలంలోని బుడార్శింగి పంచాయతీ పెడంగోకు చెందిన కార్జి దుర్జో(35)పై అడవి పంది శనివారం దాడి చేసి బలంగా గాయపరిచింది. దుర్జో ఎప్పటిలాగే ఉదయం చెరువు వైపు బహిర్భూమికి వెళ్లాడు. పొదల్లోంచి ఒక్కసారితో అడవి పంది అతడిపై దాడికి పాల్పడింది. ఎడమకాలు తొడపై బలంగా గాయపరిచింది. ఈ ప్రమాదంలో చిక్కుకున్న దుర్జో కేకలు వేయడంతో గ్రామస్థులు కర్రలు పట్టుకొని పరుగులెత్తడంతో పంది పారిపోయిందని గ్రామస్థులు తెలిపారు. బాధితుడి 108లో తరలించారు.

పలాస

ఘనంగా అన్న దానం

పలాస, న్యూస్‌టుడే : పలాస వెంకటేశ్వర దేవాలయంలో శనివారం అన్నదానం ఘనంగా జరిపారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఆలయప్రాంగణంలో భక్తులకు 19వవార్డు కౌన్సిలర్ నాగరాణిపాత్రో ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిపారు. ఆలయంలో పూజలుచేశారు. కార్యక్రమంలో పి. శ్రీనివాసాచార్యులు, దుర్గాప్రసాద్‌పాత్రో, రామకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

ఆరుబయట చెత్త కనిపిస్తే... జరిమానా

సంపూర్ణ స్వచ్ఛతకు నేటినుంచి శ్రీకారం



ఇలా ఆరుబయట చెత్త కనిపిస్తే జరిమానా చెల్లించక తప్పదు

పలాస, న్యూస్‌టుడే : పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో సంపూర్ణ స్వచ్ఛతకు అడుగులు వేస్తోంది. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు 25 వార్డుల పరిధిలో ప్రధాన సమస్యగా ఉన్న చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టిసారించేందుకు సిద్ధమవుతోంది. ప్రధానంగా కె.టి.రోడ్, పాత జాతీయ రహదారుల్లో నిత్యం చెత్తతో అపరిశుభ్రంగా కనబడుతుండటంతో పురపాలక యంత్రాంగం వినూత్న తరహాలో చెత్త నివారణకు నడుంబిగిస్తోంది. పురపాలక సంఘంలో 18 టన్నుల వరకు చెత్త సేకరణ జరుగుతుండగా పారిశుద్ధ్య సిబ్బంది పరిశుభ్రం చేసిన గంటల వ్యవధిలోనే రోడ్డు పైకి చెత్త చేరుతోంది. దీంతో పురపాలక సంఘంకు చెత్త సేకరణ తలనొప్పిగా తయారవుతోంది.

ఆరుబయట వేస్తే జరిమానా: పురపాలక సంఘంలో ఆరుబయట చెత్త వేస్తే జరీమానా విధించేలా ప్రణాళిక సిద్ధంచేశారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేస్తే రూ.500 అక్కడికక్కడే విధిస్తారు. బహిరంగ ప్రదేశాల్లో మూత్రవిసర్జన లేదా ఉమ్మి వేసినా రూ.500 వసూళ్లు చేస్తారు. ప్రధాన రోడ్లతో పాటు వీధుల్లో చెత్త వ్యక్తులు లేదా సంస్థలు రూ.250 నుంచి రూ.350 వసూలు చేస్తారు. పందులు, మేకలు, పశువులను విచ్చలవిడిగా రోడ్లపై విడిచిపెట్టే యజమానుల నుంచి రూ.500 నుంచి రూ.1000 వసూలు చేస్తారు. పశువులను రోడ్లపై విడిచిపెడితే సమీపంలోని గోశాలకు తరలించి ఆయా ఖర్చులు సంబంధిత యజమాని నుంచి వసూలు చేస్తారు.

అవగాహనతో ప్రారంభం: పురపాలక సంఘంలో ఆరుబయట చెత్త నివారణలో భాగంగా ముందుగా వ్యాపారస్తులతో అవగాహన చేపడతారు. వ్యాపారుల దుఖాణాల వద్ద డస్ట్‌బిన్లు ఏర్పాటుచేసి అందులో చెత్త వేసేలా చూడాల్సి ఉంటుంది. పురపాలక వాహనం లేదా పారిశుద్ధ్య సిబ్బంది దుఖాణాల వద్ద ఉంచే డస్ట్‌బిన్‌ల నుంచి చెత్త సేకరించి డంపింగ్‌యార్డ్‌కు తరలిస్తారు. పారిశుద్ధ్య సిబ్బంది పరిశుభ్రం చేసిన తర్వాత రోడ్డుపై చెత్త వేస్తే ఆయా దుకాణదారుల నుంచి జరీమానా వసూలుచేస్తారు. వీదుల్లోని మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి వీధుల్లో కాలువల్లో చెత్త వేయకుండా డస్ట్‌బిన్‌లలో వేసేలా అవగాహన కల్పిస్తారు. ప్రతీరోజు వీధుల్లోని మహిళాసంఘాల ప్రతినిధులు పర్యవేక్షణ జరిపి స్వచ్ఛ వీధులుగా తయారుచేస్తారు.



పలాసలో ఏర్పాటుకు సిద్ధం చేసిన ఫ్లెక్సీలు

అవగాహనతో ప్రారంభిస్తున్నాం: పురపాలక సంఘంలో ప్రధాన సమస్యగా ఉన్న చెత్తపై దృష్టిసారించాం. జంట పట్టణ ప్రజలంతా విచ్చలవిడిగా చెత్తవేస్తుండడంతో ఇబ్బందిగా మారుతుందనే విషయాన్ని గమనించాం. ముందుగా వ్యాపారవర్గాలతో సమావేశమై దుకాణాల ముందు డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. రోడ్డుపై చెత్త వేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుని జరీమానా విధిస్తాం. - **ఎన్.రమేష్‌నాయుడు, కమిషనర్, పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం.**

చెత్త నుంచి సంపద కేంద్రాలతో ప్రయోజనం

కేఆర్‌పేట(వజ్రపుకొత్తూరు గ్రామీణం), న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపద తయారుకేంద్రాల ద్వారా ప్రయోజనం చేకూరుతుందని ప్రతీ పంచాయతీ ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు చెప్పారు. వజ్రపుకొత్తూరు మండలంలో 18 చోట్ల ఈకేంద్రాలు మంజూరుకాగా డోకులపాడు, వజ్రపుకొత్తూరు గ్రామాల్లో ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. శనివారం కేఆర్‌పేటలో జరుగుతున్న వీటి పనులను ఆయన పరిశీలించారు. ఇక్కడ రూ.2.80 లక్షలతో ఎస్‌డబ్ల్యూపీసీ నిధులతో వీటి పనులు సాగుతున్నాయి. ప్రతీ పల్లెలో ఎక్కడా బహిరంగ స్థలాల్లో చెత్త వేయకుండా జనాభా ఆధారంగా గ్రామాలకు ఇస్తున్న చెత్త సేకరణ తొట్టెల్లో చెత్తను వేసి దానిని సంపద తయారీకేంద్రాలకు తరలించి తద్వారా సంపదను సృష్టించుకోవాలన్నారు. ఎంపీడీవో వి.తిరుమలరావు, సర్పంచి కె.దానేసు, గృహనిర్మాణ శాఖాధికారి రామ్మోహన్‌రావు, పంచాయితీ కార్యదర్శి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కేఆర్‌పేట బీచ్ వద్ద ఏర్పాటుచేస్తున్న చెత్తనుంచి సంపద తయారీకేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

పూండి(వజ్రపుకొత్తూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు అమలవుతున్న కంట్రిబ్యూటరీ పింఛను పథకం (సీపీఎస్) రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ బాధితులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈమేరకు శనివారం యూఆర్‌కేపురం, అమలపాడు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి సభల్లో ఎంపీపీ జి.వసంతరావుకు, ఎంపీడీవో తిరుమలరావుకు వినతిపత్రం అందించారు. ఈ విధానంతో ఉద్యోగులకు పదవీవిరమణ అనంతరం ఎలాంటి ఆర్థికభద్రత ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 13 ఏళ్లలో అనేకమంది ఉద్యోగులు మరిణించగా వారి కుటుంబాలకు ఎలాంటి ఆర్థికప్రయోజనాలు అందలేదన్నారు. వినతిపత్రాలు ఇచ్చినవారిలో కె.త్రినాధ్‌రెడ్డి, కె.రాజు, ఇందిరాప్రియదర్శిని, హరికృష్ణ, అప్పారావు, పాపారావు, తదితరులు ఉన్నారు.



సీపీఎస్ రద్దు కోరుతూ ఎంపీపీకి వినతిపత్రం అందిస్తున్న వీఆర్‌వోలు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు

గంగువాడలో రచ్చబండ

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస మండలంలోని గంగువాడ పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం రాత్రి రచ్చబండ నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డా.ఎస్.అప్పలరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పైల చిట్టి, పి.జోగారావు, గొర్లె వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభ.. మురుగు కూపంతో వ్యథ

దున్నూరు (మందస), న్యూస్‌టుడే : మందస మండలంలోని దున్నూరులో శనివారం జన్మభూమి సభను నిర్వహించారు. సభ పక్కనే గొయ్యిలో మురుగునీరు నిలిచి ఉండడంతో భరించలేని దుర్వాసనతో అధికారులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దుర్గంధం వెదజల్లకుండా గొయ్యి చుట్టూ కనీసం బ్లీచింగుపౌడరు అయినా చల్లలేదు. సభలో స్వచ్ఛత సాధన కోసం అధికారులు, నాయకులు ప్రసంగాలు చేశారు. కళ్ల ముందు కనిపిస్తున్న అపరిశుభ్రతను గురించి ఎవరూ ప్రస్తావించకపోవడం గమనార్హం.



దున్నూరులో జన్మభూమి సభ చెంతన మురుగుకూపం

రేషన్ కార్డుల కోసం నిలదీత

పెదంచల(కాశీబుగ్గ), న్యూస్‌టుడే: పలాస మండలంలోని పెదంచలలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో రేషన్ కార్డుల కోసం పలువురు నిలదీశారు. దీనిపై తహసీల్దార్ కల్యాణచక్రవర్తి సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాలో పేరు నమోదు చేసుకోవాలి

పలాస, న్యూస్‌టుడే: ప్రతీఒక్కరూ చంద్రన్న బీమా పథకంలో నమోదుచేసుకోవాలని పురపాలక సంఘం అధ్యక్షుడు కె.పూర్ణచంద్రరావు అన్నారు. శనివారం కాశీబుగ్గలో 11వ వార్డుకు చెందిన బి.పైడిరాజు మృతిచెందటంతో ఆయన భార్య జ్యోతికి రూ.5వేలు నగదు అందజేశారు. సి.ఒ.వినోద్, బీమామిత్ర తులసీ, తెదేపా నాయకులు బి.శ్రీను, సింహాచలం పాల్గొన్నారు.

పచ్చదనం కాపాడాలి

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: మొక్కలు నాటి పచ్చదనం కాపాడాలని కాశీబుగ్గ సాయిశిరీష డిగ్రీ, శ్రీమేథ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ బి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. డిగ్రీ, జూనియర్ కళాశాలల ఎన్ఎస్ఎస్ వంటీర్లచే కాశీబుగ్గ దరి పెంటిభద్రలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శనివారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడారు. తర్వాత శ్రమదానం చేశారు. ఎన్ఎస్ఎస్ పీవోలు భుజంగరావు, మేఘూరావు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు, ఉపన్యాసకులు

పాఠశాల ప్రగతికి దాతల చేయూత

ఎంఎన్‌పేట(వజ్రపుకొత్తూరు గ్రామీణం): పాఠశాల ప్రగతికి దాతలు ముందుకొచ్చి చేయూతనివ్వడం అభినందనీయమని సర్పంచి చిన్నారావు చెప్పారు. వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో శనివారం ప్రభుత్వం విద్యార్థులకు అందించిన యూనిఫాంలను ఆయన పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కె.గోపాలరావు రూ.15వేలు విలువైన మైక్‌సెట్ అందించారు. అభయాంజనేయ సేవాసంఘం వారు రూ.15వేలతో పాఠశాలకు పెయింటింగ్ వేయించారు. గ్రామానికి చెందిన జగదీష్ రూ.5వేలతో పాఠశాల గోడలపై దేశనాయకుల బొమ్మలు వేశారు. వీరిని సర్పంచి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు మాధవరావు, ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



ఎంఎన్‌పేటలో చిన్నారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచి చిన్నారావు

ఉద్యమ నేత బాలకృష్ణమ్మ

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ ఉద్యమనేత మార్పు బాలకృష్ణమ్మ అని పలువురు ఏపీటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. బాలకృష్ణమ్మ వర్ధంతి సభ కాశీబుగ్గలోని సాయికాలనీ పాఠశాలలో ఏపీటీఎఫ్‌చే శనివారం నిర్వహించారు. తొలుత బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, సమాజం కోసం బాలకృష్ణమ్మ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి.వై.రెడ్డి, ఎన్.ప్రభాకరరావు, రవి, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.



మార్పు బాలకృష్ణమ్మ చిత్ర పటానికి పూల మాలవేస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

గో మాంసం అక్రమ రవాణా..?

మందస, న్యూస్‌టుడే : పశ్చిమబెంగాల్ నుంచి గోమాంసంతో చిత్తూరు వైపు వెళ్తున్న ఓ ఏసీ కంటైనర్ మందస సమీపంలో జాతీయరహదారిపై శనివారం ఆగింది. ఆ కంటైనర్ నుంచి దుర్వాసన రావడంతో ఆ ప్రాంతంలోని కొందరు అందులో ఏమి వెళ్తుంది..? అని డ్రైవరు, క్లీనరులను ప్రశ్నించారు. దీంతో వారు తడబడి అడిగినవారిపై తిరగబడే ప్రయత్నం చేశారు. అంతలో కంటైనర్ కేబిన్‌లోకి వెళ్లి ప్రశ్నించినవారిలో ఇద్దరు వ్యక్తులు అక్కడ ఉన్న పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో డ్రైవరు, క్లీనరు కంటెయినర్‌తో వేగంగా ముందకువెళ్లిపోయారు. దీంతో గోమాంసం అయి ఉంటుందని, అక్రమంగా తరలిస్తున్నారని అనుమానించి స్వాధీనం చేసుకున్న పత్రాలను మందస పోలీసులకు సమర్పించినట్లు తెలిసింది. దీనిపై మందస పోలీసులు జిల్లా వ్యాప్తంగా పోలీసులకు సమాచారం అందించి అప్రమత్తం చేయడంతో కంటైనర్‌ను కోటబొమ్మాళి పోలీసులు పట్టుకున్నారన్నారు. కాగా ఈ విషయం గురించి మందస ఎస్ఐ రవికిరణ్‌ను వివరణ కోరగా పలాస మండలం రంగోయిలో జన్మభూమి సభకు మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్నాయుడు రావడంతో రోజంతా అక్కడ ఉండిపోయానని, కంటైనర్‌కు సంబంధించిన పత్రాల విషయం గురించి తెలియదన్నారు.

కంటైనర్ కలకలం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి చెన్నైకు పచ్చిమాంసంతో వెళుతున్న ఓ కంటైనరుకు సంబంధించిన సమాచారంతో జిల్లాలో మందస, కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్లలో కలకలం రేగింది. మందస ప్రాంతంలో పోలీసులు ఆపుతున్నా ఆగని కంటైనరు కోటబొమ్మాళి మండలం చలమయ్య పేట వద్ద జాతీయ రహదారి విభాగం సిబ్బంది గుర్తించి కోటబొమ్మాళి పోలీసులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో తనిఖీలు చేసిన ఎస్.ఐ. లక్ష్మణ్ వాహనాన్ని నిలిపి వాటి పత్రాలను సమగ్రంగా పరిశీలించారు. పత్రాలన్నీ సక్రమంగా ఉన్న నేపథ్యంలో కంటైనర్ వెళ్లిపోయినట్లు ఎస్.ఐ. తెలిపారు.

పాతపట్నం

నేడు హిరమండలంలో 5కె రన్

హిరమండలం, న్యూస్‌టుడే : హిరమండలంలో ఆదివారం ఉదయం 7గంటలకు 5కె రన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు హిరమండలం మేజరు పంచాయతీ ఈవో కె.సత్యం చెప్పారు. పాతహిరమండలం ఎంపీపీఎస్ పాఠశాల నుంచి ఏబీ రహదారిపై రన్ ప్రారంభం అవుతుందని తెలిపారు.

విద్యుత్తు సమాచారం

కొత్తూరు, న్యూస్‌టుడే: స్థానిక విద్యుత్తు విద్యుత్తు ఉపకేంద్రం ప్రాంగణంలో ఆదివారం విద్యుత్తు బిల్లులు స్వీకరణ ఉంటుంది. దీనిని గ్రామాల్లోని విద్యుత్తు వినియోగదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలి.

సమస్యలు పరిష్కరించేందుకే గ్రామసభలు



ఎల్ఎన్‌పేట: రావిచంద్రి సభలో అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు, కలమట వెంకటరమణ, ధనంజయరెడ్డి తదితరులు

పాతపట్నం, న్యూస్‌టుడే : మండలం ఎ.ఎస్.కవిటి పంచాయతీలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యుడు కలమట వెంకటరమణమూర్తి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శతశాతం రహదారుల నిర్మాణానికి తగు చర్యలు చేపడుతున్నామన్నారు. స్థానికులు పలువురు కోరిన మేరకు గ్యాస్ సరఫరా, ఆర్టీసీ బస్సును సమకూర్చేందుకు తగు చర్యలు చేపడతామన్నారు. గుమ్మగెడ్డకు గతేడాది రూ.కోటి వరకు అభివృద్ధి పనులు కేటాయించడం జరిగిందన్నారు. గుమ్మగెడ్డను దాటేందుకు పాతపట్నం, కాగువాడ, చాకిపల్లి గ్రామాల వద్ద నడక వంతెనలను నిర్మించేందుకు నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ సొంత పంట పొలాలు ఉన్నప్పటికీ దస్త్రాలు సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రుణాలు మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్నారంటూ మహిళా సంఘ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొల్ల శారద, పైల లక్ష్మయ్య, సర్పంచి అంపోలు భాస్కరరావు పాల్గొన్నారు. మండలంలో శోభ, చాకిపల్లి, పెద్దసీది, పాసిగంగుపేట గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. పెద్దసీది గ్రామంలో శతశాతం మరుగుదొడ్లు నిర్మించేలా చెంబుకు శవయాత్రను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.చిన్నమ్మడు, ఎస్.మధుబాబు, పాతపట్నం పైల బాబ్జితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఎ.ఎస్.కవిటి గ్రామంలో 67 వినతులు, చాకిపల్లి గ్రామంలో 40, శోభ పంచాయతీలో 11, పెద్దసీది గ్రామంలో 71, పాసిగంగుపేట పంచాయతీలో 20 వినతులు వచ్చినట్లు సంబంధిత శాఖల అధికారులు తెలిపారు.

శతశాతం మరుగుదొడ్లు నిర్మించాలి

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే : గ్రామాల్లో శతశాతం మరుగుదొడ్లు నిర్మించి వాటిని ఉపయోగించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం రావిచంద్రిలో సర్పంచి పి.అప్పన్న అధ్యక్షతన జన్మభూమి- మాఊరు గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే కలమట వెంకటరమణలు ప్రభుత్వ పథకాలను, నియోజకవర్గాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. కలెక్టర్ ధనంజయరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, ఇల్లు ఇతర ప్రభుత్వ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రావిచంద్రిలో సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరడంతో మంత్రి మాట్లాడుతూ ముందుగా ప్రతి ఇంటికి శతశాతం మరుగుదొడ్లు నిర్మించి వాటిని వినియోగించాక సమస్యలు తెలియజేస్తే వాటిని తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఎల్ఎన్‌పేట మత్స్యకార సహకార సంఘం సభ్యులకు రూ.5లక్షలు విలువ చేసే 10లక్షల చేపపిల్లలను మంత్రి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కృష్ణవేణి, జడ్పీటీసీ సుగుణ, ఎంపీటీసీ శివాల పావని, ఎఫ్‌డీవో డి.గోపికృష్ణ, శివాల తేజేశ్వరరావు, శివాల కిషోర్ బాబు, కొమరాపు తిరుపతిరావు, కొల్ల గోవిందరావు, కె.చిరంజీవి, ఎస్.సాంబశివరావు, కె.కృష్ణమాచారి, ఎంటీ రాజు, సర్పంచిలు, ఎంపీటీసీలు, జన్మభూమి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి



హిరమండలం: తుంగతంపరలో జన్మభూమి మాఊరు ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సర్పంచి చింతం పార్వతి, శ్రీరామ్మూర్తి



మెళియాపుట్టి : గంగరాజపురంలో ప్రసంగిస్తున్న తెదేపా నాయకులు సలాన మోహనరావు

హిరమండలం, న్యూస్‌టుడే : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి -మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.రామస్వామి పేర్కొన్నారు. శనివారం తుంగతంపర పంచాయతీలో సర్పంచి చింతం పార్వతి అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. శాఖల వారీగా అధికారులు ప్రభుత్వ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంబావల్లి నీటిసంఘం అధ్యక్షుడు చింతం శ్రీరామ్మూర్తి, ఎంఈవో కె.రాంబాబు, ఏవో ఎస్.గాయిత్రి, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

గంగరాజపురం(మెళియాపుట్టి), న్యూస్‌టుడే: గంగరాజపురం పంచాయతీ సర్పంచు వాకాడ గంగారత్నం అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో తెదేపా నాయకులు సలాన మోహనరావు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. మర్రిపాడు-కె, ముక్తాపురం గ్రామ పంచాయతీలలో ఆయా పంచాయతీ సర్పంచులు కామాక్షి, బ్రహ్మ, చాపర కాంతమ్మ, అధ్యక్షతన కార్యక్రమాలు సజావుగా కొనసాగింది. పెద్దలక్ష్మీపురం గ్రామపంచాయతీలో సర్పంచి బుర్లె లలిత అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సమస్యలపై నిలదీత



కొత్తూరు: మెట్టూరు బిట్-3 కాలనీలో అధికారుల్ని నిలదీస్తున్న ఇరపాడు నిర్వాసితులు

కొత్తూరు, న్యూస్‌టుడే : మండలంలోని గొట్టిపల్లి, గూనబద్ర గ్రామాల్లో సర్పంచులు ఎస్. మోహనరావు, పద్మావతిల అధ్యక్షతన ఎంపీపీడీవో రాజేశ్వరరావు గ్రామసభలు నిర్వహించారు. మెట్టూరు బిట్- 3 కాలనీ, లబ్బ గ్రామాల్లో సర్పంచి అప్పారావు, ఇల్లమ్మల అధ్యక్షతన తహసీల్దార్ సావిత్రిలు శనివారం గ్రామసభలను నిర్వహించారు. వివిధ సమస్యలపై ఇరపాడు నిర్వాసితులు అధికారుల్ని నిలదీశారు. తమ మిగులు భూములు ప్రభుత్వ భూమికి దస్త్రాల్లో ఉందని, దీనిని మార్చాలని, అర్హులైన వారికి పథకాలు అందించాలని కోరారు. దీనిపై తహసీల్దార్ సావిత్రి మాట్లాడుతూ సేకరించగా ఉండిపోయిన భూమిని రైతులకే వర్తించేలా చేస్తామని పేర్కొన్నారు. నిర్వాసిత సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి, వైస్ఎంపీపీ బైరాగినాయుడులు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అక్కరాపల్లిలో సమస్యలు పరిష్కరించాలి :

హిరమండలం, న్యూస్‌టుడే : అక్కరాపల్లి పంచాయతీలో శనివారం సర్పంచి గొళ్ల సింహాచలం అధ్యక్షతన తహసీల్దారు ఎం.కాళీప్రసాద్ జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. సర్పంచితోపాటు గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామానికి విద్యుత్తు సరఫరా లోవోల్టేజి సమస్య ఉందని పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రం ముందు ఉన్న సీసీ రహదారి పూర్తిగా పాడైందని దీని స్థానంలో కొత్త రహదారి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు ఉన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే : మండలంలోని చొర్లంగి పంచాయతీలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఒమ్మి కృష్ణవేణి, అంగన్‌వాడీ పర్యవేక్షకులు అనురాధ, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

కొత్తూరు, న్యూస్‌టుడే : పౌష్టికాహారంతోనే సంపూర్ణమని అంగన్‌వాడీ ప్రాజెక్టు అధికారిణి కొత్తకోట బాలామణి, వైద్యాధికారిణి హేమలత పేర్కొన్నారు. మండలంలోని లబ్బ, గొట్టిపల్లి, మెట్టూరు బిట్-3, గూనబద్ర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో శనివారం గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చొర్లంగిలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేస్తున్న ఎంపీపీ కృష్ణవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు

కూరగాయల ధరలు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం పట్టణ కేంద్రంలో కూరగాయల ధరలు విడి అమ్మకాలు నిన్నటికి కేజీ రూపాయల్లో ఇలా ఉన్నాయి. క్యాబేజి 20, వంకాయ 30, టమాట 15, దొండ 25, ఉల్లి 50, బంగాళదుంపలు 10, పచ్చిమిర్చి 40, అల్లం 50, తెల్ల ఉల్లి 50, బీన్స్ 40, బీట్‌రూట్ 40, క్యారట్ 40, ఆనప 15, అరటి కాయలు (3 పెద్దవి) 20, కాకరకాయలు 40, బెండ 40, క్యాప్సికం 50, ముల్లంగి 20, మునగ 100, గోరు చిక్కుడు 40, పందిరిచిక్కుడు 40, బీన్స్ పిక్కలు 60.

తెరపై ఈనాడు

కొత్తూరు : గౌరీశంకర్: హాలో, ఉమాశంకర్: ఎంసీఏ
హిరమండలం : వరలక్ష్మి : గృహం

ప్రతి కార్డుదారునికి చంద్రన్న కానుక అందిస్తాం

● జేసీ చక్రధరబాబు

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని నిర్వాసిత కాలనీల్లో నేరుగా నిత్యవసర సరకులను, చంద్రన్న కానుకలను అందించే ప్రక్రియ వేగవంతం చేశారు. 'అన్నింటికీ ఇబ్బందే' శీర్షికతో గురువారం 'ఈనాడు మినీ'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని కర్లెమ్మ నిర్వాసితకాలనీలో నివాసముంటున్న వారికి వారి వద్దకే వెళ్లి చంద్రన్న కానుకలను జిల్లా సంయుక్త కలెక్టర్ చక్రధరబాబు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసరాలు, చంద్రన్న కానుకను పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇందులో ఎటువంటి నిర్లక్ష్యంలో లేకుండా నిర్వాసిత కాలనీల్లోని అందరికీ అందించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనతోపాటు శ్రీకాకుళం ఆర్డీవో బి.దయానిధి, కొత్తూరు, నరసన్నపేట తహసీల్దార్లు సావిత్రి, జె. రామారావు, రెవెన్యూ సర్వీసుల సంఘం ప్రతినిధులు ఉన్నారు.



కర్లెమ్మకాలనీలో చంద్రన్న కానుకలను అందిస్తున్న జేసీ, ఇతర అధికారులు

గిరిజన సమస్యలు పట్టవా!

కొత్తూరు, న్యూస్‌టుడే: గిరిజన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడం లేదని వైకాపా రాష్ట్ర కార్యదర్శి, వైకాపా నియోజకవర్గ బాధ్యులు రెడ్డి శాంతి విమర్శించారు. మండలంలోని అడ్డంగి, చాపరాయిగూడ, ముల్లేలగూడ తదితర గ్రామాల్లో శనివారం పర్యటించారు. గిరిజనుల సమస్యలు తెలుసుకున్నారు. పేదలకు స్వచ్ఛందంగా దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్లు తిరుపతిరావు, పంకజదాస్ పాల్గొన్నారు.



అడ్డంగిలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి రెడ్డి శాంతి, తదితరులు

పాతపట్నం

మీసేవ సమాచారం

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తూరు, నివగాం, గూనబద్ర, మెట్టూరు గ్రామాల్లోని మీసేవ కేంద్రాల్లో కుల, ఆదాయ, విద్యుత్తు సమస్యలపై దరఖాస్తులను ఆదివారం అందించవచ్చు. .కొత్తూరు, నివగాం, మెట్టూరు గ్రామాల్లోని ఆధార్ నమోదు కేంద్రాల వద్ద నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. ఆదివారం దరఖాస్తు చేసుకోవచ్చు.



కొత్తూరు: కర్లెమ్మ నిర్వాసితకాలనీలో సమస్యల్ని జేసీకి వివరిస్తున్న నిర్వాసితులు

నిర్వాసితులకే అధిక ప్రాధాన్యం

కొత్తూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులైన నిర్వాసితులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, పథకాల్ని వర్తింపజేస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ చక్రధరబాబు స్పష్టం చేశారు. మండలంలోని కర్లెమ్మ నిర్వాసితకాలనీలో శనివారం ఆయన పర్యటించారు. స్థానికంగా సమావేశం నిర్వహించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తాము ఎదుర్కొంటున్న సమస్యల జేసీకి ఏకరువు పెట్టారు. తాగునీరు, విద్యుత్తు కనెక్షన్లలో జాప్యం తదితర అంశాలపై జేసీ దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి విషయంలో ఎటువంటి అశ్రద్ధ లేకుండా యంత్రాంగం పనిచేయాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని జేసీ ఆదేశించారు. పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పనకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీ రెవెన్యూ సర్వీసులు సంఘం రాష్ట్ర కార్యదర్శి డా. జల్లపల్లి రామారావు, జిల్లా అధ్యక్షులు వేణుగోపాలరావు, కార్యదర్శి ప్రకాశ్ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ ఉద్యోగులు, రైసుమిల్లర్ల సంఘం స్వచ్ఛందంగా సమకూర్చిన బియ్యాన్ని పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 20 కిలోలు చొప్పు జేసీ అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఆర్డీవో దయానిధి, కొత్తూరు సావిత్రి, డీటీ బుచ్చెయ్య, ఇతర అధికారులు, నిర్వాసితులు పాల్గొన్నారు.



నిర్వాసితులకు రైస్‌మిల్లర్ల సంఘం సభ్యులు బియ్యం అందజేత

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే : మండలంలోని తులగాం వంశధార నిర్వాసితులకు రైస్‌మిల్లర్ల సంఘం సభ్యులు శనివారం బియ్యం సహాయం అందజేశారు. రైస్‌మిల్లర్ల నిర్వాహకులు ఎల్.కృష్ణ, ఎ.ధనుంజయ, ఎ.శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ నిర్వాసితులకు తమవంతు సహకారం అందజేసేందుకు బియ్యం అందజేసినట్లు తెలిపారు. రేషన్ డిపోల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన చంద్రన్న సంక్రాంతి కానుకలను జేసీ చక్రధర్, డీఎస్‌వో మోహన్‌బాబులు నిర్వాసితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎం వెంకటేశ్వర్లు, జి.జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పర్లాఖెముండి సమాచారం

గిరిజనుల ధర్నా

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గ్రామానికి రహదారి నిర్మించాలంటూ గజపతి జిల్లా మోహన నియోజకవర్గం రాయగడ సమితి లైలై పంచాయతీ సన్నాలోభ గ్రామ గిరిజనులు శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. మెయిన్ రోడ్డు నుంచి తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఈ ఆందోళన చేపట్టారు. మాజీ సర్పంచి ధనమ జీకర్జి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆందోళనలో పాల్గొన్నారు.

దుకాణాలు తొలగించకండి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలో రహదారి పక్కనున్న దుకాణాలను తొలగించవద్దంటూ భాజపా నాయకులు శనివారం డిమాండు చేశారు. ప్రధాన రహదారి పక్కన గల దుకాణాలు, చిరువ్యాపారుల దుకాణాలు 8వ తేదీ నుంచి తొలగించనున్నట్లు పురపాలక అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో భాజపా నాయకులు శనివారం సబ్ కలెక్టర్ రంజన్‌కుమార్ బిశ్వాసను కలిసి సమస్య వివరించారు.

ఉపాధ్యాయుల నిరసన

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలంటూ మోహన సమితిలో ప్రాథమిక పాఠశాలలలో పనిచేస్తున్న ఎస్.సి. ఎస్.టి. వర్గాలకు చెందిన ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. ఈమేరకు నల్ల రిబ్బన్లు ధరించి శనివారం నిరసన తెలిపారు.

క్రీడాజ్యోతి ప్రదర్శన

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని సెంచూరియన్ విశ్వ విద్యాలయ ప్రాంగణంలో శనివారం పలు క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం కళాశాల విద్యార్థులు పట్టణంలోని రాజమందిరం ప్రాంగణం నుంచి క్రీడాజ్యోతితో ర్యాలీ నిర్వహించారు.

నగదు లేదు

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు మండలంలోని ప్రధానంగా స్టేట్‌బ్యాంకు, ఆంధ్రా బ్యాంకులోపేట, ఇండియావన్ ఏటీఎంలు పనిచేస్తున్నారు. గత కొద్దిరోజులుగా ఏటీఎంలో అవసరాలకు సరిపడా సొమ్ములు రాక పోవడంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. మండలంలోని పారాపురం గ్రామానికి చెందిన **జర్జాన తిరుపతిరావు** అనే ఉపాధ్యాయులు తన జీతం తీసుకోందామని శనివారం ఏటీఎంల చుట్టూ తిరిగారు. తన వైద్య ఖర్చుల కోసం అత్యవసరమై బ్యాంకుకు వెళితే అక్కడకూడా రూ. 5 వేలు మాత్రమే ఇచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులు, ఏటీఎంల్లో నగదు లేకపోయినా పట్టించుకోవడం లేదని, దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏటీఎంలలో నగదు కష్టాలు లేకుండా చేయాలని ఆయన కోరారు.

నిత్యవసరాలకు కష్టంగా ఉంది

పాతపట్నం: పాతపట్నంలో భారతీయ స్టేట్ బ్యాంకు ఖాతాను పంచాయతీకు చెందిన **దాసరి కంరు** ఎ.టి.ఎం.ను వినియోగిస్తున్నారు. సంక్రాంతి, ఇతర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులకు నగదు అవసరం ఉంది. ఇటువంటి తరుణంలో ఎ.టి.ఎం.కు వెళ్లగా అక్కడ నగదు లేకపోవడంతోపాటు పూర్తిగా తలుపు మూసిఉంది. దీంతో పొరుగు రాష్ట్రం పర్లాఖెముండికి వెళ్లాల్సి వచ్చింది.



జర్జాన తిరుపతిరావు



దాసరి కంరు

సద్వినియోగం చేసుకోవాలి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని వేతనదారులు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక తనిఖీ బృందం డీఆర్పీ వరహాలమ్మ పేర్కొన్నారు. శనివారం మెళియాపుట్టి పురవీధుల్లో అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు, క్షేత్ర సహాయకులు శ్రీరాం చాణిక్య, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ పథకంపై అవగాహన ర్యాలీ

నేడు సుభలయ ఆర్ఆర్ కాలనీలో జన్మభూమి గ్రామసభ

హిరమండలం, న్యూస్‌టుడే : సుభలయ ఆర్ఆర్ కాలనీ సామాజిక భవనంలో జన్మభూమి- మాఊరు గ్రామసభ సర్పంచి అందవరం సూర్యకుమారి అధ్యక్షతన ఆదివారం నిర్వహిస్తున్నట్లు హిరమండలం మేజరు పంచాయతీ ఈవో కె.సత్యం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పాల్గొని సమస్యలు తెలుసుకుంటారన్నారు. ఈ నెల 11న ఉదయం 10గంటలకు పాతహిరమండలం పాఠశాల ఆవరణలో ఉన్న పంచాయతీ కార్యాలయంలో యథావిధిగా హిరమండలం మేజరు పంచాయతీలో జన్మభూమి-మాఊరు గ్రామ సభ జరపనున్నట్లు పేర్కొన్నారు.

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని మెట్టూరు, గూనబద్ర, కర్లెమ్మ వంశధార నిర్వాసితకాలనీల్లో ఆదివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

నేడు శరణమయ్యప్ప శతకం ఆవిష్కరణ

హిరమండలం, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం 'శరణమయ్యప్ప శతకం' ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు యుఎస్ఎన్ మూర్తి చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ హిరమండలం అందవరం వీధికి చెందిన కవి, గీతా ప్రవచకులు స్వర్గీయ శనపతి పాపారావు రచించిన ఈ శతకం ఆయన కుటుంబసభ్యులు పుస్తక రూపంగా తెచ్చారని, ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్వచ్ఛభారత్‌పై రంగోలి పోటీలు



హిరమండలం జూనియర్ కళాశాల ఆవరణలో రంగోలి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

హిరమండలం, న్యూస్‌టుడే : హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రిన్స్‌పాల్ కె.సుజాత రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు పరిశుభ్రత ప్రాధాన్యతను తెలియజేసే ముగ్గులు వేశారు. అధ్యాపకులు పరిశీలించి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే : బహిరంగ మల విసర్జన నిర్మూళన అందరి బాధ్యత అని ఎన్ఎస్ఎస్ పీవో ఎస్.శోభన్‌బాబు పేర్కొన్నారు. శనివారం ఎల్ఎన్‌పేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) విద్యార్థులు బహిరంగ మల విసర్జన నిర్మూళనపై చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విశ్వేశ్వరరావు, సుధాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మెట్టూరు (కొత్తూరు), న్యూస్‌టుడే : విద్యార్థులు, యువకులు శ్రమదాన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గేదెల కృష్ణారావు కోరారు. మండలంలోని మెట్టూరు, గులివిందల గ్రామాల్లో శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని శనివారం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రాంగణాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఎల్ఎన్‌పేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ



మెట్టూరులో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



భగీరధపురం పాఠశాల సముదాయం పరిధిలో ప్రభుత్వ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

హిరమండలం, న్యూస్‌టుడే : భగీరధపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల సముదాయం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులను ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించినట్లు పాఠశాల సముదాయం అధ్యక్షుడు వేణుగోపాలరావు పాణిగ్రాహి చెప్పారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ కార్యదర్శి కె.కోటేశ్వరరావు, ఆదర్శ పాఠశాల ఎల్ఎన్ఎల్ ప్రధానోపాధ్యాయులు బి.నాగేశ్వరరావు, సీఆర్పీ గోవిందరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటుసారా తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులు



ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన సారా వంట సామగ్రి, డ్రమ్ములు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే : మెళియాపుట్టి మండలంలో ఎక్సైజ్, సంచార, ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు సంయుక్తంగా నాటుసారా తయారీ కేంద్రాలపై ఆకస్మికంగా దాడులు చేపట్టారు. శనివారం శ్రీకాకుళం ఎఈఎస్ ఎన్.శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో పలాస, సోంపేట, ఇచ్ఛాపురం, టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం ఎక్సైజ్ అధికారులు దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో ఎర్రమానుగూడ గ్రామ సమీపంలో నాటుసారా తయారీ కేంద్రాన్ని గుర్తించి సుమారు 1600 లీటర్ల పులిసిన బెల్లం ఊటలను, 30లీటర్ల నాటుసారాను, ధ్వంసం చేశారు. నేరడిలోవ గ్రామపరిధిలో 1700 లీటర్ల పూలిసిన బెల్లం ఊటలు, 25 లీటర్ల నాటుసారాను, పాత్రలోవ సమీపంలో 1900 లీటర్ల పులిసిన బెల్లం ఊటలను, 45 లీటర్ల నాటుసారాతోపాటు 330 కిలోల బెల్లంను ధ్వంసం చేసినట్లు పాతపట్నం ఎక్సైజ్ సీఐ పాపారావు తెలిపారు.

నేడు 5కే పరుగు

రాజాం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5కే రన్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 14 నుంచి 50 ఏళ్ల వయసు గలవారు ఇందులో పాల్గొనాలని అధికారులు కోరారు. ఉదయం 7 గంటలకు స్థానిక జీఎమ్మార్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి రాజాం మండలం కంచరాం వద్ద తృప్తి రిసార్ట్స్ వరకు ఈ పరుగు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇందులో విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమం ఉంటుందని వివరించారు.

రాజాం

పాఠశాలలను తెరిచే ఉంచాలి

రేగిడి, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఆదివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్న గ్రామాల్లో పాఠశాలలు విధిగా తెరిచే ఉంచాలని ఎంఈఓ ప్రసాదరావు స్పష్టం చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా బయోమెట్రిక్ నమోదు చేయాలని సూచించారు.

ప్రతి సమస్యకు పరిష్కారం

ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి



ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి

రాజాం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఉండే ప్రతి సమస్యకు 'జన్మభూమి-మాఊరు' పరిష్కారం చూపుతుందని ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. స్థానిక పుత్సలవీధిలో శనివారం నిర్వహించిన 'జన్మభూమి' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగాన్ని ప్రజల వద్దకు పంపి సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాజాం నగర పంచాయతీ కమిషనర్ జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజాం, న్యూస్‌టుడే: 'మండలంలోని కంచరాం గ్రామంలో ప్రధాన రహదారి దారుణంగా దెబ్బతింది. రాజాం-బొబ్బిలి ప్రధాన రహదారి నుంచి గ్రామం మీదుగా ఆగూరు వెళ్లే ప్రధాన రహదారిని బీటీ రహదారిగా నవీకరించాలని గత జన్మభూమి కార్యక్రమంలో వినతి ఇచ్చాం. అయినా ఎవరూ పట్టించుకోలేదు' అని కంచరాం గ్రామస్థులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో శనివారం 'జన్మభూమి-మాఊరు' గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని తహసీల్దార్ వై.శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. జడ్పీటీసీ సభ్యుడు టంకాల పాపినాయుడు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు రౌతు రామినాయుడు, కలిశెట్టి తవిటినాయుడు, సీఐ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

సంతకవిటి, న్యూస్‌టుడే: మంతినలో నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలో అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు అందించాలని కోరుతూ గ్రామస్థులు అధికారులకు దరఖాస్తులు అందజేశారు. తాగునీరు సక్రమంగా అందకపోవటంతో ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

● జావాం గ్రామంలో సంతకవిట మండలం ప్రత్యేకాధికారి జి.కృష్ణారావు, తహసీల్దార్ గార సురేష్ అధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి నడుం బిగించాలని అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం అర్హులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు.

● వాల్తేరులో నిర్వహించిన గ్రామసభలో అర్హులకు పింఛన్లు, ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్థులు అధికారులకు విన్నవించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వంగర, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేందుకే 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి.గోవిందరాజులు తెలిపారు. మండలంలోని అరసాడలోని సర్పంచి ధనలక్ష్మి అధ్యక్షతన శనివారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భఃగా గ్రామస్థులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎంపీడీఓ, సర్పంచి ఎంపీటీసీ సభ్యుడు తుమ్మిరాజగోపాలనాయుడు, ఎల్.కృష్ణమూర్తి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బొత్స వాసుదేవరావునాయుడు, వై.రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

● మడ్డువలస సర్పంచి టొంపల సోములమ్మ అధ్యక్షతన నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రత్యేకాధికారి వెంకటరావు, ఎంఈవో వై.దుర్గారావు, మార్కెట్ ఛైర్మన్ పైల వెంకటరమణ, ఎంపీడీవో బృందం పరిశీలించి విద్యార్థులను అభినందించారు.

● లక్ష్మీపేటలో సర్పంచి చిత్తిరి సంహాలమ్మ అధ్యక్షతన తహసీల్దార్ జి.మంగు ఆధ్వర్యంలో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు అధికారులను కోరారు.

● కొట్టిశలో సర్పంచి ఉత్తరావిల్లి లక్ష్మి అధ్యక్షతన 'జన్మభూమి మాఊరు' కార్యక్రమంలో గ్రామంలోని 12 మందికి పింఛన్ పునరుద్ధరణ చేయాలని న్యాయస్థానం ఆదేశించినప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్థులు అధికారులను నిలదీశారు. గ్రామంలో సిమెంటు రహదారులు, కాల్వల నిర్మాణం, తాగునీరు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బాబ్జీ, ఇతర శాఖల అధికారులు, వైకాపా నాయకుడు ఉత్తరావిల్లి సురేష్‌ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

మడ్డువలస (వంగర), న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాల్లో భాగంగా గర్భిణులకు శనివారం సీమంతాలు నిర్వహించినట్లు ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు టి.వెంకటలక్ష్మి తెలిపారు. మడ్డువలస, కొట్టిశ, అరసాడ, లక్ష్మీపేట గ్రామాల్లో గర్భిణులకు పోషకాహారం అందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి.అనిల్ అవగాహన కల్పించారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

బాగెంపేట (వంగర), న్యూస్‌టుడే: మండలం పరిధిలోని బాగెంపేటలో శనివారం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ నెల 8న నిర్వహించనున్న 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ముకుందనాయుడు తెలిపారు. విద్యార్థులు వేసిన ముగ్గులను ప్రధానోపాధ్యాయుడు ఎం.మొయిన్నాయుడు, పంచాయతీ సిబ్బంది పరిశీలించారు.

సాగునీటి సరఫరాలో ఎందుకింత నిర్లక్ష్యం?

సంతకవిటి, న్యూస్‌టుడే: మడ్డువలస కాలువల ద్వారా సాగునీరు అందించటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలకు వచ్చిన మడ్డువలస ఇంజినీర్లు, అధికారులపై జీఎన్‌పురం గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జీఎన్‌పురం గ్రామంలో ఎంపీడీవో జి.వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభను నిర్వహించారు. సాగునీరు అందించాలని మండల, జిల్లా స్థాయి అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని, దీంతో ఖరీఫ్‌లో వందల ఎకరాల్లో వేసిన పంటలు సరిగా నీరందక ఎండిపోయాయన్నారు.



లక్ష్మీపేటలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

కాలువలు సక్రమంగా లేకపోవడం వల్లే ఈ ఏడాది శివారు ఆయకట్టుకు సాగునీరు అందించలేకపోయామని అధికారులు వారికి నచ్చజెప్పారు.

రహదారి కష్టాలు తీర్చాలి

రేగిడి, న్యూస్‌టుడే: పెదశిర్లాం, అంబాడ, చినశిర్లాం తదితర గ్రామాలకు రహదారి కష్టాలను దూరం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులకు ఏకరువు పెట్టారు. ఆయా గ్రామాల్లో శనివారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న తారు రహదారి ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు మరమ్మతులకు నోచుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొండవలసలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు అధికారులను కోరారు. చినశిర్లాంలో జడ్పీటీసీ సభ్యురాలు ఉషారాణి, తెదేపా మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్, కొండవలసలో ప్రత్యేకాధికారి రహీం పాల్గొని ఉపకార వేతనాలు, సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకరరావు, తహసీల్దార్ సరళ తదితరులు పాల్గొన్నారు



చినశిర్లాం గ్రామసభలో మాట్లాడుతున్న వినయ్‌కుమార్



జీఎన్‌పురంలో అధికారులను నిలదీస్తున్న రైతులు



విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు

పాతపింఛను విధానం వచ్చే వరకు పోరాటం

రాజాం, న్యూస్‌టుడే: పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం కొనసాగించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'పెన్షన్ సాధన సమితి కమిటీ' ఏర్పాటు కోసం శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. జనవరి 9వ తేదీన కమిటీ ఆధ్వర్యంలో రాజాంలో భారీ ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా ఇందులో పాల్గొనాలని కోరారు.

పెన్షన్ సాధన సమితి కమిటీ ఎన్నిక: తాలూకా స్టీరింగ్ పెన్షన్ సాధన సమితి కమిటీని శనివారం ఎన్నుకున్నారు. దీనికి ఎ.సత్యసాయిరాం కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కె.ఈశ్వరరావు, కె.రమేష్, డి.వాసుదేవరావు, పి.వాసు, సీహెచ్.వైకుంఠరావు, బి.శంకరరావు, ఎస్.సత్యనారాయణ, వైవీ.రమణ, వి.దాలయ్య, బి.జానకిరావు, డి.సుదర్శనరావు, పి.నేతాజీ, పి.మురళీ, జి.సీతబాబు, జి.చిన్నికృష్ణలు సభ్యులుగా ఎన్నికయ్యారు.

క్రీడల నిర్వహణకు సమాయత్తమవ్వాలి

రేగిడి, న్యూస్‌టుడే: ఈ నెల 8, 9, 10 తేదీల్లో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాల్లో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు వ్యాయామ ఉపాధ్యాయులు సన్నద్ధం కావాలని ఎంఈవో ప్రసాదరావు పిలుపునిచ్చారు. మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం పీఈటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 8న కబడ్డీ, 9న ఖోఖో, 10న వాలీబాల్ క్రీడలు ఉంటాయన్నారు. ఈ పోటీలకు సంబంధించి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల బాలబాలికల జట్లను సిద్ధం చేయాలని తెలిపారు. ఉంగరాడ మెట్ట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఎదురుగా ఉన్న ప్రైవేటు మైదానానికి వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన వ్యాయామ ఉపాధ్యాయులు

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మందరాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు అన్నారు. పాఠశాలలోని రాజాం వికాస తరంగణి యోగా గురువు అప్పలనాయుడు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బలరాం, దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

నాగావళిపై వంతెన నిర్మించాలి

వాల్తేరు (సంతకవిటి), న్యూస్‌టుడే: నాగావళి నదిపై వంతెన లేకపోవడం వల్ల తీర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నదిపై బలసల రేవు వద్ద వంతెన నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వంతెన పోరాట కమిటీ సభ్యులు తహసీల్దార్ గార సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించేందుకు వచ్చిన తహశీల్దార్‌ను వంతెన పోరాట కమిటీ కలిసి తమ సమస్యలను వివరించింది. నదిపై వంతెన నిర్మించాలని 323 రోజులుగా వాల్తేరులో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని కమిటీ సభ్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నదిపై వంతెన నిర్మాణ పనులు చేపట్టి సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలని వారు కోరారు.



తహసీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందిస్తున్న వంతెన పోరాట కమిటీ సభ్యులు

రాజాం

విద్యార్థినులకు పరామర్శ

రాజాం, న్యూస్‌టుడే: జి.సిగడాం కస్తూర్బా విద్యాలయం కలుషిత ఆహారం తినడం వల్ల అస్వస్థతకు గురయిన విద్యార్థినులను రాజాం ఆసుపత్రిలో శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి పరామర్శించారు. ఆసుపత్రిలో ఏడో తరగతి విద్యార్థిని బైరి పావని పరిస్థితి విషమంగా ఉండటంతో శ్రీకాకుళం రిమ్స్‌కు పంపినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మహంతి చంద్రశేఖర్‌నాయుడు ఆమెకు వివరించారు. ఇందులో ఆర్వీఎం సీఎంవో శ్రీనివాసరావు, జీసీడీవో భారతి, సీడీపీవో సంతోషకుమారి, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌టుడే-రాజాం



సంక్రాంతి పండగ వచ్చేస్తోంది. అంతటా సందడి నెలకొంది. ఇంట్లో సరకులు, కుటుంబసభ్యులకు దుస్తులు కొనుగోలు చేయడానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పట్టణాలకు వస్తున్నారు. చేతుల్లో నగదు లేకున్నా ఏటీఎం కేంద్రాల మీద ఉన్న నమ్మకంతో కావాల్సినవి కొనుగోలు చేయడానికి పరుగులు తీస్తున్నారు. కానీ అవసరానికి ఆసరాగా నిలవాల్సిన బ్యాంకుల్లోనే డబ్బుల్లేకపోతే..? ఖాతాల్లో నగదు ఉన్నా సమయానికి చేతికందకపోతే ఎదురయ్యే కష్టాలు అన్నీఇన్నీ కావు. రోజంతా నిరీక్షించినా పట్టుమని రూ.10వేలు కూడా దొరక్కపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కానీ ఇదే పరిస్థితి ఇప్పుడు అంతటా నెలకొంది. వివిధ అవసరాల నిమిత్తం ఏటీఎం కేంద్రాలకు వెళ్లిన వారికి శనివారం కూడా నిరాశే ఎదురైంది.

డబ్బులుండవు.. కష్టాలు తీరవు!

- బ్యాంకుల్లో నగదు కొరత
- మూతపడిన ఏటీఎంలు
- రోజంతా నిరీక్షించినా ఫలితం శూన్యం





మూసి ఉన్న కార్పొరేషన్ బ్యాంకు, కరూర్ వైశ్యాబ్యాంకు ఏటీఎం కేంద్రాలు

❖ కష్టపడి సంపాదించుకున్న సొమ్మును నిత్యావసరాలకు ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చనే భావనతో చాలామంది బ్యాంకుల్లో దాచుకున్నారు. కానీ డబ్బు అవసరమై బ్యాంకులకు వెళితే అక్కడ నగదు అందుబాటులో ఉండటం లేదు. దాదాపు అన్ని బ్యాంకుల్లోనూ ఇదే దుస్థితి నెలకొంది. ఏటీఎం కేంద్రాలైనా ఆదుకుంటాయనుకుంటే వాటిల్లో కూడా డబ్బు లేదనే సూచిక బోర్డులే దర్శనమిస్తున్నాయి. దీంతో వినియోగదారులు చేసేదేమీ లేక ఈసురోమంటూ వెనుదిరుగుతున్నారు. సంక్రాంతి సమీపిస్తుండటంతో పల్లె, పట్టణం అనే తేడా లేకుండా వినియోగదారుల ఏటీఎం కేంద్రాలకు ఎగబడుతున్నారు. దీంతో నగదు కొరత తీవ్రమైంది. కానీ ఎక్కడా నగదు లభించకపోవడంతో అందరికీ నిరాశే మిగులుతోంది. దీంతో కొంతమంది బ్యాంకు సిబ్బందితో కూడా వాగ్వాదానికి దిగుతున్నారు. సమయానికి అందకపోతే ఆ డబ్బు ఉండి ఎందుకని అధికారులను నిలదీశారు. తగిన విధంగా నగదు నిల్వ లేనందువల్లే ఇబ్బందులు ఎదురవుతున్నాయని బ్యాంకు సిబ్బంది చెబుతుండటంతో చాలామంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

● ఏమీ కొనకుండానే వెనక్కి..



సంక్రాంతి సమీపిస్తుండటంతో కుటుంబసభ్యులకు దుస్తులు తీసుకోడానికి రాజాం వచ్చాం. పండగకు అవసరమైన సరకులు కూడా కొనుగోలు చేయాల్సి ఉంది. చేతిలో నగదు లేకపోవడంతో ఏటీఎంలో తీసుకోవచ్చనే ధైర్యంతో ఇంతదూరం వస్తే ఎక్కడా డబ్బు దొరకట్లేదు. పట్టణంలో దాదాపు అన్ని ఏటీఎంకేంద్రాలకు వెళ్లాను. అయినా ఫలితం శూన్యం. చేసేదేమీ లేక వెనుదిరుగుతున్నాం.

– బి.సూర్యనారాయణ, జగన్నాథవలస, జి.సిగడాం మండలం

● బోర్డులే కనిపిస్తున్నాయి



పండగ ఖర్చులకు డబ్బులు అవసరమయ్యాయి. ఇంట్లో వాళ్లకు దుస్తులు, నిత్యావసర సరకులు తీసుకెళ్లడానికి వీలు కల్పించుకొని వచ్చాను. దుస్తులు కొనుగోలు చేసే దుకాణంలో ఏటీఎం ద్వారా చెల్లించే వెసులుబాటు లేకపోవడంతో కచ్చితంగా నగదు చెల్లించమన్నారు. కానీ పట్టణంలో ఏ ఏటీఎంను చూసినా నగదు లేదనే బోర్డులే కనిపిస్తున్నాయి.– డి.మధు, పాలఖండ్యాం, జి.సిగడాం మండలం

● అంతటా ఇదే పరిస్థితి



కుటుంబానికి అవసరమైన సరకులు కొనడం, వేరే వాళ్లకు కొంత మొత్తం ఇవ్వాల్సి ఉండటంతో డబ్బు అవసరమై బ్యాంకు వెళ్లాను. నేను వెళ్లేసరికే అక్కడ చాలామంది వరుస కట్టారు. నా వంతు వచ్చే వరకు ఓపిగ్గా నిలబడ్డాను. తీరా కౌంటర్‌లో రూ.10 వేలే ఇస్తామన్నారు. ఏటీఎం కేంద్రాల్లో మరికొంత నగదు తీసుకుందామని వచ్చా. కానీ ఎక్కడా డబ్బు దొరకడం లేదు. నాలాగే చాలామంది ఏటీఎం కేంద్రాలకు వచ్చి వెనుదిరుగుతున్నారు.

కె.రాము, లక్ష్మీపురం, రేగిడి మండలం

మూలకు చేరిన ఏటీఎం

ఏటీఎం వినియోగానికి 35 కిలో మీటర్లు వెళ్లాల్సిందే



వంగరలో నగదు లేని ఎస్బీఐ ఏటీఎం

వంగర, న్యూస్‌టుడే: మండల కేంద్రం వంగర బస్టాండ్ ఆవరణలోని ఉన్న ఎస్బీఐ ఏటీఎం మూలకు చేరింది. దీని పరిసరాలు మందుబాబులకు అడ్డాగా మారాయి. మండలంలో ఒకే ఒక ఏటీఎం అదీ వంగరలోనే ఉన్నప్పటికీ వినియోగానికి మాత్రం ఆమడ దూరంలో ఉంటోంది. గత వారం రోజులుగా ఏటీఎం తలుపులు తెరిచే ఉన్నా అది పని చేసిన దాఖలాలు మాత్రం లేవు. ఈ ఏటీఎం పనిచేయకపోవడంతో నగదు కోసం వచ్చిన వారు వంగర నుంచి మరో 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజాం పట్టణానికి వెళ్లాల్సి వస్తోంది. దీంతో వినియోగదారులకు దూరభారమే కాకుండా సమయం కూడా వృథా అవుతోంది. వంగర ఎస్బీఐలో కూడా నగదు రెండు రోజులుగా లేకపోవడం ఖాతాదార్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నత అధికారులు స్పందించి బ్యాంకులో నగదు అందుబాటులో ఉంచాలని వినియోగదారులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కోండ్రు

హొంజరాం (సంతకవిటి), న్యూస్‌టుడే: సంతకవిటి జడ్పీటీసీ మాజీ సభ్యురాలు సిరిపురపు కుమారి రాజేశ్వరి కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ ఛైర్మన్ డోల జగన్ పరామర్శించారు. రాజేశ్వరి భర్త రామ్మోహనరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. దానికి సంబంధించిన వివరాలను డీసీసీబీ మాజీ ఛైర్మన్ సిరిపురపు వెంకటరమణరావుని అడిగితెలుసుకున్నారు. అధికారిగా, ప్రజా సేవకుడిగా రామ్మోహనరావు చేసిన సేవలు మరువలేనివని కోండ్రు మురళీమోహన్ అన్నారు. సంతకవిటి మండల వైకాపా, తెదేపా, భాజపా నేతలతోపాటు రాజాం, రేగిడి, వంగర, పాలకొండ తదితర మండలాల నుంచి వైకాపా, తెదేపాలకు చెందిన నేతలు, కార్యకర్తలు రాజేశ్వరి కుటుంబాన్ని పరామర్శించారు.

ఏమార్చి.. నగదు తస్కరించి!

రూ.30వేలు నష్టపోయిన బాధితుడు

రాజాం, న్యూస్‌టుడే: ఏటీఎం మోసాలు ఎన్ని జరుగుతున్నా.. ఇంకా జనంలో చైతన్యం రావడం లేదు. ఏటీఎం కేంద్రంలో నగదు పొందడం ఎలాగో తెలియకపోవడంతో పక్కనున్న వ్యక్తిని నమ్మి ఏటీఎం కార్డు ఇచ్చిన ఓ అమాయకుడు ఏకంగా రూ.30వేలను కోల్పోయాడు. సీఐ వేణుగోపాలరావు తెలిపిన వివరాల ప్రకారం.. రాజాం మండలం పెనుబాక గ్రామానికి చెందిన ఆగూరు నిఖిలేశ్వరరావు డిసెంబరు 18న రాజాం పట్టణంలోని ఎస్‌బీఐ ప్రధాన బ్రాంచి పక్కన ఉన్న ఏటీఎం కేంద్రానికి వెళ్లాడు. తనకు రూ.10వేలు అవసరం ఉండగా ఏటీఎం కార్డుతో డబ్బులు పొందే విధానం తెలియక పక్కనున్న వ్యక్తి సాయం తీసుకున్నాడు. కానీ ఆ అగంతుకుడు రూ.40వేలు డ్రా చేసేశాడు. నిఖిలేశ్వరరావు చేతిలో రూ.10వేలు పెట్టి అంతే తీసినట్లు నమ్మించాడు. నిఖిలేశ్వరరావు ఈ నెల 6వ తేదీ శనివారం మళ్లీ డబ్బులు అవసరం ఉండి బ్యాంకుకు వెళ్లగా ఖాతాల్లో డబ్బులు లేవని బ్యాంకు అధికారులు సమాధానమిచ్చారు. దీంతో బాధితుడు లబోదిబోమన్నాడు. నాటి ఘటన గుర్తుకు వచ్చి మోసపోయానని గ్రహించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ ఎస్‌బీఐ ఏటీఎంకేంద్రంలోని సీసీ టీవీ పుటేజీని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



వాల్తేరులో ముగ్గుల పోటీలు జరుగుతున్న దృశ్యం

సంతకవిటి గ్రామీణం, **న్యూస్‌టుడే:** మండలంలో పలు గ్రామాల్లోని సంక్రాంతి వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. కాకరాపల్లి గ్రామంలోని దేవాంగుల వీధిలో సర్పంచి బండారి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. తలతంపర ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆర్.అప్పలనర్సయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మండలంలో బిల్లాణి, కాకరాపల్లి, మందరాడ, వాల్తేరు తదితర పాఠశాలల్లో రంగోళీ పోటీలను వేడుకగా నిర్వహించారు.

దుకాణాల ఏర్పాటుపై విచారణ



షాపుల యజమానులతో మాట్లాడుతున్న కమిషనర్ జి.సురేష్

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని ఒక బహుళ అంతస్తుల భవనానికి సంబంధించి నగర పంచాయతీ కమిషనర్ జి.సురేష్ శనివారం విచారణ చేపట్టారు. రాజాం రహదారుల విస్తరణలో భాగంగా సంబంధిత భవనం యజమాని న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో విస్తరణ పనులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. రాజాం రహదారుల విస్తరణ పనులు పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డికి విషయం తెలియడంతో శుక్రవారం స్వయంగా భవనాన్ని పరిశీలించిన సంగతి తెలిసిందే. సెల్లార్‌లో పార్కింగ్ స్థానంలో షాపులు నిర్మించడాన్ని కలెక్టర్ గుర్తించి దీనిపై విచారణ జరపాల్సిందిగా నగర పంచాయతీ కమిషనర్ జి.సురేష్‌ను ఆదేశించారు. దీంతో కమిషనర్ శనివారం షాపులను పరిశీలించారు. యజమానులతో మాట్లాడగా తాము ఆ షాపులు కొనుగోలు చేసినట్లు దస్త్రాలను చూపించారు. దీనిపై చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తున్నట్లు కమిషనర్ వివరించారు.

ప్రతి ఇంటా మరుగుదొడ్డి ఉండాలి

గడిముడిదాం (రాజాం), న్యూస్‌టుడే: ప్రతి ఇంటా తప్పనిసరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని రాజాం మండలం గడిముడిదాంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. దూరదర్శన్ ద్వారా ప్రచారమైన జన్మభూమి సందేశాన్ని ప్రజలకు శనివారం సాయంత్రం చూపించారు. ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి పంచాయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముదిలి సత్యం నాయుడు, ఉపాధ్యాయుడు కె.తిరుమలరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

రాజాం, న్యూస్‌టుడే: నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రాజాం సీఐ వేణుగోపాలరావు హెచ్చరించారు. స్థానిక ఆటో డ్రైవర్లతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామర్థ్యానికి మించి ఆటోల్లో ప్రయాణికులను తరలించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిబంధనల ప్రకారమే అందరూ నడుచుకోవాలని సూచించారు. డ్రైవర్లందరికీ చోదక అనుమతి, ఖాకీ దుస్తులు తప్పనిసరిగా ఉండాలని వివరించారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు.

రెండు ఆటోలపై కేసు నమోదు: సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తున్న రెండు ఆటోలపై కేసులు నమోదు చేసినట్లు రాజాం హెచ్‌సీ సుగుణాకర్‌రావు తెలిపారు. రాజాంలో శనివారం ఆటోలను తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపే వాహనాలపై కేసులు నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి



మహిళా సంఘాలకు అవగాహన కల్పిస్తున్న డీజీఎం ఉదయ్‌కుమార్

సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాజాం వెలుగు డీజీఎం ఉదయ్ కుమార్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. తీసుకున్న రుణాలతో సంఘాల సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సంఘాల అభివృద్ధికి సీసీలు, సీఎఫ్‌లు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్‌లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం

సందడిగా 'నారాయణ తిరుమల'

గుజరాతీపేట (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: నారాయణ తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తులతో సందడిగా కనిపించింది. వేకువజామున అయిదు గంటలకు ఆలయ ప్రధానఅర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసాచార్యులు తిరుప్పా పాశురం చదివారు. అనంతరం స్వామికి హారతి ఇచ్చిన భక్తులకు సర్వ దర్శనం కల్పించారు. భక్తులకు ధనుర్మాసం విశేషాలు, పాశురం అర్థం వివరించారు.

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని కత్తెరవీధిలో గల శ్రీరాజరాజేశ్వరీ సంగీతపీఠంలో శనివారం సద్గురు త్యాగరాజస్వామి ఆరాధనమహోత్సవం ఘనంగా నిర్వహించారు. పీఠం వ్యవస్థాపకులు, వయోలిన్ వాద్య కళాకారులు సుసరాపు లక్ష్మీగణపతిశర్మ ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం లక్ష్మీగణపతి శర్మ వయోలిన్ వాదన, ఆయన శిష్యబృందం త్యాగరాజ పంచరత్న కీర్తన, దివ్యనామ ఉత్సవ సంప్రదాయ కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో ఎం. కె. ఆర్. ప్రసాద్ మృదంగ వాదన, గాయనీ గాయకులు అనురాధ, రాంబాబు, శాంతకుమారి, సత్యనారాయణ, పవన్, శివరాంప్రసాద్, రామ్‌జీ శర్మలు కీర్తనలు ఆలపించారు.

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు



నగరంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలోని 22, 25, 27, 42, 31, 33 డివిజన్లలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరాల్లో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ జి. వెంకటేశ్వరరావు, సహాయ కమిషనర్ ఎం. జీవరత్నం, ఏసీపీ డి. ఎస్. వి. కుమార్, నగర జన్మభూమి కమిటీ నాయకులు మాదారపు వెంకటేష్, చిట్టి నాగభూషణం, ఎం. కృష్ణమూర్తినాయుడు, ఎస్. వి. రమణమాదిగ, జామి భీమ శంకర్, ఐ. తిరుమలరావు, జి. నాగరత్నం, డివిజన్ల జన్మభూమి కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

దీపావళి (గార), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం అని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. ఎంపీడీవో కాంతారావు ఆధ్వర్యంలో గొంటి పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా లంకపేట గ్రామంలో రూ. 8.60 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు. వాడాడ పంచాయతీలో సర్పంచి జొన్నాడ సామిత్రమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు గుండ భాస్కరరావు, ప్రత్యేకాధికారి పీజేఎస్ఎన్ పట్నాయక్, సర్పంచి శిమ్మ ధర్మారావు, ఎంపీటీసీ సభ్యులు జోగి అప్పల స్వామి, శిమ్మ నారాయణమ్మ, డీఈలు నరసింహమూర్తి, కె. నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ పుల్లటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచి చల్ల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శంకర రావు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం

సతివాడ (గార), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు, సమస్యలకు సంబంధించిన అర్జీలను జన్మభూమి కార్యక్రమంలో పార్టీలకతీతంగా లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారని.. వాటిని సత్వరం పరిష్కరిస్తామని తహసీల్దార్ ఎ. సింహాచలం అన్నారు. సతివాడ, తోనింగి గ్రామాల్లో సర్పంచులు గంగు ప్రభాకర్‌రావు, వమరవల్లి భారతి అధ్యక్షతన శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పీస వెంకటరమణమూర్తి, ఏవో పైల నవీన్, ఎంఈవో భాస్కరరావు, ఈవోపీఆర్డీ రామ్మోహన్‌రావు, ఆర్ఐ రామకృష్ణ, ఏపీవో సత్యమూర్తి, ఏపీఎం శ్రీధర్, ఏఈలు శంకర్‌రావు, గోవిందరావు, వీఆర్వో సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు

కిష్టప్పేట, పాత్రునివలస, అలికాం, శిలగాం సింగివలస (కలెక్టరేట్), న్యూస్‌టుడే: తెదేపా హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొంతమంది విమర్శలు చేస్తున్నారని శ్రీకాకుళం ఎంపీపీ గొండు జగన్నాధరావు పేర్కొన్నారు. గ్రామీణ మండలంలోని కిష్టప్పేట, పాత్రునివలస, అలికాం, శిలగాంసింగివలస గ్రామాల్లో శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కిష్టప్పేటలో జరిగిన జన్మభూమిలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ గడచిన మూడున్నరేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం సంక్రాంతి కానుకలను ఎంపీపీతో పాటు ఎంపీటీసీ సభ్యుడు గొండు శంకరరావు, సర్పంచి స్వాతి పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచులు పి. అప్పలనాయుడు, కె. దశరథ, ఆర్. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



కిష్టప్పేటలో సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ జగన్నాథరావు, ఎంపీటీసీ సభ్యుడు గొండు శంకరరావు తదితరులు



లంకపేటలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

నేడు పోర్టు కళింగపట్నంలో జన్మభూమి

పోర్టు కళింగపట్నం (గార), న్యూస్‌టుడే: మండలంలోని పోర్టుకళింగపట్నం (కె. మత్స్యలేశం)లో ఆదివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కాంతారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడులతో పాటు ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. కాగా, గ్రామంలో సర్పంచి ఎం. లక్ష్మీజనార్దన్, గ్రామదత్తతదారుడు కెప్టెన్ జనార్దన్‌లతో పాటు వార్డు సభ్యులు శనివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించి.. జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రూ. 1.80 లక్షలతో సీసీ రహదారి నిర్మాణం



నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు

పూసర్లపాడు (గార), న్యూస్‌టుడే: గార మండలంలోని పూసర్లపాడు గ్రామంలో సర్పంచి అరవల ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో రూ. 1.80 లక్షల పంచాయతీ నిధులతో నూతనంగా సీసీ రహదారి నిర్మాణం చేపట్టారు. పనులను తెలుగు యువత మండల అధ్యక్షుడు అరవల పెదబాబు శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఏఈ గోవిందరావు, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'ట్రిపుల్ తలాక్ బిల్లుకు మద్దతివ్వండి'

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ట్రిపుల్ తలాక్ రద్దుపై పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు ఓ ముందడుగు అని భాజపా మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు కద్దాల ఈశ్వరమ్మ అన్నారు. నగరంలోని భాజపా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీలకు అతీతంగా బిల్లుకు మద్దతు పలికి, రాజ్యసభ ఆమోదం పొందేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. బిల్లును రాజ్యసభలో కాంగ్రెస్ అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. సమావేశంలో మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి భాగ్యలక్ష్మి, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యురాలు శవ్వాన ఉమామహేశ్వరి, భాజపా నగర ఉపాధ్యక్షురాలు చల్లా శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ బిల్లుకు అందరూ మద్దతు తెలపాలని కోరారు.

నేడు పరమపదోత్సవం ముగింపు

శ్రీకూర్మం (గార), న్యూస్‌టుడే: శ్రీకూర్మం శ్రీకూర్మనాథ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నమ్మాళ్వార్ పరమపదోత్సవం కార్యక్రమం ఆదివారంతో ముగియనుంది. ముక్కోటి ఏకాదశి నుంచి శనివారం వరకు తొమ్మిది రోజులుగా స్థానాచార్యులు పద్మనాభాచార్యులు ద్రవిడ ప్రబంధ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారిపై ఆళ్వారులు రాసిన పాశురాలను భక్తులకు చదివి వినిపించారు. ఆదివారం పరమపదోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వామివారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించనున్నట్లు ఆయన తెలిపారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.



స్వామి వారి పాశురాలను చదివి వినిపిస్తున్న స్థానాచార్యులు

8 మంది జూదరుల అరెస్టు

అరసవల్లి, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో బలగ మెట్టు ప్రాంతంలో పేకాట ఆడుతున్న 8 మందిని రెండో పట్టణ పోలీసులు శనివారం రాత్రి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 10,800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

జాబ్‌మేళాలో విద్యార్థుల ప్రతిభ

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రాంగణ ఎంపికల్లో శ్రీ శివాని డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్టు కళాశాల ప్రిన్సిపల్ జి. అప్పలనాయుడు తెలిపారు. ఈ నెల 5న నరసన్నపేటలోని పద్మావతి డిగ్రీ కళాశాలలో జరిగిన ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థులు పి. ఇందిర, జి. శివాని, పి. ఝాన్సీలు టెక్ మహీంద్రాకు, ఎం. పార్వతి, పి. పద్మావతి, పి. ఇందిరలు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు ఎంపికయ్యారన్నారు. వీరిని ప్రిన్సిపల్‌తో పాటు కళాశాల డైరెక్టర్ ఎన్. నారాయణ మూర్తి, వైస్‌ప్రిన్సిపల్ బి. శ్రీరాములు తదితరులు కళాశాలలో శనివారం అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీశివాని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అప్పలనాయుడు

నగదురహిత లావాదేవీలపై అవగాహన అవసరం



వప్పంగిలో మాట్లాడుతున్న స్టేట్ బ్యాంకు మేనేజర్ వేణుగోపాలరావు



నగరంలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

వప్పంగి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: నగదు రహిత లావాదేవీలపై విద్యార్థినులు అవగాహన పెంపొందించుకోవాలని, స్మార్ట్‌ఫోన్ ద్వారా అంతర్జాల బ్యాంకింగ్ సేవలను పొందవచ్చని స్టేట్ బ్యాంకు మేనేజర్ వేణుగోపాలరావు తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం-2 ఆధ్వర్యంలో వప్పంగి గ్రామంలో విద్యార్థినులు శనివారం శ్రమదానం చేశారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెబిట్ కార్డులు, డిపాజిట్ కార్డులు పోగొట్టుకుంటే.. తిరిగి ఎలా పొందాలో విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. కె. జ్యోతిలక్ష్మి, కె. కరుణ, డా. బి. సీతాలక్ష్మి, వి. శశికళ, పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని వినియోగించాలని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నగరంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రాంతాల్లో పర్యటించి మరుగుదొడ్ల నిర్మాణాల ఆవశ్యకతను వివరించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధినేత ప్రతాప్, ప్రిన్సిపల్ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం

తెరపై సినిమాలు

● కిన్నెర సినీమాక్స్: **2 కంట్రీస్,** ● కీర్తన: **ఇన్‌సిడియస్,** ● ఎస్వీసీ (రామలక్ష్మణ): **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్),** ● సన్‌మ్యాక్స్ (చంద్రమహల్): **ఒక్క క్షణం,** ● మారుతి: **సారథి,** ● సూర్యమహల్: **ఆక్సిజన్,** ● రామకృష్ణ: **జవాన్,** ● సరస్వతి: **హలో**

-న్యూస్‌టుడే, అరసవల్లి

9న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గుజరాతీపేట (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని 9న జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని సంస్థ జిల్లా ఛైర్మన్ పి.జగన్మోహనరావు శనివారం తెలిపారు. ఆ రోజు ఉదయం 11.30 గంటలకు రెడ్‌క్రాస్ రక్తనిధిలో పోటీలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. జూనియర్ రెడ్‌క్రాస్ ఏడు నుంచి పది తరగతులు, సీనియర్ రెడ్‌క్రాస్‌కు ఇంటర్ నుంచి పీజీ చదువుతున్న వారు పోటీలో పాల్గొనేందుకు అర్హులన్నారు. 'దేశ అభివృద్ధిలో యువత పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీ ఉంటుందని.. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నెల 12న వివేకానందుని జయంతి కార్యక్రమంలో అందజేస్తామని వివరించారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు



చిన్నారుల శాస్త్రీయ నృత్యం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నగరంలోని బాపూజీ కళామందిరంలో నిర్వహిస్తున్న జన్మభూమి సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం విజయనగరం ప్రభుత్వ సంగీత కళాశాలకు చెందిన చిన్నారుల శాస్త్రీయ జానపద నృత్య ప్రదర్శనలు కనువిందు చేశాయి. కళాశాల అధ్యాపకురాలు హిమబిందు శిష్యబృందం పలు కీర్తనలకు భరతనాట్యశైలిలో నర్తించి ఆకట్టుకున్నారు. అన్నమయ్య కీర్తనలకు శాస్త్రీయ నృత్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రూపొందించిన గీతాలకు జానపద నృత్యశైలిలో నర్తించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాలశాఖ అధికారి ఎల్.రమేష్, పర్యటక అధికారి నారాయణరావు, విశ్రాంత అధికారి వి.జగన్నాథం నాయుడు, శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు చిట్టి వేంకటరావు, పన్నాల నరసింహమూర్తి, జన్మభూమి సంక్రాంతి సంబరాల సమన్వ కర్తలు బి.ఎ.నారాయణ, భాస్కరరావు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జానపద నృత్యప్రద్శన

వాలీబాల్ పోటీలు

ఖాజీపేట (కలెక్టరేట్), న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలంలోని ఖాజీపేట ఎంపీయూపీ పాఠశాలలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శనివారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. తెదేపా నేత ముద్దాడ కృష్ణమూర్తినాయుడు ఈ పోటీలను ప్రారంభించారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచినవారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో సర్పంచి ఎం.సుమతి, ఎంపీటీసీ సభ్యులు బాబూరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లె మహేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 3 నుంచి 6 వరకు జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ చాటారు. ఈ పోటీలలో రెండో స్థానంలో నిలిచారు. వారిని శనివారం కోడి రామ్మూర్తి క్రీడామైదానంలో సంఘం అధ్యక్షుడు ఎం.ఎస్.ఆర్.కృష్ణమూర్తి తదితరులు అభినందించారు.



సమస్యల పరిష్కారానికి 'మార్పు' మార్గమే శరణ్యం

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మార్పు బాలకృష్ణమ్మ చూపిన మార్గమే శరణ్యమని ఏపీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. పోరాటయోధుడు మార్పు వర్ధంతి సందర్భంగా నగరంలోని ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శనివారం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు టి.చలపతిరావు, నాయకులు బాలాజీరావు, కామేశ్వరరావు, రవి, రమణ, సుమలత, అప్పారావు కిరణ్, జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.


మార్పు బాలకృష్ణమ్మకు నివాళులర్పిస్తున్న ఏపీటీఎఫ్ నేతలు


మాట్లాడుతున్న వైకాపా నేత ధర్మాన కృష్ణదాసు

'మత్స్యకారులకు అండగా వైకాపా'

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు వైకాపా అన్ని విధాలుగా సహకరిస్తుందని, దీనిపై పార్టీ అధినేత జగన్ కూడా సానుకూలంగా ఉన్నారని ఆ పార్టీ నేత ధర్మాన కృష్ణదాసు అన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న మత్స్యకారుల రిలేదీక్షల శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాగా, శనివారం నాటి దీక్షల్లో పోలాకి మండలం పల్లిపేట గ్రామస్థులు కూర్చున్నారు.

'ఆరోపణలను ప్రజలు విశ్వసించరు'

గుజరాతీపేట (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నియోజకవర్గంలో గుండ దంపతుల చరిత్ర ఏమిటో, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు చరిత్ర ఏమిటో ప్రజలందరికీ క్షుణ్ణంగా తెలుసని.. తమపై చేస్తున్న ఆరోపణలను ప్రజలు విశ్వసించరని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ అన్నారు. శనివారం అరసవల్లిలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులపై ఒత్తిడి చేసి పనులు చేయించుకునే సంస్కృతి తమకు గాని, తెదేపాలో ఏ నాయకునికి గాని లేదని స్పష్టం చేశారు.

సినీ సంగీత విభావరి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య నెలవారీ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం నగరంలోని బాపూజీ కళామందిరంలో సినీ సంగీతవిభావరి, కళాకారులకు నూతన వస్త్రాల వితరణ, పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. గాయనీ గాయకులు రాధాకృష్ణ పాణిగ్రాహి, డి.వేంకటలక్ష్మి, మూర్తి, రమణమ్మ, సాయిలక్ష్మి, గోపి పలు సినీగీతాలను కమనీయంగా ఆలపించారు. శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు చిట్టి వేంకటరావు అధ్యక్షతన జరిగిన సభలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా పసగాడ హేమసుందర్, సుధారాణి దంపతులు, డా.మందుల మోహనరావు కుటుంబీకులు పేద కళాకారులకు నూతన వస్త్రాలు బహూకరించారు. జిల్లా పౌరసంబంధాల అధికారి ఎల్.రమేష్, పర్యటక అధికారి నారాయణరావు, విశ్రాంత అధికారి వి.జగన్నాథంనాయుడు, సమాఖ్య ప్రతినిధులు పన్నాల నరసింహమూర్తి, బి.ఎ.మోహనరావు, రామచంద్రదేవ్, పొట్నూరు వేంకటరావులు పేద కళాకారులకు నూతన వస్త్రాలు, పింఛన్లు అందజేశారు.



చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

గార, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన గారలో తెల్ల రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రజాప్రతినిధులు శనివారం పంపిణీ చేశారు. గార 1వ డిపో పరిధిలో ఉన్న లబ్ధిదారులకు సర్పంచి బడగల వెంకటప్పారావు, 2వ డిపో పరిధిలోని తెల్లరేషన్ కార్డుదారులకు ఎంపీటీసీ సభ్యుడు జల్లు రాజీవ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొంక్యాణ రమణమూర్తి, వార్డు సభ్యులు, రేషన్ డీలర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

● శ్రీదేవిప్రసాద్ ఎంటర్‌ప్రైజెస్ (హెచ్‌పీ): జనవరి 6న నమోదు చేసిన వారికి జనవరి 8న సరఫరా చేస్తారు. ●వేదమాత ఎంటర్‌ప్రైజెస్ (హెచ్‌పీ): జనవరి 6న నమోదు చేసిన వారికి జనవరి 8న సరఫరా చేస్తారు. ● ప్రియలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ (భారత్): జనవరి 6న నమోదు చేసిన వారికి జనవరి 8న సరఫరా చేస్తారు. ● సిరి భారత్ గ్యాస్ ఏజెన్సీ: జనవరి 6న నమోదు చేసిన వారికి జనవరి 8న సరఫరా చేస్తారు.

-న్యూస్‌టుడే, కలెక్టరేట్ (శ్రీకాకుళం)

వివేకానంద సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిన వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకుని ఆయన సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని సంయుక్త కలెక్టర్-2 పి.రజనీకాంతరావు సూచించారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల నేపథ్యంలో రామకృష్ణ భావప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన వారోత్సవాలను జేసీ-2 ప్రారంభించారు. యువశక్తి భవ్యదీప్తి పేరుతో వివేకానంద సూక్తుల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని యువశక్తి భారత్ సొంతమని, అటువంటి యువశక్తి దేశ అభివృద్ధికి చేయి కలపాలన్నారు. కార్యక్రమంలో భావప్రచార పరిషత్ అధ్యక్షుడు పూడి తిరుపతిరావు, ఇంటాక్ కో-కన్వీనర్ సూరంగి మోహనరావు, కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.బాబురావు, రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు నటుకుల మోహన్, భావప్రచార పరిషత్ కార్యదర్శి బి.దేవభూషణరావు, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు జి.ఇందిరా ప్రసాద్, ఉత్సవ కమిటీ సమన్వయకర్త మందపల్లి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


వివేకానంద సూక్తుల కరపత్రాన్ని విడుదల చేస్తున్న జేసీ-2 రజనీకాంతరావు



నేడు 5కే రన్

టెక్కలి, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా టెక్కలిలో ఆదివారం ఐదు కిలోమీటర్ల పరుగుపందెం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హరిహరరావు తెలిపారు. ఆదివారం ఉదయం 6.30 గంటల నుంచి 7.30 వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. స్థానిక అంబేడ్కర్ కూడలి నుంచి జగతిమెట్ట వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఔత్సాహికులంతా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

తెరపై సినిమాలు

టెక్కలిలో...
సుదర్శన్ : 2
కంట్రీస్, భవానీ:
ఏంజెల్
కోటబొమ్మాళిలో...
శివకృష్ణ: **సారధి**

టెక్కలి

నేటి నుంచి క్రికెట్ పోటీలు

టెక్కలి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం నుంచి అంతర రాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహక ప్రతినిధులు కాకర్ల శ్రీనివాస్, గుంట పురుషోత్తంనాయుడు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. సుధాంరాయ్, జీవీఎన్‌కే సాయిరాం స్మారకార్థం పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ప్రజాభాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి



మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: ప్రజాభాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. రాధావల్లభపురంలో శనివారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి- మా ఊరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణంతో పంచాయతీ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిందని కొనియాడారు. గ్రామప్రజలను, ప్రజాప్రతినిధుల కృషిని అభినందించారు. అనంతరం ఎంపీపీ మట్ట సుందరమ్మ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎంపీడీవో హరిహరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు కర్నిక సుప్రియ, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు హనుమంతు రామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు బగాది శేషగిరిరావు, డీడీఈవో జోగారావు, తెదేపా నేత మెట్ట చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. తిర్లంగిలో తహసీల్దార్ ఆర్.అప్పలరాజు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు చాపర గణపతిరావు మాట్లాడుతూ గతంలో పరిస్థితులు, తెదేపా అధికారంలోకి వచ్చాక చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. విద్యుత్తుశాఖ తరఫున ఇళ్లకు అమర్చే విద్యుత్తుమీటర్లకు రెట్టింపు రుసుం వసూలుచేస్తున్నారని పలువురు ఆరోపించారు. పశుసంవర్ధకశాఖ అధికారులు గ్రామాలకు రాకపోవడంతో పశువైద్యం ప్రశ్నార్థకమైందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచి దవళ రజనీకుమారి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈఈ ప్రసాద్, డీఈ రామకృష్ణ, తెదేపా నాయకులు మట్ట పురుషోత్తం, దవళ రామచంద్రుడు, పలువురు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



రాంపురంలో జన్మభూమి- మాఊరు ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు

నందిగాం, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు పినకాన అజయ కుమార్ అన్నారు. నందిగాం మండలం రాంపురరంలో శనివారం సర్పంచి ఆరుద్రమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తహసీల్దారు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మళ్ల బాలకృష్ణ, నందిగాం నీటి సంఘ అధ్యక్షుడు ప్రసాదరావు, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు. రధ జనబొడ్డపాడులో సర్పంచి బుడ్డ ధనుంజయరావు అధ్యక్షతన తహసీల్దారు నాగేశ్వరరావు గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి అంబల వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు. కవిటిఅగ్రహారం, మర్లపాడులో సర్పంచులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు అధ్యక్షతన ఎంపీడీవో పి.రాంబాబు గ్రామసభలను నిర్వహించారు.

వాంగ్రాడ (కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలు పారదర్శకంగా పనిచేయాలని ఐసీడీఎస్ పీడీ కె.లీలావతి సూచించారు. కోటబొమ్మాళి మండలం వాంగ్రాడలో శనివారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు బాలామృతం అందజేశారు. అనంతరం కేంద్రంలో చిన్నారులకు మధ్యాహ్నం అందిస్తున్న భోజనాలను పరిశీలించి పలు సూచనలిచ్చారు. సర్పంచి నల్లి దమయంతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ తర్ర రామకృష్ణ, కోటబొమ్మాళి ఏఎంసీ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, జిల్లా మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బోయిన రమేష్, ఎంపీడీవో రేణుక, ఎంఈవో నారాయణరావు, ఏపీవో హరిప్రసాద్, ఐసీడీఎస్ పీవో అనూరాధ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా యలమంచిలో నిర్వహించిన జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో ఎంపీపీ తర్ర రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. తహసీల్దారు వాన శివబ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెదేపా నాయకుడు శ్రీనివాసరావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గుండ లక్ష్మణరావు, మాజీ సర్పంచి లీలామోహన్, ఏవో శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనూరాధ పాల్గొన్నారు.

చిన్నబమ్మిడి (కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు గర్భిణుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవిస్తే రూ.6 వేలు ఆర్థికసాయం అందిస్తున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ జేడీ, జన్మభూమి-మాఊరు కార్యక్రమం పరిశీలకురాలు వసంత కుమారి తెలిపారు. కోటబొమ్మాళి మండలం చిన్నబమ్మిడిలో శనివారం సర్పంచి చల్ల జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె పలువురు చిన్నారులకు బాలామృతం తినిపించారు. ఈ కార్యక్రమంలో డీఐవో జగన్నాథరావు, ఆర్‌బీఎస్‌కే జిల్లా సమన్వయాధికారి ప్రవీణ్, ఎంపీపీ తర్ర రామకృష్ణ, కోటబొమ్మాళి ఏఎంసీ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గుండ లక్ష్మణరావు, తెదేపా నాయకుడు నంబాళ్ల శ్రీనివాసరావు, ఎంపీడీవో రేణుక, ఎంఈవో నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



వాంగ్రాడ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీపాఠశాల పిల్లల భోజనాలను పరిశీలిస్తున్న ఐసీడీఎస్ పీడీ లీలావతి, ఎంపీపీ తర్ర రామకృష్ణ తదితరులు



మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలపై చర్చించే చక్కటి వేదిక జన్మభూమి- మా ఊరు కార్యక్రమమని మండల ప్రత్యేకాధికారి వి.వి.కృష్ణమూర్తి, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలం గోవిందపురం, వడ్డివాడ, వడ్డితాండ్రల్లో శనివారం సర్పంచులు అప్పన్న, తవిటమ్మ, దమయంతి ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. గోవిందపురంలో నిర్వహించిన సైన్స్, పుస్తక ప్రదర్శన, మరుగుదొడ్లపై విద్యార్థుల సాంఘిక నాటకం ఆకట్టుకుంది. ఆయా గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, జాబ్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభావతి, ఎంపీపీ కర్రి కృష్ణవేణి, ఎంపీటీసీసభ్యులు కామేశ్వరరావు, అసిరినాయుడు, తహసీల్దారు రామా రావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇజ్జువరం, యామాలపేట గ్రామాల్లో సర్పంచులు బి.నాగవల్లి, ఎ.అప్పలనరసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభల్లో ఎంపీపీ కృష్ణవేణి పాల్గొని మాట్లాడారు. యామాలపేటలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఎన్టీఆర్ గృహాలు అనర్హులకు బిల్లులు మంజూరు చేశారని గ్రామస్థులు ఆరోపించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో తహసీల్దారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

జయపురం (నందిగాం), న్యూస్‌టుడే: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచు కోవాలని టెక్కలి జూనియర్ సివిల్‌జడ్జి పి.శ్రీనివాస్ పేర్కొన్నారు. నందిగాం మండలం జయపురం బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో శని వారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బెండి గౌరీపతి అధ్యక్షతన నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. దేశంలో నిరక్ష రాస్యత ఎక్కువగా ఉందని, సెలవుల్లో మీ గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రతి ఒక్క విద్యార్థి ఇద్దరిని అక్షరాస్యులుగా తయారు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నిరక్షరాస్యతతోనే నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి నివారణకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. సదస్సులో రాంపురం సర్పంచి ఆరుద్రమ్మ, ఎస్.ఐ. వి.సత్యనారాయణ, న్యాయవాదులు సాయిరాజు, అరుణ్‌కుమార్, వైకుంఠరావు, అజయ్‌కుమార్, బాబూరావు, గోవిందరావు, ప్రధానోపాధ్యాయుడు బాలకామేశ్వరరావు, ఉపాధ్యాయులు జగదీశ్వరరావు, శేషగిరిరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాస్

‘మత్స్యకారులను బెదిరించడం ముఖ్యమంత్రికి తగదు’

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరిన మత్స్యకార సంఘాల నాయకులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బెదిరించడం తగదని రాష్ట్ర సంప్రదాయ మత్స్య కారుల సంఘం అధ్యక్షుడు సూరాడ రాజారావు పేర్కొన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం మత్స్య కారులపై ముఖ్యమంత్రి వ్యవహరించిన తీరును నిరసిస్తూ మేఘవరంలో శనివారం మత్స్యకార సంఘాల నాయకులు సమావేశమై ఖండించారు. సమావేశంలో సంఘం నాయకులు భీమారావు, రామకృష్ణ, వీరాస్వామి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న మత్స్యకార సంఘం నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉత్సవ విగ్రహాలు

నందిగాం, న్యూస్‌టుడే: మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగా కనిపిస్తున్నాయని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ పేర్కొన్నారు. నందిగాంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులెవరూ ధాన్యాన్ని తెచ్చి అమ్మడంలేదని, ఒడిశా నుంచి దిగుమతి చేసిన ధాన్యాన్ని స్థానిక రైతుల పేర్లను రాసి కొనుగోలు కేంద్రాలకు బిల్లులు మిల్లర్లు అందజేస్తున్నారన్నారు. దీంతో మద్దతు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెలుగు సిబ్బంది మిల్లర్లకు ఏజెంట్లుగా పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు న్యాయం జరగకపోతే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు నడుపూరు శ్రీరామమూర్తి, యర్ర చక్రవర్తి, చిన్ని జోగారావు, జడ్యాడ జయరాం, తమిరె రాజు, కణితి నారాయణమూర్తి తదితరులున్నారు.



నందిగాంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తిలక్, తదితరులు



మొక్కలు నాటుతున్న విద్యార్థినులు

విద్యార్థినుల శ్రమదానం

నందిగాం, న్యూస్‌టుడే: స్థానిక బాలికల గురుకుల పాఠశాల /కళాశాల విద్యార్థినులు శనివారం నందిగాం ప్రాథమిక పాఠశాల (బీసీ)లో శ్రమదానం చేశారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శనివారం పాఠశాల ఆవరణలోని పిచ్చిమొక్కలు తొలగించారు. అనంతరం 10 మొక్కలను నాటారు. ఎన్ఎస్ఎస్ పీవో విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మమ్మ, వైస్ ప్రిన్సిపల్ కూర్మారావు, పలువురు ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు పాల్గొన్నారు.

టెక్కలి

విద్యతోనే ఉన్నత అవకాశాలు

టెక్కలి, న్యూస్‌టుడే: విద్యతోనే ఉన్నత అవకాశాలు లభిస్తాయని బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు అన్నారు. శనివారం రావివలస జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్థానికులు సమకూర్చిన కిట్లను అంద జేశారు. పోలాకి రమేష్ 34 మంది విద్యార్థులకు అవసరమైన విద్యాకిట్లను పాఠశాలకు సమకూర్చారు. రానున్న పదోతరగతి పరీక్షల్లో ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించే విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున అందజేస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.మాధురి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంతబొమ్మాళి జడ్పీటీసీ సభ్యురాలు లమ్మత లక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బూరగాంలో నీటి తోడేళ్లు!

★ పైపులైనుకు మోటార్లు అమర్చి దారిమళ్లిస్తున్న అక్రమార్కులు ★ ప్రేక్షకపాత్ర వహిస్తున్న పంచాయతీ అధికార యంత్రాంగం



ఇళ్ల వద్ద అక్రమంగా ఏర్పాటుచేసిన విద్యుత్తు మోటార్లు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి మండలం బూరగాంలో తాగునీరు పక్కదారి పడుతోంది. పేదల గొంతు తడపాల్సిన నీరు పెద్దల పెరడులను తడుపుతోంది. గ్రామంలో పంచాయతీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో అడుగడుగునా తాగునీరు దుర్వినియోగమవుతోంది. 400కు పైగా ఇళ్లు, 1,600 జనాభా గల గ్రామంలో గత కొన్నేళ్లగా ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి ముందు గుంతలు చేసి పీకల్లోతు గోతుల్లో దిగితే తప్ప తాగునీరందని పరిస్థితి నెలకొంది. గ్రామంలో తాగునీటి బోరు ఒకవైపు ఉండగా, ఓవర్‌హెడ్ ట్యాంకు మరోవైపు ఉంది. బోరు నుంచి ట్యాంకుకు వెళ్లే గొట్టాలకు పలుచోట్ల భూమి కిందిభాగం నుంచి రంధ్రాలు చేసి అక్రమంగా గొట్టాలు అమర్చగా, మరికొన్నిచోట్ల వీధులకు నీరు చేరవేసే గొట్టాలకు రంధ్రాలు చేసి విద్యుత్తు మోటార్లు అమర్చుకున్నారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి తాగునీటి సరఫరా ప్రారంభిస్తుండగా, మేడపైన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులకు బలవంతంగా నీటిని తోడుతూ నింపుకొంటున్నారు. గ్రామంలో ఇంటింటికీ పైపు లైను వ్యవస్థ లేకపోయినా కొంతమంది అధికార దుర్వినియోగానికి పాల్పడు తున్నారు. గ్రామంలో మొత్తంగా 28 చోట్ల అక్రమంగా మోటార్లు అమర్చి నీటిని తోడుకుంటున్నట్లు ఇటీవల 1100 నంబరుకు గ్రామానికి చెందిన జనపాన చిన్న బాబు ఫిర్యాదు చేశారు. కొన్నివీధుల్లో తాగునీటి కుళాయిలు ఏడాదిగా వృథాగా పడి ఉన్నాయని, బావులు, బోర్లపై ఆధారపడుతున్నామని మహిళలు ఆందోళన చెందుతున్నారు. సమస్యపై ఎంపీడీవో హరిహరరావు మాట్లాడుతూ అనుమతి లేనిదే ఇళ్లకు కుళాయిలు సైతం వేసుకునే వీలులేదన్నారు. మోటార్లతో నీటిని తోడడం అక్రమమని, తక్షణమే అటువంటివారిని గుర్తించి తాఖీదులు జారీ చేస్తామన్నారు.



తాగునీటి పథకం పైపులైను నుంచి గొట్టాలు అమర్చిన దృశ్యం

పాఠశాలల్లో కోలాహలం

రేగులపాడు (కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమం నేపథ్యంలో .రేగులపాడు విద్యార్థులు పాఠశాల మైదానాన్ని రంగవల్లులతో కొత్తకళ తీసుకువచ్చారు. ఉపాధ్యాయులు చందు తదితరులు నేతృత్వంలో విశేష కార్యక్రమాలు రూపొందించారు. కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సోమేశ్వరరావు నేతృత్వంలో జరిగిన విద్యార్థుల నృత్యాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో సర్పంచి శిమ్మ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థుల నృత్యాలు విశేషంగా అలరించాయి.

నందిగాం, న్యూస్‌టుడే: ఆనందపురంలో శనివారం సర్పంచి గొల్లపల్లి బాల సరస్వతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

మూన్నాళ్ల ముచ్చటేనా..

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి సమగ్ర రక్షిత మంచినీటి పథకం వద్ద రూ.90 లక్షలతో నిర్మించిన ఎర్రన్నాయుడు ఉద్యానవనం పరిస్థితి మూన్నాళ్ల ముచ్చటగానే మారుతోంది. ఇక్కడ పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటల సామగ్రిని పెద్దలు వినియోగిస్తుండడంతో ప్రారంభంలోనే మూలకు చేరుకునే స్థాయికి చేరాయి. చిన్నారులు ఊగే ఉయ్యాలలు, ఇతర ఆటల సామగ్రిపై నలుగురేసి చొప్పున పైకెక్కి వినియోగిస్తున్నా పట్టించుకునేవారే కరవయ్యారు. పర్యవేక్షణలోపంతో ఇప్పటికే ఇక్కడ కాంక్రీటు ఊడి ఉయ్యాలలు, ఊగేబల్లల గొట్టాలు కాంక్రీటు దిమ్మలతో సహా కదులుతూ నాణ్యత లోపాన్ని వెక్కిరిస్తున్నాయి. సమస్యపై గ్రామీణ నీటిసరఫరా విభాగం డీఈ రామకృష్ణ మాట్లాడుతూ ఉద్యానవనం పర్యవేక్షణకు ముగ్గురు సిబ్బందిని నియమించాల్సి ఉందని, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లి తక్షణమే కాపలాదారుల నియామకం చేపడతామన్నారు.



ఉయ్యాలపైకెక్కి ఊగుతున్న నలుగురు

ఏడాది పొడవునా స్టేటుబ్యాంకు సేవలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: స్థానిక అల్లు కమ్యూనికేషన్‌లో ప్రారంభించిన స్టేటుబ్యాంకు వినియోగదారుల సేవాకేంద్రం రూ.20 వేల వరకు ఆర్థిక లావాదేవీలతో 365 రోజులు పనిచేస్తుందని స్టేటు బ్యాంకు మేనేజర్ జానకీ రాం పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆయన కేంద్రాన్ని ప్రారంభించారు. బ్యాంకు ఖాతా సంఖ్యలు ప్రారంభించుకోవడం, ఆధార్‌సంఖ్య నమోదుతో పాటు సెలవురోజుల్లోను పనిచేస్తుండడం కేంద్రం ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టేటుబ్యాంకు సేవా కేంద్రం అధికారి జగదీశ్, మీసేవాకేంద్రాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



స్టేట్‌బ్యాంకు కస్టమర్ సర్వీసు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మేనేజర్ జానకీరాం

గ్యాస్ సమాచారం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి ప్రభానంద గ్యాస్‌లింక్స్‌లో డిసెంబరు 27వ తేదీన పేరు నమోదు చేసుకున్నవారికి సోమవారం గ్యాస్‌సిలిండర్లు సరఫరా చేస్తారు. బుకింగ్ సమయం: ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు. గ్యాస్ గోదాం వద్ద డెలివరీ ఇవ్వరు. సంప్రదించాల్సిన ఫోను నంబర్లు- 08945-244543, 244322, ఆన్‌లైన్ బుకింగ్ నంబరు- 9848824365.

కాలువ పనులతో తాగునీరు బంద్

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి పట్టణ ప్రధాన రహదారి విస్తరణ పనులు, కాలువ నిర్మాణ పనుల్లో భాగంగా జరుగుతున్న పనులతో పేదల ఆవాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. శుక్రవారం జరిపిన తవ్వకాల్లో శివాలయంవీధి వైపు వెళ్లే పైపులైనును పూర్తిగా తవ్వేయడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. శనివారం ఉదయం ఆప్రాంతంలో తాగునీరు వృథాగా పోయింది. శివాలయం వీధి, రెడ్‌క్రాస్‌వీధి, రాజావీధి, కుమ్మరి వీధి ప్రాంతాల ప్రజలు తాగునీరందక దూరప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకుంటూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యాక పైపులైను సరిచేస్తామని, సోమవారం నుంచి నీటిసరఫరా పునరుద్ధరిస్తామని పంచాయతీ కార్యదర్శి వాణికుమారి బెహరా తెలిపారు.



శివాలయంవీధి వద్ద పైపులైను నుంచి వృథాగా పోతున్న నీరు

పంటల బీమా పరిహారం అందజేయాలి

సైలాడ (నందిగాం), న్యూస్‌టుడే: 2015-16 సంవత్సరానికి అందాల్సిన పంటల బీమా పరిహారం ఇంత వరకు అందలేదని, తక్షణం చెల్లించాలని నందిగాం మండలం సైలాడకు చెందిన రైతులు డిమాండు చేస్తున్నారు. పూండి గ్రామీణ వికాస బ్యాంకులో 2015లో రుణాలు పొంది బీమా పరిహారం చెల్లించామని, కొంతమందికి పరిహారం వచ్చి మరికొంత మందికి రాలేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిహారం కోసం పలుమార్లు సదరు బ్యాంకు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందని వారంతా వాపోతున్నారు. దీనిపై పూండి గ్రామీణ వికాస బ్యాంకు మేనేజరు రాజుదుబే మాట్లాడుతూ బ్యాంకు పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన సుమారు 80 మందికి బీమా పరిహారం అందలేదని ప్రతిపాదనలు పంపించామని, పరిహారం విడుదలైన వెంటనే వారికి చెల్లిస్తామన్నారు.



నిరసన తెలుపుతున్న సైలాడ బాధితులు

భవనం పైనుంచి పడి మహిళ మృతి

షాపూర్‌నగర్(హైదరాబాద్),న్యూస్‌టుడే: భవనం మూడో అంతస్తు పైనుంచి పడి ఓ మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం... శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం సోలిగామ గ్రామానికి చెందిన ఎం.కృష్ణ, నీలవేణి(30) దంపతులు పదేళ్ల కిందట బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి న్యూఎల్బీనగర్‌లో నివసిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. ఇరువురు ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో నీలవేణి(30) అతని కుమారుడు తాము నివసిస్తున్న భవనం మూడో అంతస్తు బయట నిలబడి ఉన్నారు. కొద్దిసేపటికి బాలుడు ఇంటి లోపలికి రాగా నీలవేణి రాలేదు. బయటకు వెళ్లి చూడగా ఆమె కనిపించలేదు. బాల్కనీ గోడ చిన్నగా ఉండటంతో ప్రమాదవశాత్తూ కిందపడిపోయి తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

మృతుడు కోటబొమ్మాళి యువకుడు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం కోటబొమ్మాళి-తిలారు రైలు నిలయాల మధ్య గంగరాం, లఖందిడ్డి రైల్వేగేటుకు కూతవేటు దూరంలో పలాస రైల్వే పోలీసులు శుక్రవారం గుర్తించిన మృతదేహం కోటబొమ్మాళికి చెందిన గ్రామీణ తాగునీటి సరఫరా విభాగంలో మెకానిక్‌గా పనిచేస్తున్న ప్రగడ శేఖర్ (29)గా గుర్తించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ మేరకు పలాస రైల్వే ఆసుపత్రిలో మృతదేహాన్ని గుర్తించిన ఆయన తల్లి సావిత్రి, అన్నయ్య కిరణ్ కుటుంబసభ్యులు బోరున విలపించారు. నూతన సంవత్సరం వేడుకల్లో కుటుంబసభ్యులతో సరదాగా గడిపిన శేఖర్ మృతిపై అనుమానాలు ఉన్నందున పలాస రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

మ్యాన్‌హోల్‌లో పడి బాలునికి గాయాలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళిలో రూ.35 లక్షలతో నిర్మించిన రక్షిత తాగునీటి పథకం నుంచి కోటబొమ్మాళిలోని పలు ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు తవ్విన మ్యాన్‌హోల్‌లో పడి శనివారం ఓ ఉద్యోగి కుమారుడు శశాంత్ గాయపడ్డాడు. వెంటనే సమీపంలో ఉన్న రిక్షాకార్మికులు బాలుడిని రక్షించి ఇంటికి పంపారు. అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా నిరసనలు వినిపిస్తున్నాయి.

కంటైనర్ కలకలం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి చెన్నైకు పచ్చి మాంసంతో వెళుతున్న ఓ కంటైనరుకు సంబంధించిన సమాచారంతో జిల్లాలో మందస, కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్లలో కలకలం రేగింది. మందస ప్రాంతంలో పోలీసులు ఆపుతున్నా ఆగని కంటైనరు కోటబొమ్మాళి మండలం చలమయ్య పేట వద్ద జాతీయ రహదారి విభాగం సిబ్బంది గుర్తించి కోటబొమ్మాళి పోలీసులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో తనిఖీలు చేసిన ఎస్.ఐ. లక్ష్మణ్ వాహనాన్ని నిలిపి వాటి పత్రాలను సమగ్రంగా పరిశీలించారు. పత్రాలన్నీ సక్రమంగా ఉన్న నేపథ్యంలో కంటైనర్ వెళ్లిపోయినట్లు ఎస్.ఐ. తెలిపారు.

వాహనాల రాకపోకలకు అంతరాయం

ప్రకాశ్‌నగర్‌కాలనీ (కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: ప్రకాశ్‌నగర్ కాలనీలో ఓ ప్రాంతంలో సిమెంటు రహదారులు నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవన నిర్మాణ సామగ్రిని కాలనీ ప్రధాన వీధిలో నిల్వ చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ క్రమంలో శనివారం ఓ వాహనం ముందుకు కదలకపోవడంతో అంతా కలిసి ముందుకు నెట్టాల్సివచ్చింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న నిర్మాణ సామగ్రిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



వాహనాన్ని నెడుతున్న యువకులు